nindam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, జూలై 29, 2025 | సంపుటి - 21 | సంచిక 314 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## బీఆర్ఎస్‌పై ఆరోపణల్లో యూటర్న్

- స్వప్రయోజనాలకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం..
- సిట్ ముందుకు హాజరైన ప్రవీణ్ కుమార్



2

TV3 CHANNEL
రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు
కార్యకర్తలతో కలిసి సమావేశాలు
జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు పర్యటనలు

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్



### పహల్గామ్ ఉగ్రవాదుల హతం..

నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టినట్లు సమాచారం

**శ్రీనగర్, నినాదం:**
జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి.

## బనకచర్ల పనులు చేపట్టలేదు

2

### రాజ్యసభలో కేంద్రం వెల్లడి

పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పనులు ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు వెల్లడించింది.

## సక్సెస్ కోసం నక్సల్స్..
# నిర్వీర్యం కోసం పోలీస్

- ప్రజా చైతన్యమా.. పోలీసుల వ్యూహమా..?
- వారోత్సవాలు సక్సెస్ కోసం మావోల పిలుపు
- జన జీవనంలో కలవాలంటూ ఆత్మపరిరక్షణ పేరిట పోస్టర్లు
- సరిహద్దుల్లో అనూహ్య పరిణామాలు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాదేవపూర్, (నినాదం):**

మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో అనూహ్య పరిణామాలు ఏర్పడుతున్నాయి. ఓ వైపు అమరవీరుల వారోత్సవాలను విజయవంతం చేయాలంటూ మావోయిస్టు పార్టీ పిలుపునివ్వగా, మావోయిస్టు అగ్రనేతలు కాలం చెల్లిన సిద్ధంతాలు వీడి జనజీవన విధానంలో కలువాలంటూ వాల్ పోస్టర్లు వెలిశాయి.

2

## తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జిలు



**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ హైకోర్టుకు మరో నలుగురు కొత్త జడ్జిలు రానున్నారు. దేశవ్యాప్తంగా పలు హైకోర్టులకు సోమవారం 19మంది జడ్జీలు, అదనపు జడ్జీలు నియమితులయ్యారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కోలీజియం సిఫారసులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. వీరి నియామకానికి

2

## ఆపరేషన్ సిందూర్
# భారత్ సత్తాకు నిదర్శనం

### మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం



- మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది
- ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి
- పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం
- లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్

ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు.

**న్యూఢిల్లీ,జులై28(నినాదం):**
ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. ▸▸తరువాయి2లో..

# మోడీ కాదు.. రాహుల్ కన్వర్టెడ్

### కులగణన అంతా తప్పుల తడక

- రాబోయే ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తాం
- మీడియా సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు రామ్



మోడీని న్వర్టెడ్ బీసీ అని సఎం రేవంత్ విమర్శలు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు.

**హైదరాబాద్,జులై28(నినాదం):**

కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు–కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కులగణన ▸▸తరువాయి2లో..

## ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య



### అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

2

**హైదరాబాద్, నినాదం:**

ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా అవతరించిన దివ్య దేశ్‌ముఖ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సిఎం రేవంత్ పోస్టు పెట్టారు. దివ్య దేశ్‌ముఖ్ తోటి భారతీయ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపితో తలపడి ప్రతిష్టాత్మక –టైటిల్‌ను సాధించడం చాలా గొప్ప విషయమని, ఇద్దరూ కలిసి దేశం గర్వపడేలా చేశారని ఆయన కొనియాడారు. సెమీ–ఫైనల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రత్యర్థులను ఓడిరచి, మన సత్తా ఏంటో చూపించారని ఆయన ప్రశంసించారు. సరైన అవకాశాలు లభించినప్పుడు మహిళలు ఎంత ఎత్తుకు ఎదగగలరో నిరూపించారని ఆయన తెలిపారు.

## తెలంగాణ సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర అసమాన్యం

- విలువల రాజకీయాలకు ఆద్యుడు ఆయన
- వర్ధంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్
- నివాళి అర్పించిన మంత్రులు, నేతలు



**హైదరాబాద్,జులై28(నినాదం):**

సోమవారం నెక్లెస్ రోడ్ స్మృతి స్థలంలో ఎస్ జైపాల్ రెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన మెమోరియల్ వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిదని అలాగే అభివృద్దే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా గణనీయమైన సేవలందించారని, ముఖ్యంగా యువతరానికి ఆయన ఆదర్శమని అన్నారు. అజాతశత్రువు కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ▸▸తరువాయి2లో..

తెలంగాణ ముద్దుబిడ్డ, విలువల విఖ్యాతకుడు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. విద్యార్థిదశ నుండి ఒక లీడర్‌గా, కేంద్ర మంత్రిగా అందించిన మహనీయ సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.

## సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

- కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు
- కుటుంబాలతో కలిసి కలెక్టరేట్‌కు హరాష్ నిరసన



**సంగారెడ్డి, నినాదం:**
సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ▸▸తరువాయి2లో..

## గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీ భారీ ప్రాజెక్టులు

- సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నాం
- గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులల్లో సహకరించండి
- సింగపూర్ వాణిజ్యమంత్రి టాన్ సీ లాంగ్‌తో సీఎం చంద్రబాబు చర్చలు



### హౌసింగ్ నిర్మాణాల పరిశీలన

- బిడదారి ఎస్టేట్‌ను సదర్శించిన బాబు బృందం

5

## విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం టెండర్లు

5



విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ టెండర్లు పిలిచింది. ఈపీసీ విధానంలో ఈ -టెండర్లను ఆహ్వానించింది. ఫేజ్-1లో 38.4 కి.మీ మేర రెండు కారిడార్లలో విజయవాడ మెట్రో నిర్మాణం చేపట్టనున్నారు.



5

### 80 శాతం రాయితీపై
## రైతులకు డ్రోన్లు

- ఏపీ వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు

## బీఆర్ఎస్‌పై ఆరోపణల్లో యూటర్న్

హైదరాబాద్, నినాదం:

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మాజీ ఐపిఎస్, బిఆర్ఎస్ నేత యూటర్న్ తీసుకున్నారు. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్‌పై ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌ను బీఆర్ఎస్ రాజకీయంగా వాడుకోలేదని ఇప్పుడు మాట మార్చారు. బీఆర్ఎస్‌కి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. అప్పటి ఫిర్యాదుపై వాంగ్మూలం ఇవ్వమంటే , సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు– సిట్‌కి ఫిర్యాదు చేశారు. డార్క్ వెబ్‌సైట్‌లో టూల్స్ ఉపయోగించి ప్రైవేటు– వ్యక్తులతో ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు– ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్‌ను పావుగా వాడుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రవీణ్ కుమార్ విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో (చారణకు మాజీ పోలీస్ ఉన్నతాధికారి, బీఆర్ఎస్ కీలక నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం హాజరయ్యారు. విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వాలని ప్రవీణ్ కుమార్‌కి సిట్ అధికారులు రెండు సార్లు నోటీ–సులు ఇచ్చిన విషయం తెలిసిందే. తన ఫోన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తోందని, ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతోందని గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ప్రవీణ్ కుమార్ ఈసీ, డీజీపీకి ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు ఆధారంగానే సిట్ అధికారులు విచారణకు పిలిపించారు. ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాప్ అయినట్లు– సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా లేదా అనుకూలంగా ప్రవీణ్ కుమార్ వాంగ్మూలం ఇచ్చాడా అనేది చర్చనీయాంశంగా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ యూటర్న్ తీసుకున్నారు. గతంలో బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని, కేసీఆర్ తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్టలో ఎఫ్ఐఆర్ నమోదైంది. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌పై ప్రవీణ్ కుమార్ నుంచి వాంగ్మూలం తీసుకున్నారు సిట్ అధికారులు. యాపిల్ మొబైల్‌కి అలర్ట్ మెసేజ్ రావడంతో గతంలో ఫిర్యాదు చేశానని ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి

అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు– సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ – లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలు పెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టు–పెట్టినట్లు– తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగమ్ నేషనల్ పార్క్ సమిపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది.హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు– నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగమ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమిపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు– ప్రాథమికంగా నిర్ధరించారు.

## బనకచర్ల పనులు చేపట్టలేదు

న్యూఢిల్లీ, నినాదం:

పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు పనులు ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు వెల్లడిరచింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఏపీ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ– రిపోర్టును కేంద్ర జలసంఘానికి అందించినట్లు– తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసిందని చెప్పింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు– పేర్కొంది. ఈ మేరకు రాజ్యసభలో జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

## రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

హైదరాబాద్, నినాదం:

తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు– పార్టీ వర్గాలు వెల్లడిరచాయి.పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి పట్టణంలో సాయంత్రం పాదయాత్ర చేపట్టనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఆందోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు.ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు– కార్యకర్తల సమావేశం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు ఆర్మూరు లో పాదయాత్ర చేపడతారు. ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటు–ంది.ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు. ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేట లో పాదయాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు.





# ఆపరేషన్ సింధూర్ భారత్ సత్తాకు నిదర్శనం



పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకం గా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు–బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్యం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు–బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు.మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు–, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిరదని చెప్పారు ఎస్–400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయీ ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయీ లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయీ చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయీ తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

## సక్సెస్ కోసం నక్సల్స్.. నిర్వీర్యం కోసం పోలీస్

మొదటిపేజీ తరువాయి



అయితే ఇదంతా మావోయిస్టులకు వ్యతిరేకంగా చేసిన పోలీసుల వ్యూహమా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉద్యమంలో అమరులైన మావోయిస్టులను స్మరించుకుంటూ ప్రతి ఏటా జూలై 28నుంచి వారోత్సవాలకు ఆ పార్టీ పిలుపునిస్తుంది. ఈక్రమంలో తొలి రోజునే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు గ్రామాల్లో పోస్టర్లు వెలియడం కలకలం రేపుతోంది. జిల్లాలోని ముకునూరు, నీలంపల్లి, బూరుగూడెంతో పాటు సర్వాయిపేట గ్రామాల్లో పోస్టర్లు వెలిశాయి. మావోయిస్టు అగ్రనేతలు కాలంచెల్లిన సిద్ధాంతాలు వీడి జనజీవన విధానంలో కలవాలని, మేధస్సును ప్రజల అభివృద్ధికి ఉపయోగించాలని మావోయిస్టు ఆత్మపరిరక్షణ–ప్రజాఫ్రంట్ పేరిట గ్రామాల్లో పోస్టర్లు వెలిశాయి. అయితే గతంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన పలు ఎన్‌కౌంటర్ల సందర్భంగా అగ్రనేతల హతం అయ్యారనే మావోయిస్టు పార్టీ పేరిట ఫేక్ లేఖలు విడుదలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సైతం మావోయిస్టు పార్టీ వారోత్సవాలను నిర్వీర్యం చేయాలనే ఎత్తుగడ అనే చర్చ జోరుగా సాగుతోంది. ప్రజా చైతన్యమా.... పోలీసుల వ్యూహమా...? జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం సర్వాయిపేట, బూర్గుగూడెం, నీలంపల్లి, ముకునూరు గ్రామాలలో ఆదివారం రాత్రి మావోయిస్టులది మోడు వారిన సిద్ధాంతం అంటూ మావోయిస్టు ఆత్మ పరిరక్షణ పేరుతో వెలిసిన పోస్టర్లు ఉమ్మడి మండలంలో చర్చనీయాంశంగా మారింది. సోమవారం నుండి మావోయిస్టు పార్టీ వారోత్సవాలు జరుగుతుండగా ఛత్తీస్గడ్ మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న గోదావరి తీర ప్రాంతమైన పల్మెల మండలంలోని అటవీ గ్రామాలలో ఈ పోస్టర్లు వెలవడం పట్ల ఇది ప్రజా చైతన్యమా లేక పోలీసుల వ్యూహమా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. వాల్ పోస్టర్లను సిద్ధాంతం కోసం అడవి పాలైన అన్నలారా అక్కలారా మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యునికి ఎన్నడు ఆశాకిరణమైందని, మీకు ఎదురైన సవాళ్లు తద్వార వచ్చే పరిణామాలు విశ్లేషిస్తే మీకు ఆత్మసంతృప్తి అంటూ ప్రశ్నించారు. నీ నలభై ఏళ్ల నాటి ఉద్యమబాట ప్రజాదారణ లేక మోడు వారిన బీడు భూమిలాగా అయిందని, ఇకనైనా మీ కాలం చెల్లిన సిద్ధాంతాన్ని వీడి కాలానుగుణంగా మారిన ప్రజల జీవన విధానంలో పాత్రులు కావాలని మావోయిస్టు అగ్రనేతలకు పోస్టర్‌ల ద్వారా హితవు పలికారు. అడవిని వీడి ప్రజల్లోకి రండి ప్రజాస్వామ్య గొంతుకకండి ఆయుధాలు మనకు వద్దు ప్రజా మోద మార్గమే మనకు ముద్దు అంటూ, జనజీవన స్రవంతిలోకి వచ్చి మీ మేధస్సును ప్రజల అభివృద్ధికి ఉపయోగించండంటూ వెలిసిన పోస్టర్లపై ప్రజల్లో తీవ్ర చర్చ మొదలైంది. ఇది ప్రజా చైతన్యంతో వెలిశాయా లేక ఏదైనా వ్యూహమా అనే కోణంలో చర్చించుకుంటున్నారు.

### ప్రేమవ్యవహారంలో విషాదం
## అక్కను చంపిన తమ్ముడు

రంగారెడ్డి, నినాదం: పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి మందలించిన యువకుడు ఆ అమ్మాయికి తిరిగి ఫోన్ చేయడమే పాపమైంది. నలుగురిలో మన పరువు తీసినవాడు ఫోన్ ఎందుకు చేశాడని ఆగ్రహించిన తమ్ముడు అక్కను హత్య చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్లలో కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన దేశాల రాఘవేందర్ మేస్త్రీ పనులు చేస్తూ కుటు–ంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే రాఘవేందర్ కుమార్తె రుచిత (21) అదే గ్రామానికి చెందిన ఈర్లపల్లి దినేష్ ప్రేమించింది.ఈ విషయమై పంచాయతీ పెట్టి ఇకపై అమ్మాయితో మాట్లాడవద్దని ఒప్పందం చేసుకున్నారు. అయితే రుచితకు దినేష్ ఫోన్ చేసి మాట్లాడుతుండగా గమనించిన ఆమె తమ్ముడు రోహిత్ మన పరువు తీసినవాడితో ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించగా ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు–చేసుకుంది. ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన తమ్ముడు అక్క రుచితను చంపి ఉంటాడని మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని వెళ్లిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం



సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించు కోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటు–ంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటు–ంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటు–ంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటు–న్నారు. ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టు–కుంటు–న్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార్ఖండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటు–ంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటు–ంబీకులు అంటు–న్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడిరచలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడిరచకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలన్నారు. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..? కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటు–ంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు.అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదన్నారు. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబసభ్యులకు ఇవ్వాలన్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న వారికైనా మంచి వైద్యం అందించాలన్నారు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటి–కై–నా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరఫున పోరాటం తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

## మోడీ కాదు...రాహుల్ కన్వర్టెడ్

మొదటిపేజీ తరువాయి

కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు– కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు– కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయటపెడతాం.. ఆయన ఏం మాట్లాడాడో బయటపెడతామని ఆయన వ్యాఖ్యానించారు. బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ చేసేదంతా యాక్టింగే అని, వచ్చేనెల 2వ తేదీన ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. బీసీల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ బీజేపీ మాత్రమే అని, కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసమే ఆలోచిస్తుంది.. కానీ బీజేపీ ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు రాంచందర్ రావు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడంలో బీసీల పాత్ర కీలకం.. వారికి అంతేస్థాయిలో ప్రయారిటీ– ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

### తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జిలు

గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. కాగా, 19 మందిలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమించారు. గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్ లు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు. తెలంగాణతోపాటు– మధ్యప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు జడ్జీలు, నలుగురు అదనపు జడ్జీలు.. ఇక, అస్సాం హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమితులయ్యారు.

## ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య

మీ ప్రయాణం ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతుందని, దివ్య దేశ్‌ముఖ్ , కోనేరు హంపిలు ఇద్దరూ రాబోయే రోజుల్లో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కాగా, ఫైనల్స్‌లో వీరిద్దరి మధ్య జరిగిన తొలి ర్యాపిడ్ –టై బ్రేకర్ డ్రాగా ముగియగా రెండో గేమ్‌లో మొత్తం 75 ఎత్తుల్లో దివ్య విజయం సాధించారు. 2025 ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్స్‌కు చేరిన తొలి క్రీడాకారిణిగా ఆమె నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే టోర్నీలో విజేతగా ఆవిర్భవించడం విశేషం.

## తెలంగాణ సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర అసమాన్యం

మొదటిపేజీ తరువాయి

స్మృతి స్థల్ లో పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర మంత్రి, ఎంపీ, రాజ్యసభ సభ్యులుగా ఎన్నో సేవలు అందించారని హైదరాబాద్ మెట్రో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఎంతో కృషి చేశారని అలాగే కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో వివిధ అభివృద్ధి పనులకు పదివేల కోట్ల రూపాయలు అలాగే నల్గొండ జిల్లాకు 400 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. విశిష్ట సేవలు అందించిన వ్యక్తిగా జైపాల్ రెడ్డి ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అందించాలని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం అని, తెలంగాణ రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. స్టూడెంట్ లీడర్ గా, కేంద్ర మంత్రిగా అటు దేశానికి ఇటు తెలంగాణకు ఎన్నో విలువైన సేవలు అందించారని అన్నారు. స్వర్గీయ జైపాల్ రెడ్డి కుటుంబాన్ని శాసనసభ స్పీకర్, శాసన మండలి చైర్మన్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పరామర్శించారు. స్మృతి స్థల్ లో మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి ఘాట్ నందు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాజీ మంత్రులు సంబాని చంద్రశేఖర్, మాజీ ఎంపీలు హనుమంతరావు, రవీంద్ర నాయక్, మధు యాష్కీ గౌడ్ ఎమ్మార్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, స్వర్గీయ జయపాల్ రెడ్డి కుటు–ంబ సభ్యులు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, పుర ప్రముఖులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి మెమోరియల్ వద్ద శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, ఇతర ప్రముఖులు నివాళులు అర్పించారు. జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను నేతలు పరామర్శించారు.

# ఏళ్ల తరబడి తప్పని ఎదురుచూపులు

**గత అవినీతి సాకుగా చూపుతూ లోన్లు మంజూరు చేయని బ్యాంక్ అధికారులు**

**ముందుకు కదలని ఫైళ్లు**




**నూతనకల్, జూలై 28 (నినాదం):** సర్కార్ గ్రామీణ ప్రాంతాలలోని పేదవాలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు సబ్సిడీ లోన్లను సైతం మంజూరు చేస్తుంది. దీంతో వారు ఆర్థికంగా మెరుగుపడేందుకు సర్కార్ చేయూతనందిస్తుంది. సర్కార్ పక్కా ప్రణాళికతో ముందుకు కొనసాగుతున్న కొంతమంది అధికారులు చేస్తున్న నిర్లక్ష్యం కారణంగా,అప్రతిష్టన మూట కట్టుకోవాల్సి వస్తుంది. అధికారులు చేస్తున్న పనితీరుల వల్ల సర్కార్ పై ప్రజలు వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది...దేవుడు వరమిచ్చిన పూజారి అడ్డుపడడం అనే సామెతను మనం తరచూ వింటూ ఉంటాం.. ఇది నిజం చేసేలా సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలంలోనీ తాళ్ల సింగారం ఎస్బిఐ బ్యాంక్ అధికారుల పనితీరు కనిపిస్తుంది. ఈ బ్యాంకు నందు గత నాలుగేండ్ల క్రితం ఎస్సీ,ఎస్టీ స్వయం సహాయక సంఘానికి నిధులను మంజూరు చేసింది..ఈ బ్యాంకులో కోట్ల నిధులు అవినీతి జరిగిందని అప్పటి అధికారులు సంబంధిత బ్యాంకు పై విచారణ చేపట్టారు. ఇంకా విచారణ కొనసాగుతూనే ఉంది. దీంతో బ్యాంక్ అధికారులు విచారణ అడ్డం పెట్టుకొని కొత్తగా లోన్లు మంజూరు కోసం అప్లై చేసుకున్న వారికి మాత్రం ఏండ్లు గడుస్తున్నప్పటికీ మంజూరు చేయటం లేదు. ఒక ఫైల్ కూడా ముందుకు కదలడం లేదు. గతంలో అవినీతి జరిగితే అప్పటి అధికారులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పేద ప్రజలు,యువత ఆర్థిక అభివృద్ధి కోసం సబ్సిడీపై రుణాలు అందించేందుకు ఏర్పాటు చేసి ఉన్న కార్పోరేషన్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. అన్ని అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న మాపై కావాలని ఈ విధంగా అధికారులు ప్రవర్తించడం ఏమిటని మాకు లోన్లు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురిచేయడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు...లోన్లు మధ్యలో చేయకపోవడంతో వ్యాపార రంగం తో పాటు కొంతమేర చిన్న చిన్న పనులు చేసుకొని కొంతమేర ఆర్థికంగా బలోపేతం అవుదామని ఆశగా ఎదురు చూస్తుంటే అధికారులు మాత్రం మాపై కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్నారని పలు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు...ఇదే విషయమై పలుమార్లు అధికారులకు చెప్పిన వారు పట్టించుకోవటం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ మరొక విషయం గమనించాల్సింది.ప్రతి ఐదు,ఆరు నెలల్లో బ్యాంక్ మేనేజర్లు ట్రాన్స్ఫర్ కావడం చర్చనీయాశంగా మారింది. లోన్లు దరఖాస్తు చేసుకున్న వారికి తప్పనిసరిగా మంజూరు చేయాల్సిన సమయంలో మాకెందుకు వచ్చిన తలనొప్పి అసలే బ్యాంకు పై విచారణ కొనసాగుతుంది.కదా అని చాలామంది బ్యాంక్ మేనేజర్లు వేరేచోటకు ట్రాన్ఫర్లు పెట్టుకోవడంతో లోన్ల మంజూరు కి ఆటంకాలు ఏర్పడుతున్నాయని తెలుస్తుంది. ఇదే విషయంపై గతంలో నినాదం ఫిర్యాదుల మాటున పెరుగుతున్న మూటల బరువు ......అనే వార్త కథనాన్ని ప్రచురించింది.ఈ కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. నేరుగా సంబంధిత జిల్లా అధికారి బ్యాంకును తనిఖీ చేసి తప్పనిసరిగా ప్రజలకు ఇబ్బందులకు గురిచేయకుండా దరఖాస్తు చేసే నిబంధన మేరకు లోన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. సదురు అధికారి ఆదేశాలు ఇచ్చిన రెండు మూడు రోజులు హడావుడి చేసిన అధికారులు తర్వాత తథారాజ యధా రాజా తథా ప్రజ అనే విధంగా వ్యవహరిస్తున్నారు... ఇప్పటికైనా అధికారులు స్పందించి దరఖాస్తు చేసుకున్న ప్రజలకు పూర్తిస్థాయిలో విచారణ చేసి నిబంధనలకు మేరకు లోన్లు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### బ్యాంకు చుట్టూ తిరగని రోజు లేదు

**- జి.వీరన్న నాయక్, ఎస్టీ కార్పొరేషన్ లబ్దిదారుడు**



మేము ఎనకబడిన వర్గాల వాళ్ళం ఎస్టీ కార్పొరేషన్ లోన్ శాంక్షన్ అయిందని ఆనందపడ్డ రోజు బ్యాంకు చుట్టూ తిరుగుడే గాని పనిచేయలేదు.డాక్యుమెంట్లు అందజేసినం సబ్సిడీ రుణాల సంగతి అసలు పత్తాలేకుండా పోయింది.కాస్తోకూస్తో ఆర్థిక సహాయాన్ని చేకూర్చి రుణాల సహాయం పొందుదామంటే బ్యాంకు ఇవ్వకపోవడంతో వీటిపై ఆధారపడిన కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాం.


**kotak**

**కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ కార్యాలయం: 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈ), ముంబయి-400051

బ్రాంచ్ ఆఫీస్: [illegible], 166/16, సిఎస్‌టి రోడ్, కలీనా, శాంతాక్రజ్ (ఈస్ట్), ముంబై - 400 098.

**డిమాండ్ నోటీసు**

[illegible]

| విలువలుగాదారు (రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)) పేరు మరియు రుణఖాతా నెం.లు | డిమాండ్ నోటీసు ప్రకారం రావలసిన బకాయి మొత్తం | తనఖా పెట్టిన ఆస్తి వివరణ |
|---|---|---|
| రుణ ఖాతా నెం. HF40081714 & HF40081900 1. శ్రీ శ్రీనివాస్ కల్లెపల్లి (రుణగ్రహీత/ తనఖాదారు) 2. శ్రీమతి దేవత కల్లెపల్లి (సహ-రుణగ్రహీత) చిరునామా: ఇం.నెం.12-10/168-1, ప్రగతి నగర్, [illegible] 505301. [illegible] | డిమాండ్ నోటీసు తేదీ : 18.07.2025 16.07.2025 నాటికి రూ.1,72,90,232.52/- [illegible] NPA తేదీ : 08.06.2025 | ఆకార్ నగర్, అంధేరి (పడమర), ముంబై-400053 [illegible] సిటీ సర్వే నెం. 835 [illegible] 135 [illegible] C.H.S. లిమిటెడ్ [illegible] 62.70 [illegible] |
| రుణ ఖాతా నెం. HF40000340, HF40075137 1. శ్రీ సతీష్ కల్లెపల్లి (రుణగ్రహీత/ తనఖాదారు) 2. శ్రీమతి లావణ్య కల్లెపల్లి (సహ-రుణగ్రహీత) చిరునామా: అపార్ట్‌మెంట్ నెం.116, [illegible] UAE123820 [illegible] 505526 [illegible] | డిమాండ్ నోటీసు తేదీ : 18.07.2025 16.07.2025 నాటికి రూ.1,28,55,098.64/- [illegible] NPA తేదీ : 08.06.2025 | ఆకార్ నగర్, అంధేరి (పడమర), ముంబై-400053 [illegible] సిటీ సర్వే నెం. 835 [illegible] 135 [illegible] C.H.S. లిమిటెడ్ [illegible] 62.70 [illegible] 675 [illegible] |

[illegible] KMBL యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా విక్రయం ద్వారా కానీ, లీజు ద్వారా కాని లేదా ఇతర విధంగా కానీ పై సదరు ఆస్తుల్ని బదిలీ చేయుట నుండి సదరు రుణగ్రహీతలు నిషేధింపబడినారు ఎవరైనా వ్యక్తి సదరు చట్టం లేదా దాని క్రింద ఏర్పాటు కాబడిన నిబంధనల యొక్క ఏర్పాట్లని ఉల్లంఘించినచో లేదా ఉల్లంఘనకు ప్రయత్నించినచో అతను చట్టం క్రింద జైలు శిక్ష మరియు / లేదా జరిమానా కూడా అర్హుడవుతారు.

తేది: 29.07.2025 / ప్రదేశం: ముంబై — సం/- అధీకృత అధికారి, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తరఫున



# పాఠశాల పరిసరాల పరిశుభ్రత బాధ్యత ఉపాధ్యాయులదే..

**మంచి చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుంది**

**పాఠశాలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా చూడాలి**

**విద్యార్థుల విద్య అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి**

**కలెక్టర్ అనుదీప్**



**ఖమ్మం, జూన్ 28(నినాదం):** చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు బాధ్యతతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం సింగరేణి మండలం కారేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ స్కూల్ పరిసరాలు, పిల్లల టాయిలెట్స్, గ్రౌండ్, స్టోర్ రూమ్స్, సైన్స్ ల్యాబ్ పరిశీలించి, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ, విద్యా భోధన ప్రకియను పరిశీలించారు. పాఠశాలలో ఆరవ తరగతి, 8వ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయులు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించారు. ముందుగా పాఠశాల తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. రెండు జతల స్కూల్ యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు, నోట్స్ బుక్స్ అన్ని అందించారా, విద్య బోధన ఎలా ఉంది, రోజు మంచి మధ్యాహ్న భోజనం పెడుతున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇంగ్గీషు పాఠం చదివించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, విద్యార్థుల విషయావగాహన పరీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందించామని తెలిపారు. విద్యార్థులు తప్పకుండా రోజు యూనిఫామ్ ధరించాలని అన్నారు.పాఠశాలలో చెత్తచెదారం లేకుండా, మన ఇంటిలాగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని అన్నారు. స్కూల్ లో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా చూడాలని, విద్యార్థుల విద్య పట్ల నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కలెక్టర్, పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనం వంటను, డైనింగ్ రూంను పరిశీలించారు. విద్యార్థులకు మోనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీసారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి మండల తహసీల్దారు రమేశ్, యంపిడివో రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యాంప్రసాద్, టీచర్లు తదితరులు ఉన్నారు.


**Chola** Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్, C54 & C55, B4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి చెన్నై-600 032, టి.ఎన్.

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు) సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో వివరించిన విధముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/ తనఖాదారు(లు)/ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) యొక్క (మరణించినందున)న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైన్(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | రుణఖాతా నం(లు).:HL02HBD000027844 1) శ్రీ/ శ్రీమతి సుజాత కుమారిపల్లి 2) శ్రీ/ శ్రీమతి విఠల్ కుమ్మరిపల్లి క్ర.సం.1 & 2 కొరకు చిరునామా : పి.నెం.525, ఎస్‌పిఎస్ టౌన్ షిప్ హైదరాబాద్, తెలంగాణ-501101 మరియు పి.నెం.525/పి సదరన్ సైడ్, సూర్యా ప్రకాష్ శాటిలైట్ టౌన్‌షిప్, సర్వే నెం.108/1 & 108/4 యెన్నెపల్లి గ్రామం, వికారాబాద్, వికారాబాద్ ఎస్‌పిఎస్ టౌన్‌షిప్, హైదరాబాద్-501101. | 27.07.2025 నాటికి రూ.29,06,444/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల ఆరు వేల నాలుగు వందల నలభై నాలుగు మాత్రమే) | వికారాబాద్ మున్సిపాలిటీ మరియు జిల్లా, యెన్నెపల్లి గ్రామం, సూర్య ప్రకాశ్ శాటిలైట్ టౌన్‌షిప్ వద్దగల సర్వే నెం. 108/1 & 108/4లో 100.91 చ.గ.ల విస్తీర్ణం గల భూమి, ప్లాట్ నెం. 525/భాగం (దక్షిణ భాగం)పై నిర్మించబడిన గృహం యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 525/భాగం, దక్షిణం: ప్లాట్ నెం. 524, తూర్పు: ప్లాట్ నెం. 526, పడమర: 40' వెడల్పు రోడ్డు. | [illegible] | రూ.40,37,040/- (రూపాయలు నలభై లక్షల ముప్పై ఏడు వేల నలభై మాత్రమే) / రూ.4,03,704/- (రూపాయలు నాలుగు లక్షల మూడు వేల ఏడు వందల నాలుగు మాత్రమే) | 14.08.2025న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపులతో) |
| 2 | రుణ ఖాతా నం.: X0HLKRM00002643104 1. శ్రీ/ శ్రీమతి కొమ్ము రాజు 2) శ్రీ/ శ్రీమతి కొమ్ము లక్ష్మీ క్ర.సం.1 & 2 కొరకు చిరునామా : ఇ.నెం. 7-53, యాదవ్ కాలనీ, అన్నారం మానకొండూర్, ఆంధ్రప్రదేశ్ - 505469 మరియు ఇ.నెం. 7-53, యాదవ్ కాలనీ, అన్నారం మానకొండూర్, గవర్నమెంట్ స్కూల్ దగ్గర, ఆంధ్రప్రదేశ్-505469. | 25.07.2025 నాటికి బకాయి మొత్తం రూ. 24,49,011/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల పదకొండు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, మానకొండూర్ మండలం, అన్నారం గ్రామంలోని సర్వే నెం. 590లో ఎ. 0-10 గుం. లేదా 1210-00 చ.గ.లు లేదా 1016.4 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో (ఇ.నెం. ఇంకనూ కేటాయించలేదు) ఆర్‌సిసితో నూతనముగా నిర్మించిన గృహము యావదాస్తి. యూనిట్ సరిహద్దులు: తూర్పు: బండ్ల దారి, పడమర: థాడి వెంకటయ్య భూమి, ఉత్తరం: ఆవుల రమల భూమి, దక్షిణం: కొమ్ము శంకరయ్య భూమి. | [illegible] | రూ.41,16,600/- (రూపాయలు నలభై ఒక్క లక్షల పదహారు వేల ఆరు వందలు మాత్రమే) / రూ.4,11,660/- (రూపాయలు నాలుగు లక్షల పదకొండు వేల ఆరు వందల అరవై మాత్రమే) | 14.08.2025న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపులతో) |
| 3 | రుణ ఖాతా నం.: HL03ERI000022539 & HL11ERI000048346 1. శ్రీ/ శ్రీమతి బీమేశ్వర శర్మ వల్లూరి 2) శ్రీ/ శ్రీమతి సునీత వల్లూరి క్ర.సం.1 & 2 కొరకు చిరునామా : ఇం.నం. 201, బ్లాక్ నం. 10, గురిజాల ఎనక్లేవ్, పాత మంచిర్యాల, మంచిర్యాల, తెలంగాణ ఆర్ కె బేకరీ ఎదురుగా, లక్సెట్టిపేట- 504208. మరియు సర్వే నం. 22/ఎ, కోడ్ నం. 98 ప్లాట్ నం. 10, ప్లాట్ నం. 201 2వ అంతస్తు, ఇం.నం. 15-200, దగ్గర, మెయిన్ రోడ్డు పాత మంచిర్యాల మంచిర్యాల టౌన్ & జిల్లా, పిన్-504208, మెయిన్ రోడ్ ఎదురుగా (లక్సెట్టిపేట-మంచిర్యాల) లక్సెట్టిపేట-504208. | రుణ ఖాతా నం.: HL03ERI000022539 కు సంబంధించి తేది : 27.07.2025 నాటికి బకాయి మొత్తం రూ.25,19,434/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల పంతొమ్మిది వేల నాలుగు వందల ముప్పై నాలుగు మాత్రమే) రుణ ఖాతా నం.: HL11ERI000048346 కు సంబంధించి బకాయి మొత్తం రూ.7,41,080/- (రూపాయలు ఏడు లక్షల నలభై ఒక్క వేల ఎనభై మాత్రమే) | మంచిర్యాల జిల్లా, మంచిర్యాల మండలం, మంచిర్యాల మున్సిపాలిటి పరిధిలోని మంచిర్యాల శివారు వద్ద సర్వే నం. 22/ఎలో 233.33 చ.గ.లు విస్తీర్ణంగల ప్లాట్ నం. 10లో 40 చ.గ.లు విస్తీర్ణంగల అవిభాజ్యవాటాతోపాటు కామన్ ఏరియా కలుపుకొని 1008 చ.అ.ల ఫ్లింత్ ఏరియా తో 2వ అంతస్తులో సగంపూర్తి అయిన ఫ్లాట్ నం. 201, యావదాస్తి. సరిహద్దులు: టెక్నికల్ రిపోర్ట్ ప్రకారం ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నం. 9, పడమర: ఇతరుల భూమి, ఉత్తరం: విక్రయదారుని భూమి దక్షిణం: 30' రోడ్డు. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: మెట్లు మరియు కామన్ కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం. | [illegible] | రూ.22,53,420/- రూపాయలు ఇరవై రెండు లక్షల యాభై మూడు వేల నాలుగు వందల ఇరవై మాత్రమే) / రూ.2,25,342/- (రూపాయలు రెండు లక్షల ఇరవై ఐదు వేల మూడు వందల నలభై రెండు మాత్రమే) | 14.08.2025న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపులతో) |
| | తనిఖీ తేది & సమయం : 12.08.2025న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్యన | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ.10,000/- | | | |
| | పాల్గొనుటకు బిడ్/ బయానా/ దరఖాస్తు కొరకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 13.08.2025న సా.05.00 గం॥ల వరకు. | | | | | |

* చెల్లింపు తేది మరియు/లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు.

ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధికారులు శ్రీ విక్రమ్ రెడ్డి ఎరుపాక, మొబైల్ నెం.9291506151, ఇ-మెయిల్ ఐడి:vikramre@chola.murugappa.com/ శ్రీ మారం శ్రీనివాస్, మొబైల్ నెం.9618237560, ఇ-మెయిల్ ఐడి: maramsrinivas@chola.murugappa.com/ శ్రీ మారం శ్రీనివాస్, మొబైల్ నెం.9618237560, ఇ-మెయిల్ ఐడి: maramsrinivas@chola.murugappa.com/ మరియు శ్రీ మహమ్మద్ ఇమ్రాన్, మొబైల్ నెం.9640992929, ఇ-మెయిల్ ఐడి: mohammedimrana@chola.murugappa.com/ శ్రీ గణేష్ రాం, మొబైల్ నెం.96770 02910 వారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.

సం/-

తేది: 28.07.2025 — అధీకృత అధికారి

ప్రదేశం: వికారాబాద్, కరీంనగర్, మంచిర్యాల, తెలంగాణ. — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున


# కూల్‌డ్రింక్ మూతలతో అక్షరాలు

**ఎఫ్ఎల్ఎన్ అబ్జర్వర్‌ను ఆకట్టుకున్న బోధన విధానం**

**కొడంగల్ జులై,28 (నినాదం):** పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ బోధన పద్ధతులను మండల పరిధిలోని ఏర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాలను అబ్జర్వర్ ఆయుషి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ గౌడ్ పరిశీలించారు. పాఠశాలలో ఒకటవ తరగతి విద్యార్థులు కూల్ డ్రింక్ మూతలతో అక్షరాలను పేరుస్తూ, కూల్‌డ్రింక్ మూతలతో అక్షరాలను దిద్దించడం పట్ల వారు ఆకర్షితులయ్యారు. విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాలు కలిగించడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. నో కాస్ట్, లో-కాస్ట్ విధానంలో ఇలాంటి టిఎల్ఎం ను ప్రతి పాఠశాలలో ఉపయోగించాలని వారు పేర్కొన్నారు. వినూత్నమైన టిఎల్ఎం ను ఉపయోగిస్తూ బోధిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు సర్దారును అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి ఉపాధ్యాయులు సర్దార్, జ్యోతి ఉన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలి

**జిల్లా కేంద్రానికి దీటుగా ఏదులాపురం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు**

**వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వార్డుల్లో పని చేయాలి**

**పార్టీకి దశాదిశ కార్యకర్తలే..**

**ముద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు**



**ఖమ్మం, జులై 28(నినాదం):** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ముద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి వెంకటనారాయణ అన్నారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 23 డివిజన్ అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ... అధికారంలో మన పార్టీ ఉన్నా కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వలన పనులు ముందుకు సాగడం లేదని, అందుకోసమే కార్యకర్తలే గ్రామాల్లో కలియతిరిగి వారి వారి సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని అన్నారు. ఇప్పటికే ఖమ్మం రూరల్ మండలంలో వందల కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శ్రీకారం చుట్టిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రమైన ఖమ్మం కార్పొరేషన్ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు దీటుగా నూతనంగా ఏర్పడిన ఎదులాపురం మున్సిపాలిటీలో సైతం అదే రీతిలో అభివృద్ధి పనులు చేపడుతున్నారని ఆయన గుర్తు చేశారు. గతంలో నాయుడుపేట నుండి పల్లెగూడెం వరకు పోయే రహదారి చిన్నగా ఉండటంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, దీంతో గతంలో అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. కాగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విషయం చెప్పగానే వెనువెంటనే రోడ్డు వెడల్పు కార్యక్రమాలు చేపట్టడంతో ప్రమాదాలు ఆగిపోయాయని ఈ విషయంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వచ్చే ఎన్నికల్లో ప్రజలకు వివరించాలని తద్వారా అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ జెండానే ఎగరాలన్నారు. అదిశగా కార్యకర్తలు ఇప్పటినుంచే గ్రామాల్లో కలియ తిరగాలన్నారు.

**అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన అభ్యర్థులు...**

1 డివిజన్ ( పల్లెగూడెం) అధ్యక్షుడిగా తిప్పిరెడ్డి అవినాష్ రెడ్డి, అదేవిధంగా ఒకటవ డివిజన్లో విలీనమైన రెడ్డిపల్లి కి దొంతగాని నరేష్ లను అధ్యక్షులుగా నియమించారు. అంతేకాకుండా కార్యదర్శిగా బొడ్డు వెంకటేశ్వర్లు కార్యకర్తల అభీష్టం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా 2 వ డివిజన్ (కరుణగిరి) అధ్యక్షుడిగా ఏనుగు మహేష్, కార్యదర్శిగా యాకూబ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే 23వ డివిజన్ (సత్యనారాయణపురం, కొత్తూరు) అధ్యక్షుడిగా తోట చిన్న వెంకటరెడ్డిని, కార్యదర్శిగా కందరబోయిన వెంకటరాములను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొర్లకొండ శ్రీనివాసరావు, చీకటి శ్రీను, చంద్రగిరి నగేష్, సంఘాని వెంకటేశ్వర్లు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులు సామాజిక సేవతో నిర్వహించాలి

**"లిటిల్ స్టార్" చిల్డ్రన్స్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జులై 28 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ పైప్ లైన్ రోడ్ కోణార్క్ హాస్పిటల్ సమీపంలో డాక్టర్ జే.వికాస్ రెడ్డి, డాక్టర్ శివాని ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన లిటిల్ స్టార్ చిల్డ్రన్ క్లినిక్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులు ధనార్జనే ధ్యేయంగా కాకుండా సామాజిక దృక్పథంతో వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి యాజమాన్యానికి సూచించారు. రోజు రోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన హాస్పిటల్ ఏర్పాటు ఎంతో అవసరమని, ఈ ప్రాంతంలో పిల్లలకు ప్రత్యేక ఆసుపత్రి ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే నాగేష్, ఎల్లా గౌడ్, పులి మహేష్, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నుండి రక్షణ చర్యలు

**ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది**

**సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, జులై29,(నినాదం):** సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని 24 గంటలు ఆస్పత్రిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్ అన్నారు. సోమవారం మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రిని జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ నార్మల్ డెలివరీస్ ని ప్రోత్సహించాలని, ఓపి సేవలు పెంచాలని, టీబీ ముక్త్ భారత్ లో భాగంగా స్క్రీనింగ్, ఎక్స్ రే సేవలు అందించాలన్నారు. ఈడీడీ కేసులను ఫాలోఅప్ చేయాలని, ఫీవర్ క్యాంప్స్ పెంచాలని, డెంగ్యు కేసులు నివారించాలని మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. చిన్న పిల్లలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవలన్నారు. ఆసుపత్రులలోని జెరియాట్రిక్ వార్డు (వృద్ధుల చికిత్స విభాగం), జిల్లా కేన్సర్ సెంటర్, పిడియాట్రిక్ వార్డు (శిశువైద్య విభాగం), ఔట్ పేషెంట్ వార్డు తదితర విభాగాలను పరిశీలించారు. దివ్యాంగులకు అందుతున్న చికిత్సను సమీక్షించి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై వివరంగా విచారణ చేశారు. ఆపరేషన్ థియేటర్లను పరిశీలించి ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు, శస్త్రచికిత్సల (ఆపరేషన్ల) సంఖ్యపై వైద్యుల వద్ద నుండి వివరాలు సేకరించారు. ఫార్మసీలో ఉన్న మందుల నిల్వలు, వాటి సరఫరా, ఈ-ఔషధి పోర్టల్ పనితీరు గురించి సమీక్షించారు. అలాగే ABHA కార్డుల పంపిణీ, ల్యాబ్ సదుపాయాల కింద తీసుకున్న శాంపిళ్ల వివరాలు, క్షయవ్యాధి (టిబి) రోగుల చికిత్సకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై కూడా వివరంగా విచారణ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ఉమాగౌరీ, సంబంధిత మెడికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సొమ్ము ఇష్టానుసారంగా వృధా చేస్తున్నారు

**భ్రష్టచార్ నిర్మూలన సమితి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అలోక్ ఆర్ దివేది**




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 28 (నినాదం) :** ప్రభుత్వ సొమ్మును, ప్రజాప్రతినిధులు ఇష్టానుసారంగా వృధా చేస్తున్నారని భ్రష్టచార్ నిర్మూలన సమితి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అలోక్ ఆర్ దివేది అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హరిత హోటల్లో అవినీతి నిరోధకం అనే అంశాల పైన ఆదివారం అవగాహన కార్యక్రమం భ్రష్టచార్ నిర్మూలన సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె నయీముద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భ్రష్టచార్ నిర్మూలన సమితి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అలోక్ ఆర్ దివేది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫార్మర్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా, మిషల్స్ మాన్ అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అవినీతి అక్రమాల పైన అదేవిధంగా ప్రజాప్రతినిధులు, అధికారులను అవినీతి అంశాలపై అవగాహన కల్పించారు. ఇందులో ముఖ్యంగా ప్రభుత్వం అధికారులు, ప్రజాప్రతినిధులు అనేక అవినీతిలకు పాల్పడుతు , ప్రజలను మభ్యపెడుతూ ప్రజల సొమ్ము ను విచ్చలవిడిగా వృధా చేస్తున్నా రని, ఎక్కడపడితే అక్కడ ప్రభుత్వ ఆస్తులను, స్థలాలను కబ్జా చేస్తున్నారు అని, ప్రజా క్షేత్రంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూన్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం రవీందర్, జిల్లా అధ్యక్షులు తురఫ్ ఖాన్, జిల్లా సెక్రెటరీ శ్రీనివాసరావు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ (హైదరాబాద్) సయ్యద్ నియామత్, తెలంగాణ పిఆర్ఓ మహమ్మద్ నజీర్, నిజామాబాద్ రీజియన్ పిఆర్ఓ ఏంఏ రషీద్, నిజామాబాద్ పిఆర్ఓ మహమ్మద్ రఫీ, షేక్ మసూద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి అధ్యక్ష కార్యదర్శులు, తెలంగాణ మహారాష్ట్ర, హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన పలువురు పాల్గొన్నారు.

# మల్కాపూర్ నీటి సమస్యకు పరిష్కారం

**సొంత డబ్బులతో బోర్ వేయించిన దేవర వెంకటరెడ్డి, బండారు ఆగిరెడ్డి**



**చేవెళ్ల, జులై 28( నినాదం):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ వార్డులో నీటి సమస్య ఉందని చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి దృష్టికి తీసుకురావడంతో వారు మానవత దృక్పథంతో స్పందించి నీటి సమస్యను పరిష్కరించేందుకు సోమవారం బోరు వేయిస్తున్నారు. మల్కాపూర్ వార్డు సభ్యులు వారిని శాలువతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కాసుల రమేష్ గౌడ్, రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా,శేరి శివారెడ్డి, బక్కరెడ్డి యాదిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, చేవెళ్ల సొసైటీ డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మండల కార్యదర్శి ఖదీర్ పాషా, చోటు బాయ్, మహమ్మద్ గయాసొద్దీన్, సాయికిరణ్ గౌడ్, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు**



**ఖమ్మం,జులై 27(నినాదం):** ప్రజావాణి అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజలు సమర్పించిన అర్జీలను అదనపు కలెక్టర్ లు స్వీకరించారు. బోనకల్ మండల కేంద్రానికి చెందిన జే. శైలు ఇందిరమ్మ ఇళ్లు తమకు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ బోనకల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామ మాజీ సర్పంచ్ బి. బిక్షం తమ గ్రామంలో 10 వేల జనాభా నివసిస్తున్నారని, గ్రామంలో ఉన్న గ్రంథాలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, యువతకు పోటీ పరీక్షలకు కావాల్సిన మెటీరియల్ సమకూర్చాలని, 15 లక్షల రూపాయలు మంజూరు చేసి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని నిర్మించి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా లైబ్రేరియన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. -ముదిగొండ మండలం వల్లభి గ్రామ మాజీ సర్పంచ్ బి. బిక్షం ఖమ్మం వయా ముదిగొండ వల్లబి, జగ్గయ్యపేట వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్టీసీ ఖమ్మం ఆర్.ఎం. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎర్రుపాలెం మండలానికి చెందిన జి. అరుణ తనకు ఆరోగ్యం బాగా లేదని, తాము పూరి గుడిసెలో ఉంటున్నామని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ, ఎర్రుపాలెంకు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ. కే. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సోయం వీరభద్రం



**దమ్మపేట, జులై 28(నినాదం):** మండల పరిధిలోని చలమప్పగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బండారు సునీత దశదినకర్మ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం సోమవారం పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లార్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యాన్ని నింపారు. ఈ క్రమంలో నిరుపేద కుటుంబం కావడంతో దశదిన కర్మకు తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యం వితరణ చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ సర్పంచ్ బండారు సుదేశ్వరరావు, బండారు రత్తమ్మ, సోయం ప్రసాద్, బండారు నాగలక్ష్మి పాల్గొన్నారు.

# నాణ్యమైన గేదెల సేకరణ జరగాలి

**గేదెల సేకరణలో వేగం పెంచాలి**

**ఇందిరా మహిళా డెయిరీపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్**



**ఖమ్మం, జూలై28(నినాదం):** ఇందిరా మహిళా డెయిరీలో భాగంగా లబ్ధిదారులకు అందించనున్న గేదెల నాణ్యతతో ఎటువంటి రాజీ లేదని, ఖచ్చితంగా నాణ్యమైన జాతీ, పాల దిగుబడి ఇచ్చే గేదెల సేకరణ జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ గేదెల సేకరణ పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇందిరా డెయిరీ ఏర్పాటు, విజయవంత నిర్వహణకు పటిష్ఠ కార్యాచరణతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నాణ్యమైన గేదెల సేకరణ కు పొరుగు రాష్ట్రం సంతలను అధికారులు సందర్శించి గేదెల లభ్యతను పరిశీలించి వచ్చినట్లు తెలిపారు. మొదటి విడతలో 250 గేదెల సేకరణ వెంటనే చేపట్టాలన్నారు. తుని, ఆలమూరు, తణుకు, ఉండి, కంకిపాడు లో గేదెల సేకరణకుగాను బృందాలను పంపాలన్నారు. ఒక్కో బృందంలో 25 మంది లబ్ధిదారులు, 4 గురు అధికారులు ఉన్నట్లు ఆయన అన్నారు. ఈ సమీక్షలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశు సంవర్థక అధికారి డా. పురందర్, ఇడి ఎస్సి కార్పోరేషన్ నవీన్ బాబు, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ ఏడి విజయచందర్, ఎఫ్డివో లు మంజుల, వెంకన్న, అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్ గెలుపే

**నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నేతల దోపిడీ పర్వం**

**బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 28 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ లోని పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోకల్ 'వార్' వన్ సైడ్, కాంగ్రెస్, బీజేపీల పతనం డిసైడ్ అని వ్యాఖ్యానించారు. రేవంత్ సర్కార్ మోసాలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహ జ్వాలలు పెల్లుబికుతున్నాయని, 420 హామీల అమలు ఊసే లేదని ఆయన ధ్వజమెత్తారు.రాష్ట్రంలో, విత్తనాల కొరత తీవ్రంగా ఉందన్నారు. రైతుబంధు ఇవ్వకుండా అన్నదాతలకు ద్రోహం చేశారని, రేవంత్ పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని, పల్లెల్లో పాలన పడకేసిందని, పారిశుధ్యం లోపించి గ్రామాల్లో చెత్తా చెదారం, పందులు,దోమలు విహారం చేస్తూ వ్యాధులు ప్రబలుతున్నాయని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ పాతరేసిందని, కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ ఫ్యామిలీ తప్ప ఎవరూ సంతోషంగా లేరని ఆయన ఎద్దేవా చేశారు. పేదలకు రూ.4000 పెన్షన్ రావడంలేదని, ఆడబిడ్డలకు రూ.2500 ఇచ్చే మహాలక్ష్మి పథకం అమలు కావడం లేదని, అన్నదాతలకు రుణమాఫీ కాలేదని, రైతన్నలకు రూ.15,000 రైతుభరోసా ఎగ్గొట్టారని, మరణించిన రైతు కుటుంబాలకు రైతుబీమా రావడం లేదని, పేదింటి ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వడం లేదని, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇవ్వలేదని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందని ద్రాక్షగా మారాయని, ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని తుంగలో తొక్కారని, జాబ్ క్యాలెండర్ గోడలకు వేలాడుతున్నదని,రూ.4,000 నిరుద్యోగ భృతి గంగలో కలిసిందని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. నిజామాబాద్ జిల్లాలో ఎక్కడ చూసినా ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాల ఆగడాలే కనిపిస్తున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నేతల దోపిడీ పర్వం కొనసాగు తోందన్నారు. నిజామాబాద్ జిల్లా నుంచే కాంగ్రెస్ పతనం నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ కంచుకోట అని, కాంగ్రెస్ పతనాన్ని ఇందూరు గడ్డ నుంచే శాసిస్తామని జీవన్ రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసేవరకూ నిద్రబోమన్నారు. ఒంటరిగానే పోటీ చేసి వంద సీట్లతో మళ్ళీ ప్రభుత్వం ఏర్పాటు చేసి డ్యూటీకెక్కుతామన్నారు. త్వరలో జిల్లాంతా తిరిగి స్థానిక పోరుకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తా ఇదిలా ఉండగా తాను త్వరలో జిల్లాంతా తిరిగి గులాబీ శ్రేణులను స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం చేస్తానని జీవన్ రెడ్డి ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీకి తొలి అధికార పదవినందించిన చరిత్ర నిజామాబాద్ జిల్లాదేనని గుర్తు చేశారు. సంతోష్ రెడ్డిని జిల్లాపరిషత్ ఛైర్మన్ ను చేసుకొని బీ ఆర్ఎస్ విజయానికి శ్రీకారం చుట్టిన చరిత్ర నిజామాబాద్ జిల్లాకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుజీత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, మాస్త ప్రభాకర్, నక్కల భూమేష్, పూజ నరేందర్, మెట్టు సంతోష్, రజనీష్, వెల్మల్ సురేష్, సుంకరి రవి, రంజిత్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీని కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 28 (నినాదం):** నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా విచ్చేసిన ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ని టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసారు. సోమవారం ఆర్అండ్ బి అతిథి గృహంలో . ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో షబ్బీర్ ఆలీని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. అనంతరం ఉద్యోగుల సమస్యలపై షబ్బీర్ ఆలీతో చర్చించగా సానుకూలంగా స్పందించి,తక్షణమే ఉన్నతాధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించినందుకు టీఎన్జీవో పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ తోపాటు టిఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్ , జిల్లా కోశాధికారి టి.దినేష్ బాబు , సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్ హాజరయ్యారు.



## ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**సొసైటీ చైర్మన్ తాతా రఘురాం**



**ఖమ్మం,జులై 27(నినాదం):** ప్రజా ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు ఇంటికి వస్తాయని రఘునాథపాలెం సొసైటీ చైర్మన్ తాతా రఘురాం అన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల నూతన ఇంటి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదల రాజ్యం అని తెలంగాణ ప్రజల మనసెరిగిన ప్రభుత్వం అని మరోసారి నిరూపణకు ఉదాహరణే రఘునాథపాలెం గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు సహకారంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసే కార్యక్రమం ముమ్మరంగా జరుగుచున్నది పేదలందరూ ఆనందంగా ప్రభుత్వంకు మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ గత పది సంవత్సరాలుగా రాని పేదల సంక్షేమ పథకాలు ఈ ప్రజా ప్రభుత్వం లో విరివిగా అందుతున్నాయి అని సంతోషం వెలుగుచున్నారు. ఈ ఇండ్ల ముగ్గులు పోసే కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి అనురాధ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భోజన వెంకట నరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెంటాల ప్రసాద్, సొసైటీ వైస్ చైర్మన్ బానోత్ రామకోటి, గుడిపూడి రామారావు, అల్లిక సీతారాములు, భగవత్ నందా, ఆంగోత్ జగ్గయ్య, మంద బుచ్చిబాబు, పందుల ఉపేందర్, చందర్ బోడా సురేష్, జాలాది శ్రీను, ఈర్జాల కృష్ణ, అంతటి శివ,తూరిగంటి సుందర్రావు, కోంద్రు నరేష్, తమ్మిశెట్టి నరేందర్, తమ్మిశెట్టి నాగేశ్వరరావు, చల్లా లక్ష్మయ్య, అల్లిక రామకృష్ణ,కుర్రి ఉపేందర్, బోడ ఉపేందర్, బానోతు కృష్ణ, వాంకుడోత్ విజయ్, ఆడెపు నాగబృక్షం, మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్**



**ఖమ్మం, జులై 28(నినాదం):** పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యం అని కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశాల మేరకు ఖమ్మం నగర పరిధిలోని స్థానిక 42 వా డివిజన్ లో మొదటి విడుతలో భాగంగా 42 మంది అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగందర్ మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ యారగర్ల హనుమంతరావు తో కలసి స్థానిక డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి పాకలపాటి విజయనిర్మల శేషగిరి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా,సమద్,కుమ్మరి నరేష్,గౌస్,షోకత్,రఫీ,నాని, రాంబాబు,నరేష్,రమేష్,రషీద్, శాంషు, నాసీమ, పర్వీన్, విజయలక్ష్మి, నిర్మల,పుష్ప, సమీనా, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన మల్లిబాబు యాదవ్



**ఖమ్మం, జులై 28(నినాదం):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన పలిమెల రామ్మూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కామేపల్లి మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబాన్ని ఓదార్చి నేనున్నానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో అర్హులైన నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు, రేషన్ కార్డు తప్పనిసరిగా ఇప్పిస్తానని, ఇలాంటి పథకాలు కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదని, గ్రామంలో రానివాళ్లు ఎవరైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని, అర్హులని భావిస్తే తప్పకుండా వారికి మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, గుండ్ల ఏసోబు, సూతగాని అబ్రహం, భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు పలిమెల రవి, పలిమెల వెంకయ్య, బాధవత్ నాగరాజు మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం సాంస్కృతిక కళా రంగాలకు పుట్టినిల్లు

**ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్**



**వైరా, జులై 28 (నినాదం):** వైరా నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైరా స్పోర్ట్స్, కల్చరల్ అసోసియేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రారంభోత్సవాన్ని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం క్రీడా సాంస్కృతిక కళ రంగాలకు పుట్టినిల్లని అన్నారు. నేటి సమాజంలో సాంప్రదాయ కళారంగాన్ని ప్రోత్సహించాలని కోరారు. క్రీడలు కళారంగాలు సమాజానికి ఎంతో ఉపయోగకరం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా కళా రంగాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తుందని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో వైరా నియోజకవర్గ కేంద్రంలో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ భవన నిర్మాణ ఏర్పాటుకు కృషి చేస్తా నని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు, నాగ బత్తిని రవి,వైరా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా కృష్ణార్జున రావు, ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు,ఉపాధ్యక్షులు నూతి సత్యనారాయణ, అసోసియేషన్ కమిటీ సభ్యులు రాజకీయ పార్టీల నాయకులు బొర్ర రాజశేఖర్, బొంతు రాంబాబు,ధూళిపాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌ను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుదాం

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**




**నిజామాబాద్ ప్రతినిధి, జూలై 28 (నినాదం) :** నిజామాబాద్ ను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుదామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా సోమవారం నగరంలోని మారుతీనగర్ లో ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, పచ్చదనాన్ని పెంపొందిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం వన మహోత్సవం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తోందని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు ఈ బృహత్తర కార్యంలో భాగస్వాములై వన మహోత్సవంను విజయవంతం చేయాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల ప్రాణికోటికి స్వచ్ఛమైన గాలి లభించడంతో పాటు భవిష్యత్ తరాలు ఆరోగ్యకరమైన జీవనాలు వెళ్ళదీసేందుకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఈ ఏడాది 51లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, పూర్తి స్థాయి లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఇళ్ల వద్ద మొక్కలు నాటే వారికి కూడా ప్రభుత్వం తరపున ఉచితంగా మొక్కలు అందించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నుడా ఛైర్మన్ కేశ వేణు, ఇంచార్జి డీఎఫ్ఓ నిఖిత, అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి సుధాకర్, వివిధ శాఖల అధికారులు, ఆయా పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ

**పార్టీ పదవులు అలంకారప్రాయం కాదు**

**వచ్చే ఎన్నికల్లో మీ ప్రాంతాల్లో పార్టీ జెండా ఎగరాలి**

**24వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శుల నియామకం**



**ఖమ్మం,జులై 27(నినాదం):** నేను గతంలో ఒక సినిమా చూశాను... ఊరు మనకు ఎంతో ఇచ్చింది తిరిగి ఊరికి కూడా మనం అంతే ఇవ్వాలి.. లేకపోతే లావు అయిపోతాం అనే విషయాన్ని నేను గ్రహించాను... అలాగే ఇప్పుడు మీరు మీ ఊరికి తిరిగి ఇవ్వాల్సిన రోజు వచ్చిందని గుర్తుంచుకోండి... పార్టీ పదవులు ఊరికే రావు కష్టపడితేనే వస్తాయి గుర్తుంచుకోండి... ఈ మాటలు అన్నది ఎవరో కాదు సాక్షాత్తు మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు... ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 24 డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులను సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని చిన్న తండాలో బానోతు భాస్కర్ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి వెంకట నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లా నాయకత్వం కొత్తగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోనీ 32 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ తరఫున అధ్యక్ష కార్యదర్శులు నియమించే విధంగా ప్రణాళికలు పంపాలని పార్టీ ప్రతిపాదనలు చేసిందన్నారు. ఆ దిశగా కొన్ని రోజుల నుండి కార్యకర్తల అభిప్రాయం మేరకు అధ్యక్ష కార్యదర్శులను నియమిస్తున్నామన్నారు. పదవులు అలంకారప్రాయంగా మారకుండా పార్టీ కోసం పని చేసే నిజమైన కార్యకర్తలకు వచ్చే విధంగా తాను అండగా ఉంటానని వారు పేర్కొన్నారు. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై అనేక ఆరోపణలు చేస్తున్నారని వీటిని గ్రామంలోకి తీసుకొని వెళ్లి మన పార్టీ చేసే అభివృద్ధి పనుల గురించి వివరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మన శాసనసభ్యుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలను అభివృద్ధి పనుల కోసం వెచ్చించారన్నారు. స్వయంగా ఖమ్మానికి ఆనుకొని ఉన్న ఖమ్మం రూరల్ మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని గ్రహించిన మంత్రి కొన్ని గ్రామాలను విలీనం చేసి నూతనంగా ఏదులాపురం మున్సిపాలిటీనీ ఏర్పాటు చేశారన్నారు. ఈ మున్సిపాలిటీలో విలీనమైన పంచాయతీల అభివృద్ధి కోసం ప్రతిరోజు అధికారులతో సమీక్ష నిర్వహించి అభివృద్ధి బాటలు వేస్తున్నారన్నారు.

**24వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వీరే...**

24వ డివిజన్(చిన్న తండా) అధ్యక్షునిగా బానోతు భాస్కర్, కార్యదర్శులుగా బానోతు మోహన్ దాసు, సమ్మల్ల శ్రీనివాస రావు ఎన్ను కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజ్మీర అశోక్ నాయక్, సంఘాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాపా మురళీకృష్ణ జన్మదిన వేడుకలు

**వైరా,జూలై 28 (నినాదం):** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పాఠశాలలో వేద పండితులు మంత్ర ఉచ్చారణతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వైరాలోని బీసీ కాలనీలో రెండో వార్డులో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 45 మంది పిల్లలకు స్కూల్ బ్యాగులను మురళీకృష్ణ మరియు లయన్స్ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా మురళి కృష్ణ మాట్లాడుతూ సమాజ సేవలోనే సంతృప్తి ఆత్మసంతృప్తి కలుగుతుందని తద్వారా నిరుపేదల ఆదుకునే భాగ్యం కూడా కలుగుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి చదువులో రాణించాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు నూకల శ్రీనివాసరావు వాణిశ్రీ దంపతులు పుట్టినరోజు పురస్కరించుకొని పట్టు వస్త్రాల అందించి మురళీకృష్ణ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి సాలువాతో ఘనంగా సన్మానించారు. లయన్స్ కంటి హాస్పిటల్ లో 25 మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి టిఫిన్లు బ్రెడ్స్ అందించారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, డిస్టిక్ విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్, ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్స్ చింతలపూడి వెంకటేశ్వరరావు, తోటకూర శ్రీకాంత్, క్లబ్బు మహిళా కోఆర్డినేట్ మాదినేని సునీత, జిల్లా మహిళా సెలబ్రేషన్ కోఆర్డినేటర్ ఉంద్రు వరలక్ష్మి, గ్రేట్ విజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ జాల మహాలక్ష్మి, లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, జాల పుల్లారావు, సెక్రెటరీ చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారులు ఉయ్యూరు రామకృష్ణ, గద్దె నీరజ, గ్రేట్ విజన్ సభ్యులు కన్యదారి అనుమాయమ్మ, లయన్స్ సభ్యులు నూకల ప్రసాద్ రావు, కొల్లా రాంబాబు, ఏపూరి రాజారావు, కట్ల సురేష్, మరికంటి రాంగోపాల్, అబ్బూరి రమేష్, చింతోజు సీత, పులికృష్ణార్జునరావు, తిరుపతి శ్రీనివాసరావు, మాదినేని దుర్గాప్రసాద్, నల్లమోతు లక్ష్మీనారాయణ, వీరారెడ్డి మరియు ఓర్సు శ్రీనివాసరావు, పూర్ణకంటి రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఏదునూరి శ్రీనివాసరావు, బి ఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, అప్పల సురేష్, పోశం శ్యామ్, జర్నలిస్టులు లయన్స్ ఐ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### విజయవాడ మెట్రో రైలు
# ప్రాజెక్టు కోసం టెండర్లు




**అమరావతి,జూలై 28(నినాదం):** విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ టెండర్లు పిలిచింది. ఈపీసీ విధానంలో ఈ -టెండర్లను ఆహ్వానించింది. ఫేజ్-1లో 38.4 కి.మీ మేర రెండు కారిడార్లలో విజయవాడ మెట్రో నిర్మాణం చేపట్టనున్నారు. కారిడార్-1లో నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం బస్టాండ్ వరకు.. కారిడార్-2లో బస్‌స్టేషన్ నుంచి పెనమలూరు వరకు మెట్రో నిర్మాణం జరగనుంది. కారిడార్-1లో 4.7 కి.మీ మేర డబుల్ డెక్కర్ ÷%-%లప్లైఓవర్ నిర్మాణం చేపట్టనున్నారు. 32 చోట్ల మెట్రో స్టేషన్లు, ఒక చోట అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్ రానుంది. ఇప్పటికే విశాఖ మెట్రో రైలు టెండర్లను పిలిచిన విషయం తెలిసిందే.

### బంజరు భూముల్లో
# మొక్కలు నరకడం దారుణం

**అటవీ అధికారుల తీరుపై వ్యవసాయకార్మిక సంఘం ఆగ్రహం**



**ఏలూరు, జులై 28(నినాదం):** కామవరపుకోట మండలం కామవరపుకోట కొండగూడెం వన సంరక్షణ సమితి ని పునరుద్ధరించాలని,కొండగూడెం అడవి బంజరులో పేదలు పెంచిన మొక్కలను ఫారెస్ట్ గార్డు నరకడాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో నాయకులు జిల్లా అటవీ శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం కామవరపుకోట మండల నాయకులు గుమ్మడి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కామవరపుకోట పేద ప్రజలు గత 20 సంవత్సరాలుగా కొండ గూడెం అడవి బంజరులో వన సంరక్షణ సమితి ద్వారా మొక్కలుశ నాటారని జిల్లా అటవీశాఖ అధికారికి వారు వివరించారు. అల్లం చర్ల రాజుపాలెం బీట్, కంఫర్ట్ 225 లో అటవీ బంజరును కామవరపుకోట కు చెందిన వివిధ కులాల పేద ప్రజలు తుప్పల నరికి మొక్కలు నాటి పెంచుతున్నారని వారు తెలిపారు. ఫారెస్ట్ గార్డ్ ఎక్కడ వి.ఎస్ ఎస్ లేదని, పేద ప్రజలు పెంచిన మొక్కలను నిర్దాక్షిణ్యంగా నరుకుతున్నారని వారు డిఎఫ్‌ఓకు తెలిపారు. తక్షణమే పెరిగిన మొక్కలను నరకకుండా చర్యలు తీసుకోవాలని, ఫారెస్ట్ శాఖ రికార్డులలో కొండ గూడెం వి ఎస్ ఎస్ ఉంటే దానిని పునరుద్ధరించాలని, రికార్డులలో వి ఎస్ ఎస్ లేకపోతే కొత్త వి ఎస్ ఎస్ ను ఏర్పాటు-చేయాలని డిఎఫ్‌ఓకు వారు విజ్ఞప్తి చేశారు. డీఎఫ్ఓ సతీష్ స్పందిస్తూ ప్రస్తుతం పెరిగిన మొక్కలను నరకకుండా చర్యలు చేపడతామని, వీఎస్ఎస్ ఉంటే దాన్ని సక్రమంగా పనిచేసేలాగా చేస్తామని, వి ఎస్ ఎస్ రికార్డులలో లేకపోతే కొత్త వి ఎస్ ఎస్ ఏర్పాటుకు ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. జిల్లా అటవీ శాఖ అధికారిని కలిసిన వారిలో నాయకులతోపాటు- బందెల ఏసు పాదం, నల్లపోతుల వెంకటేశ్వరరావు, పరసా శ్రీను, బి అబ్రహం, సిహెచ్ రాము తదితరులు పాల్గొన్నారు.


HINDUJA HOUSING FINANCE

## హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
ప్రధాన కార్యాలయం: నం.167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015.

అనుబంధం 4 — స్వాధీనత ప్రకటన — (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12ఈ) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడిన సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద అతనికి సంక్రమిచంఇన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి, సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీ కొరకు HHFL వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి బిల్లా సరస్వతి భర్త బి.శ్రీను (రుణగ్రహీత), 2. శ్రీ బిల్లా శ్రీనుస్ తండ్రి బి.పెద్ద అంకయ్య (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: పాటిమీడిపాలెం, పడమటనాయుడుపాలెం, ప్రకాశం జిల్లా- 523226. రుణ ఖాతా నెం. AP/ONG/ONGL/A000000373. | 18-03-2025 Rs. 3,12,347 /- | 24-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ప్రకాశం జిల్లా, చిమకుర్తి ఎస్ఆర్, చిమకుర్తి మండలం, పడమటి నాయుడుపేట గ్రామ పంచాయతీ ప్రాంతం, హెచ్/ఓ పడమటి నాయుడుపేట పాటిమీడపాలెం గ్రామం, పడమటి నాయుడుపేట గ్రామ సర్వే నం: 127/8బి1, ఎ.0-50 సెంట్లు విస్తీర్ణం, ఇందులో 193.72 చదరపు గజాల స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఈ వైపుకు రాకపోకల కొరకు 18 అడుగుల వెడల్పు రహదారి 26.5 అడుగులు, దక్షిణం: ఈ వైపుకు ఖాళీగా ఉన్న క్రిస్టిపతి బ్రహ్మారెడ్డి స్థలం 26.5 అడుగులు, తూర్పు: ఈ వైపుకు గొట్టిముక్కల భాస్కర్ స్థలం 66 అడుగులు, పశ్చిమం: ఈ వైపుకు గ్రామ పంచాయతీ సిమెంట్ రోడ్డు 66 అడుగులు సరిహద్దుల్లో 1743.49 చదరపు అడుగులు లేదా 193.72 చదరపు గజాల విస్తీర్ణం. లేదా 24.21 గాడిలు లేదా 162 చదరపు మీటర్ల స్థలం, అన్ని పాసేజ్ మరియు అనుభోగ హక్కులతో. | | |
| 2 | 1. శ్రీ బసిరెడ్డి వెంకట శివ రెడ్డి (రుణగ్రహీత), 2. శ్రీమతి కోసిగి సరోజమ్మ (సహ రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 1-43: కాగిపేట మండలం, ఖాజీపేట, కడప - 516203. రుణ ఖాతా నం. AP/CDP/CUDP/A000000012. | 26-02-2025 Rs. 21,18,551/- | 23-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: షెడ్యూల్ ఆస్తి ఐటం నెం. 1. వైఎస్ఆర్ కడప జిల్లా, మైద్‌కూర్ సబ్ జిల్లా, ఖాజీపేట మండలం, అప్పన్నపల్లి గ్రామం & గ్రామ పంచాయతీ, పాతూర్ రెవెన్యూ ఫీల్డ్స్, బొసిరెడ్డిపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 966/5లోని 145.259లో ఎ.0.03 సెంట్లు కలిగిన ఖాళీ స్థలము సెక్యూరిటీగా ఆఫర్‌చేసిన యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎ.0.03 సెంట్ల భూమి బి.వెంకట శివారెడ్డికి చెందినది, దక్షిణం: ఎ.0.03 సెంట్ల భూమి జి.నారాయణరెడ్డికి చెందినది, తూర్పు: రాస్తా, పశ్చిమం: టి.శ్రీనివాసులు రెడ్డి మిగిలిన భూమి. ఐటం నెం. 2: వైఎస్ఆర్ కడప జిల్లా, మైద్‌కూర్ సబ్ జిల్లా, ఖాజీపేట మండలం, అప్పన్నపల్లి గ్రామం & గ్రామ పంచాయతీ, పాతూర్ రెవెన్యూ ఫీల్డ్స్, బొసిరెడ్డిపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 966/5లోని 145.259లో ఎ.0.03 సెంట్లు కలిగిన ఖాళీ స్థలము సెక్యూరిటీగా ఆఫర్‌చేసిన యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: టి.చిన్న సుబ్బారెడ్డికి చెందిన భూమి, దక్షిణం: ఎ.0.03 సెంట్ల భూమి బి.వెంకట శివారెడ్డికి చెందినది, తూర్పు: రాస్తా, పశ్చిమం: టి.శ్రీనివాసులు రెడ్డికి చెందిన మిగిలిన భూమి. | | |
| 3 | 1. శ్రీమతి చౌట రమాదేవి తండ్రి కావేటి రమణ (రుణగ్రహీత), 2. శ్రీ చౌట రాజకుమార్ తండ్రి సి.ప్రసాద్ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం: 9-117, మురుకొండపాడు శివారు స్టువర్టుపురం గ్రామం, ప్రభుత్వ పాఠశాల దగ్గర, బాపట్ల జిల్లా-522317. రుణ ఖాతా నంబర్లు AP/ONG/ONGL/A000000260. | 15-04-2025 Rs.7,98,564/- | 25-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: బాపట్ల జిల్లా, బాపట్ల- ఆర్‌డి, బాపట్ల మండలం, స్టువర్టుపురం గ్రామం మరియు పంచాయితీ ప్రాంతం, మురుకొండపాడు గ్రామం, సర్వే నెం. 851/1, స్టువర్టుపురం గ్రామం, డోర్ నెం: 9-117, అసెస్‌మెంట్ నంబర్: 246 మరియు ఇంటి నెం. 246 సైట్. సరిహద్దులు:- తూర్పు: మేకి విజయపాల్ ఆస్తి-ఇటువైపు 93.9 అడుగులు, పశ్చిమం: నక్కల నాగేశ్వర రావు ఆస్తి -ఈ వైపుకు 99.9 అడుగులు, ఉత్తరం: ఇంటి స్థలం 32.3 అడుగులు, దక్షిణం: పంచాయతీ బజార్- ఈ వైపు 32.3 అడుగులు. | | |
| 4 | 1. శ్రీ దొక్కా జాన్‌ప్రకాష్ తండ్రి డి.కృపయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి దొక్కా కాంతమ్మ భర్త డి.కృపయ్య (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 1-86, తిమ్మారెడ్డిపాలెం, లింగసముద్రం(మం), ప్రకాశం జిల్లా- 523114. రుణ ఖాతా నంబర్లు AP/ONG/ONGL/A000000092. | 20-03-2025 Rs. 6,99,582/- | 25-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు ఆర్‌డి, కందుకూరు ఉప జిల్లా, లింగసముద్రం మండలం, తిమ్మారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం, సింగరాయపాలెం (గ్రా) తిమ్మారెడ్డిపాలెం రెవెన్యూ గ్రామకంఠం సర్వే నెం. 31 ఆస్తి. సరిహద్దులు: ఉత్తరం: పంచాయతీ రోడ్డు- ఈ వైపు 65 అడుగులు, దక్షిణం: దొక్కా జీవన్ బాబు ఇల్లు- ఈ వైపు 65 అడుగులు, తూర్పు: ర & భ రోడ్డు -ఈ వైపు 22 అడుగులు, పశ్చిమం: ఇంద్రకాంతి కోటమ్మ ఇల్లు- ఈ వైపు 22 అడుగులు. ఈ సరిహద్దులలో 1430 చదరపు అడుగులు లేదా 19.62 గజాలు లేదా 158.8/9 చదరపు గజాలు స్థలం అన్ని పాసేజ్ మరియు అనుభోగ హక్కులతో. | | |
| 5 | 1. శ్రీ కేసనపల్లి దేవసహాయం తండ్రి కె.పెద్ద గాలయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి కేసనపల్లి దేవకోటమ్మ భర్త కె. దేవసహాయం (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 3-139-1, నమశ్శివాయపురం, కురిచేడు, ప్రకాశం జిల్లా-523304. రుణ ఖాతా నంబర్లు AP/ONG/ONGL/A000000180. | 27-03-2025 Rs.9,82,132/- | 24-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు ఆర్‌డి, దర్శి ఎస్ఆర్, కురిచేడు మండలం, నమ్మశివాయపురం గ్రామ పంచాయితీ ప్రాంతం, నమ్మశివాయపురం గ్రామకాంతం, ఎస్.నెం. 320/1 ఆస్తి. సరిహద్దులు:- తూర్పు: రాకపోకల కొరకు రోడ్డు, దక్షిణం: కేసనపల్లి దేవదానం, పశ్చిమం: రాక పోకల కొరకు రోడ్డు, ఉత్తరం: తాతహపూడి ఇజ్రాయెల్. ఈ సరిహద్దులలో 242 చ.గ.ల స్థలం మరియు అందులో ఆర్‌సిసి భవనం కట్టడం. | | |
| 6 | 1. శ్రీమతి కుంచాల నాగమణి భర్త కె.అంగనేయులు (రుణగ్రహీత), 2. శ్రీ కుంచాల అంకమరాజు తండ్రి కె.అంగనేయులు (సహ-రుణగ్రహీత). 3. శ్రీ కుంచాల వెంకటేశ్వర్లు తండ్రి కె.అంగనేయులు (సహ-రుణగ్రహీత). అందరి నివాసం: ఇం.నెం. 3-141, పల్లమల్లి, ప్రకాశం జిల్లా- 523263. రుణ ఖాతా నంబర్లు AP/ONG/ONGL/A000000295. | 27-03-2025 Rs.13,67,506/- | 24-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ప్రకాశం జిల్లా, చిమకుర్తి ఎస్ఆర్, చిమకుర్తి మండలం, పల్లమల్లి గ్రామం ఎస్.నెం. 207, పల్లమల్లి గ్రామ పంచాయతీ, వార్డ్ నెం: 11, డోర్ నెం: 5-176 దగ్గర, 235.11 చదరపు గజాల స్థలం మరియు ఈ నిర్మాణంలో ఉన్న ఈ స్థలంలో స్లాబ్ లెవల్ ఆర్‌సిసి ఇల్లు 1038 చదరపు అడుగులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వల్లెపు వెంకటేశ్వర్లు ఇల్లు - ఈ వైపు 46 అడుగులు, దక్షిణం: ఖాళీ స్థలం వల్లెపు శేషమ్మ - ఈ వైపు 46 అడుగులు, పశ్చిమం: తన్నీరు పున్నమ్మ ఇల్లు - ఈ వైపు 46 అడుగులు, ఉత్తరం: గ్రామ పంచాయతీ సిమెంట్ రోడ్డు - ఈ వైపు 46 అడుగులు. ఈ సరిహద్దుల్లో 242 చదరపు గజాల స్థలం ఆర్‌సిసి భవన నిర్మాణంలో ఉంది. | | |
| 7 | 1. శ్రీ కుంచాల వెంకటేశ్వర్లు తండ్రి కె.పెద్ద వెంకటయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి కుంచాల లీల భర్త కె. వెంకటేశ్వర్లు (సహ-రుణగ్రహీత), 3. శ్రీమతి కుంచాల సుబ్బమ్మ భర్త కె.పెద్ద వెంకటయ్య (సహ-రుణగ్రహీత). అందరి నివాసం: ఇం.నెం. 4-63, రాయవరం(గ్రా), మార్కాపురం (మం), ప్రకాశం జిల్లా-523371. రుణ ఖాతా నెం. AP/ONG/ONGL/A000000151. | 21-03-2025 Rs. 9,93,718/- | 26-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఐటెమ్ నెం:1 (డాక్యుమెంట్ నెం. నెం:1939/2023) ప్రకాశం జిల్లా -ఒంగోలు -ఆర్‌డి, పొదిలి-ఎస్‌డి, మార్కాపురం మండలం, రాయవరం గ్రామ పంచాయతీ, రాయవరం గ్రామకంఠం, సర్వే నెం:77/5, 88.88 చదరపు గజాల స్థలం యావదాస్తి. సరిహద్దులు:- ఉత్తరం: తమ్మి సెట్టి పెద్దన్న స్థలం, దక్షిణం: బందరు సుబ్బులు ఇంటి స్థలం, తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: ఓర్సు శ్రీను స్థలం. ఈ సరిహద్దుల్లో 88.88 చదరపు గజాల స్థలం అన్ని పాసేజ్ మరియు అనుభోగ హక్కులతో. ఐటెం నెం:2 (డాక్యుమెంట్ నెం:6360/2023) ప్రకాశం జిల్లా -ఒంగోలు -ఆర్‌డి, పొదిలి-ఎస్‌డి, మార్కాపురం మండలం, రాయవరం గ్రామ పంచాయతీ, రాయవరం గ్రామకంఠం, సర్వే నెం:77/5, 373 చదరపు అడుగులు లేదా 41.5 చదరపు గజాల స్థలం యావదాస్తి. సరిహద్దులు:- ఉత్తరం: తమ్మి సెట్టి పెద్దన్న స్థలం, దక్షిణం: బందరు సుబ్బులు ఇంటి స్థలం, తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: కుంచల సుబ్బమ్మ స్థలం. ఈ సరిహద్దుల్లో 41.5 చదరపు గజాల స్థలం అన్ని పాసేజ్ మరియు అనుభోగ హక్కులతో, రెండు ఐటంల మొత్తం 130.38 చదరపు గజాల స్థలం విస్తీర్ణం. | | |
| 8 | 1. శ్రీమతి నర్రా సుహాసిని, భర్త దత్తాత్రేయ, (రుణగ్రహీత), 2. శ్రీ నర్రా దత్తాత్రేయ, తండ్రి సాంబయ్య, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం: 4-25, కమ్మపాలెం, పెద్దలత్రిప్ & చిన్నలత్రిప్ పోస్ట్, గుడ్లూరు మండలం, నెల్లూరు జిల్లా - 523115. రుణ ఖాతా నంబర్లు. AP/ONG/ONGL/A000000116. | 26-02-2025 Rs.6,31,046/- | 25-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: భారతదేశం- 523115, ఆంధ్ర ప్రదేశ్, రామాలయం సమీపాన, నెల్లూరు జిల్లా, గుడ్లూరు మండలం, పెద్ద లత్రిప్ & చిన లత్రిప్ గ్రామకంఠంలోని కమ్మపాలెం, 242 చ.గ.ల విస్తీర్ణము, సర్వే నెం. 296లోని అస్సెస్‌మెంట్ నెం. 316, డోర్ నెం. 4-25 గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: యెల్లంకి శేషయ్య ఇల్లు, దక్షిణం: యెల్లంకి పోలయ్య ఇల్లు తూర్పు: రోడ్డు, పశ్చిమం: నర్రా సాంబయ్య. | | |
| 9 | 1. శ్రీమతి రేపూరి నరసమ్మ భర్త ఆర్. చినకొండయ్య (రుణగ్రహీత), 2. శ్రీ రేపూరి కొండయ్య తండ్రి ఆర్. నాగయ్య (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం: 5-1-90, బాపట్ల, గుంటూరు జిల్లా-522101. రుణ ఖాతా నంబర్లు. AP/ONG/ONGL/A000000194. | 29-04-2025 Rs.9,97,478/- | 25-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: బాపట్ల జిల్లా, బాపట్ల ఆర్.డి. బాపట్ల ఆర్.ఓ., బాపట్ల మునిసిపాలిటీ, వార్డ్ నెం: 10, ప్రాంతం నెం: 5, తూర్పు బాపట్ల గ్రామం, డి.నం: 665/4, 133.34 చదరపు గజాల స్థలం విస్తీర్ణం, 5-1-90/9, ఆర్.సి.సి. ఇంటి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దుగ్గిపోగు బుల్లయ్య స్థలం, పశ్చిమం: కాంచర్ల సుబ్బారెడ్డి ఇల్లు స్థలం, ఉత్తరం: ఇల్లా యేస్తేరు రాణి స్థలం, దక్షిణం: మునిసిపల్ రోడ్. ఈ సరిహద్దుల్లో 133.34 చదరపు గజాలు లేదా 112 చదరపు మీటర్ల స్థలం విస్తీర్ణం, అన్ని ఫిక్చర్లు మరియు అనుభక్షగ హక్కులతో 630 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్.సి.సి. భవనం ఉంది. | | |
| 10 | 1. శ్రీ ఆర్.వెంకట నరసింహ రావు తండ్రి ఆర్.యర్రయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి ఆర్.సుహాసిని భర్త ఆర్.వెంకట నరసింహ రావు (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 1-160, నమశ్శివాయపురం ప్రకాశం జిల్లా- 523304. రుణ ఖాతా నెం.లు AP/ONG/ONGL/A000000025. | 26-03-2025 Rs. 5,51,336/- | 24-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు ఆర్‌డి, దర్శి ఎస్ఆర్ఓ, కురిచేడు మండలం, నమశివాయపురం గ్రామ పంచాయతీ ప్రాంతం, నమశివాయపురం గ్రామ సర్వే నం: 310/1, ఎ. 0-01.799 సెంట్లు లేదా 87.111 చదరపు గజాల విస్తీర్ణం, ఆర్‌సిసి ఇంటి డోర్ నం: 1-160, అస్సెస్‌మెంట్ నెం. 1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాకపోకల కొరకు రోడ్డు- ఈ వైపు 14 అడుగులు, దక్షిణం: పగడాల నారాయణ స్థలం - ఈ వైపు 56 అడుగులు, పశ్చిమం: మేకల వీరయ్య స్థలం - ఈ వైపు 14 అడుగులు, ఉత్తరం: రుద్రవపు నరేష్ స్థలం - ఈ వైపు 56 అడుగులు. ఈ సరిహద్దులో ఎ. 0-01.799 సెంట్లు లేదా 87.111 చదరపు గజాలు విస్తీర్ణం స్థలం మరియు అందులో 450 చదరపు అడుగుల ఆర్‌సిసి దాబా ఇల్లు, అన్ని ఫిక్చర్లు మరియు అనుభోగ హక్కులతో. | | |
| 11 | 1. శ్రీ సతులూరి భూషణం తండ్రి ఎస్.జయరావు (రుణగ్రహీత), 2. శ్రీమతి అందే శాంతి ప్రియ భర్త సతులూరి భూషణం (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం: 3-59, ఇనగల్లు, ప్రకాశం జిల్లా- 523171. రుణ ఖాతా నెం.లు AP/ONG/ONGL/A000000239. | 29-04-2025 Rs.14,23,593/- | 27-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: బాపట్ల జిల్లా, బాపట్ల ఆర్.డి. బాపట్ల ఆర్.ఓ., పర్చూర్ మండలం, పర్చూర్ ఎస్‌డి, ఇనగల్లు గ్రామ పంచాయతీ, ఇనగల్లు గ్రామం, బ్లాక్ నెం:3, డి.నెం. 3-59, అసెస్‌మెంట్ నెం:330, ఎస్.నెం.:271/5, ఇల్లు మరియు స్థలం యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: సతులూరి చిట్టిబాబు ఇల్లు- ఈ వైపు 61 పశ్చిమ లింకులు: పంచాయతీ బజార్- ఈ వైపు 61 లింకులు, ఉత్తరం: ర & భ రోడ్డు -ఈ వైపు 82 లింకులు, దక్షిణం: గుజ్జర్లపూడి ఝాన్సీ స్థలం-ఈ వైపు 82 లింకులు. ఈ సరిహద్దుల్లో 5002 చదరపు లింకులు లేదా 242.10 చదరపు గజాలు లేదా 203.36 చదరపు మీటర్ల స్థలం, మరియు ఇందులో 765 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్లు మరియు అనుభోగ హక్కులతో. | | |
| 12 | 1. శ్రీ తూమాటి నాగరాజు తండ్రి టి.సింగయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి కె.బివల రాణి భర్త తూమాటి నాగరాజు (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 5-55, వెట్రాయుని అప్పపురం (గ్రా), న్యూజెండ్ల (మం), గుంటూరు జిల్లా- 515751.. రుణ ఖాతా నెం.లు AP/ONG/ONGL/A000000118. | 21-03-2025 Rs. 9,26,832/- | 24-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: పల్నాడు జిల్లా - నరసరావుపేట- ఆర్‌డి, వినుకొండ-ఎస్‌డి, నూజెండ్ల మండలం, వి.అప్పపురం గ్రామ పంచాయతీ, వి.అప్పపురం గ్రామం, డి.నెం. 29, అసెస్‌మెంట్ నం:361, డి.నెం. 5-55, ఇల్లు మరియు స్థలం యావదాస్తి. సరిహద్దులు:- ఉత్తరం: రోడ్డు, దక్షిణం: కోత అజియ్య ఆస్తి, తూర్పు: రోడ్డు, పశ్చిమం: తుమటి గురవయ్య ఆస్తి. ఈ సరిహద్దులలో ఎ.0.03 సెంట్లు లేదా 145.2 చదరపు గజాలు లేదా 121.40 చదరపు మీటర్ల స్థలం, మరియు ఇందులో 200 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్‌లు మరియు అనుభోగ హక్కులతో. | | |
| 13 | 1. శ్రీ చిమకుర్తి అనిల్, తండ్రి చిమకుర్తి వెంకయ్య, (రుణగ్రహీత), 2. శ్రీమతి చిమకుర్తి ఈశ్వరమ్మ, భర్త సి.వెంకయ్య, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నం 3-16 కందులూరు, టంగుటూరు (మం) పోలేరమ్మ దేవాలయం దగ్గర, ప్రకాశం జిల్లా- 523272. రుణ ఖాతా నెం.లు AP/ONG/ONGL/A000000216. | 31-01-2025 Rs.9,10,676/- | 24-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, కందులూరు గ్రామం వద్ద ఉన్న 120.33 చ.గ.ల విస్తీర్ణము సర్వే నెం. 72/2లోని డోర్ నం: 3-16 (అసెస్‌మెంట్ నం.208) గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ర & భ రోడ్డు, దక్షిణం: చిమకుర్తి వెంకటేశ్వర్లు ఇల్లు, తూర్పు: సుంకర సీతారావమ్మ ఇల్లు, పశ్చిమం: వాకింగ్ యాక్సెస్ రోడ్డు. | | |
| 14 | 1. శ్రీ దూదేకుల చిన్న కాశయ్య, (రుణగ్రహీత), 2. శ్రీమతి దూదేకుల ఖాదర్ బీ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం. 3-1 వెల్లంపల్లి, త్రిపురాంతకం, మెయిన్ రోడ్డు దగ్గర- 523330. రుణ ఖాతా నెం.లు AP/ONG/ONGL/A000000367. | 31-01-2025 Rs.5,67,250/- | 28-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: యర్రగొండపాలెం సబ్ రిజిస్ట్రార్ మరియు ఒంగోలు జిల్లా రిజిస్ట్రార్ పరిధిలోని 95.66 చ.గ.ల విస్తీర్ణము త్రిపురాంతకం మండలం, వెల్లంపల్లె గ్రామం, డి.నెం. 3/1లోని సర్వే నెం.13, విశ్వనాథపురం రెవెన్యూ గ్రామంలోని ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: దూదేకుల పెద్ద కాశయ్య స్థలం, దక్షిణం: కొల్లి నారాయణ రెడ్డి స్థలం, తూర్పు: గోలమారి చిన్న కోటి రెడ్డి స్థలం, పశ్చిమం: సిమెంట్ రోడ్డు. | | |
| 15 | 1. శ్రీ దావులూరి రామయ్య, తండ్రి ప్రసాద్, (రుణగ్రహీత), 2. శ్రీ దావులూరి సుబ్బులు, భర్త రామయ్య (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం: 4-7, తాటాకులపాలెం, కొండేపి మండలం, ప్రకాశం జిల్లా, ప్రభుత్వ పాఠశాల దగ్గర, పిన్ - 523270. రుణ ఖాతా నంబర్లు. AP/ONG/ONGL/A000000109. | 26-02-2025 Rs.5,19,502/- | 25-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: సింగరాయకొండ ఎస్ఆర్ఓ పరిధిలోని భారతదేశం- 523270, ఆంధ్ర ప్రదేశ్, ప్రభుత్వ స్కూల్ సమీపాన, ప్రకాశం జిల్లా, కొండెపి మండలం, తాటాకులపాలెం గ్రామం, 171 చ.గ.ల విస్తీర్ణము, సర్వే నెం. 211లోని డోర్ నెం. 4-7 గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: దావులూరి లాజర్ ఇల్లు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, తూర్పు: దావులూరి సుబ్బయ్య ఇల్లు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు. | | |
| 16 | 1. శ్రీమతి దేవరపల్లి ప్రమీల, భర్త శ్రీకాంత్, (రుణగ్రహీత), 2. శ్రీ గంధం శ్రీకాంత్, తండ్రి రవికుమార్, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం. 3-63, హరిజనవాడ, కొందాపురం, సాయిపేట గ్రామం, నెల్లూరు జిల్లా, పిన్ - 524201. రుణ ఖాతా నంబర్లు. AP/ONG/ONGL/A000000039. | 26-02-2025 Rs.6,05,582/- | 25-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: వింజమూరు ఎస్ఆర్ఓ పరిధిలోని ఆం.ప్ర. 524201, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, కొండపురం, సాయిపేట గ్రామం, హరిజనవాడ, 168 చ.గ.ల విస్తీర్ణము, సర్వే నెం. 195/1ఎలోని డోర్ నెం: 3-63 గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: అంబేద్కర్ పార్క్, తూర్పు: రోడ్, పశ్చిమం: పాంద్ర కొండమ్మ ఇల్లు. | | |
| 17 | 1. శ్రీ గంగిరెడ్డి చంద్రారెడ్డి తండ్రి వెంకట రెడ్డి (రుణగ్రహీత), 2. శ్రీమతి గంగిరెడ్డి లక్ష్మీదేవి, భర్త చంద్రారెడ్డి (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం.29-202, మట్టం బజార్, మార్కపూర్ గ్రామం & మండల ప్రకాశం జిల్లా - 523316. మరియు ఇరువురి నివాసం: ఇం.నెం. 7-662-1-32-ఎ, శివాజీ నగర్, మార్కాపురం టౌన్, ప్రకాశం, ఆం.ప్ర.- 523316. రుణ ఖాతా నంబర్లు AP/ONG/ONGL/A000000174. | 31-01-2025 Rs.9,99,356/- | 26-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: మార్కాపురం సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని ప్రకాశం జిల్లా, మెయిన్ రోడ్ దగ్గ, మార్కాపూర్ గ్రామం & మండలం, కొండేపల్లి రోడ్ లొకాలిటీ వద్ద ఉన్న సర్వే నెం. 351/1లోని 100 చ.గ.ల విస్తీర్ణము ప్లాట్ నెం.38, ఇంటి డోర్ నెం. 7-662-హెచ్-666-ఎ2 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.39 భూమి, దక్షిణం: ప్లాట్ నెం.37 భూమి, తూర్పు: ప్లాట్ నెం.57 భూమి, పశ్చిమం: 20 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 18 | 1. శ్రీమతి జీలగ అన్నమ్మ, భర్త ఇస్సాకు (రుణగ్రహీత), 2. శ్రీ జీలగ ఇస్సాకు (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం.3-137 పెదపుల్లగల్లు గ్రామం, ముండ్లమూరు మండలం, ప్రభుత్వ పాఠశాల సమీపంలో, ప్రకాశం జిల్లా - 523265. రుణ ఖాతా నెం.లు AP/ONG/ONGL/A000000138. | 31-01-2025 Rs.6,36,079/- | 24-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: దర్శి సబ్ రిజిస్ట్రార్ మరియు ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని ఆం.ప్ర. 523265, ప్రకాశం జిల్లా, ముండ్లమూరు మండలం, పెదపుల్లగల్లు గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 248/4లోని 242 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి డోర్ నెం. 3-137 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిమెంట్ రోడ్, దక్షిణం: స్కూల్ ప్రహరీ గోడ, తూర్పు: దాసరి నాగమ్మ భూమి, పశ్చిమం: బొండ్లపాటి రామయ్య ఇల్లు. | | |
| 19 | 1. శ్రీమతి మన్నాల కులయమ్మ భర్త ఎం.రామలింగమయ్య (రుణగ్రహీత), 2. శ్రీ మన్నాల రామలింగమయ్య తండ్రి ఎం.వెంకటరాముడు (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 1/359, ఇటుకలపల్లి ((గ్రా), అనంతపురం జిల్లా- 515721. రుణ ఖాతా నంబర్లు AP-NLR-NLOR-A000000270. | 29-01-2025 Rs. 14,03,410/- | 23-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: అనంతపురం జిల్లా, అనంతపురం రూరల్ సబ్-జిల్లా, ఇటకలపల్లె గ్రామపంచాయతీ తకలపల్లె గ్రామం, సర్వే నెం. 271/2, ఎ. 3.96 సెంట్లు కలిగి ఉండి అందులో ఎ.3.34 సెంట్లు, మళ్లీ అందులో ఎ.3.06, మళ్లీ అందులో ఎ.1.53 సెంట్లు, మళ్లీ అందులో ఎ.0.03.73 సెంట్లు లేదా 0.012 హెక్టార్లు భూమి మరియు ఆర్‌సిసి దాబా గల డి.నెం. 7-16, అస్సెస్‌మెంట్ నెం. 623 గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: లక్ష్మీదేవి ఇల్లు, పశ్చిమం: నాగ లక్ష్మీ ఇల్లు, ఉత్తరం: నరసమ్మ ఇల్లు, దక్షిణం: రోడ్డు, ఈ సరిహద్దులలో తూర్పు-పడమర 39 అడుగులు లేదా 11.89, ఉత్తరం-దక్షిణం 35 అడుగులు లేదా 10.67 మీటర్ల కొలతలు, 151.66 చదరపు గజాలకు సమానం, ఆర్‌సిసి దాబా ఇల్లు మరియు దానికి అనుబంధంగా ఉన్న అన్ని అనుభోగ హక్కులతో సహా. | | |
| 20 | 1. శ్రీ పెరుగూ మధు తండ్రి పి.రమణయ్య (రుణగ్రహీత), 2. శ్రీ పెరుగూ సాయి కుమార్ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం 2-94, సమేరిపాలెం, వోలేటివారిపాలెం, ప్రకాశం జిల్లా- 523116. రుణ ఖాతా నెం. AP/ONG/ONGL/A000000139. | 26-02-2025 Rs. 9,93,709/- | 25-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు -రోడ్, కందుకూర్-ఆర్‌డి, సమీరా పాలెం గ్రామం మరియు పంచాయతీ, ఎస్ఎన్ నెం. 283, డోర్ నెం. 2-94, అసెస్‌మెంట్ నెం. 469, వార్డ్ నెం. 2, ఆర్‌సిసి ఇల్లు మరియు సైట్. సరిహద్దులు: ఉత్తరం: గంగడి వెంకటేశ్వర్లు ఇంటి స్థలం, దక్షిణం: 9 అడుగుల వెడల్పు బజార్, తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు. ఈ సరిహద్దుల్లో 1214 చదరపు అడుగులు లేదా 16.62 గజాలు లేదా 134.8/9 చదరపు గజాలు, ఇక్కడ అన్ని ఫిక్చర్లు మరియు అనుభోగ హక్కులతో 726 చదరపు అడుగులు ఆర్‌సిసి ఇల్లు. | | |
| 21 | 1. శ్రీమతి తుళ్లూరి ఆది లక్ష్మి, వెంకటేశ్వర్లు, (రుణగ్రహీత), 2. శ్రీ తుళ్లూరి వెంకటేశ్వర్లు (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం: 1-46, బదేవారిపాలెం గ్రామం, వోలేటివారిపాలెం మండలం, నెల్లూరు జిల్లా- 523113. రుణ ఖాతా నెం. AP/ONG/ONGL/A000000334. | 26-02-2025 Rs.7,17,871/- | 25-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఎస్ఆర్ఓ కందుకూరు పరిధిలోని భారతదేశం- 523113, ఆంధ్ర ప్రదేశ్, నెల్లూరు ప్రభుత్వ స్కూల్ సమీపాన, వాలేటివారి పాలెం మండలం, బదేవారిపాలెం గ్రామం, సర్వే నెం. 876/1ఎలోని డి.నెం. 1-46 గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొనుగోటి భాస్కర్ రావు ఇల్లు, దక్షిణం: జంగాల కొండయ్య ఇల్లు, తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 29-07-2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులు

**సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నాం**

**గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులల్లో సహకరించండి**

**సింగపూర్ వాణిజ్యమంత్రి టాన్ సీ లాంగ్‌తో చంద్రబాబు చర్చలు**



**అమరావతి,జూల్కై28(నినాదం):** గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు- పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్ ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడిరచారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పెట్టుబడులు రాకుండా అడ్డుకునే కుట్రలు

**ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని అధోగతి చేసి జగన్**

**విపక్షంగా అభివృద్ధిని అడ్డుకుంటున్నసైకోలు**

**వైకాపా నేతల తీరుపై మండిపడ్డ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా**

**అమరావతి,జూలై28(నినాదం):** ఏపీకి పెట్టుబడులు రాకుండా జగన్ అండ్ కో అడ్డుకుంటోందని.. పిల్ల సైకోల విష ప్రచారం శ్రుతి మించుతోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. ప్రముఖ కంపెనీలు గూగుల్, టీ-సీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు వస్తే.. వాటిపైనా దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. రాష్ట్ర భవిష్యత్తును ఐదేళ్లు నాశనం చేసిన జగన్.. నేడూ అదే ధోరణిని అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కామ్, సిలికాన్ స్కామ్, శాండ్ స్కామ్, ల్యాండ్ స్కాములు బయట పడటంతో వైకాపా నేతలు రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తూ పూర్తిగా అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. వైకాపా నేతలు తమ కుంభకోణాల బాగోతాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. ఈసందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పల్లా శ్రీనివాసరావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పిల్ల వైసీపీ సైకోల విష ప్రచారం స్మృతి మించుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి వచ్చే పెట్టుబడులను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. దెయ్యాల్లా మంచిని జీర్ణించుకోలేక గోల చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారడం లేదని దుయ్యబట్టారు. నీచ రాకీయాలు, అబద్దాలతో వైషమ్యాలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి రాక్షస మూకల, సైకో దెయ్యాల కోరలు పీకి పాతాళానికి తొక్కాలని హెచ్చరించారు. అప్పుడే ప్రజలకు మనశ్శాంతి.. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వికసిస్తుందని ఉద్ఘాటించారు. ఏపీలో జరుగుతున్న మంచిని చూసి జీర్ణించుకోలేక గోల చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టు-బడులు, పరిశ్రమలు రాబట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నారని నొక్కిచెప్పారు. సీఎం చంద్రబాబు విజన్ 2047 లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు పల్లా శ్రీనివాసరావు. గత ఐదేళ్లు గుడ్డులా పొదుగులో దాక్కున నేతలు అసలు అభివృద్ధి అంటే ఏంటో తెలియని నేతలు కూడా నేడు రాష్ట్ర అభివృద్ధిపై చీకటి రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాకుండా... ఇవాళ ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, పిచ్చి పిచ్చి వాగుడు వాగుతున్నారని ధ్వజమెత్తారు. నాటి వైసీపీ పాలనలో 'ఇప్పుడే పెట్ట గుడ్డుపెట్టింది, పొదగడానికి సమయం పడుతుంది' అంటూ ఒక కోడిగుడ్డు నేత కామెంట్ చేసింది ప్రజలందరికీ తెలుసునని విమర్శించారు. అధికారం ఉన్నప్పుడు ప్రజలకు మంచి చేయడం మరిచి.. నేడు పగిలిన గుడ్డు నుంచి వచ్చిన కోడి పిల్లలా మతిలేకుండా నోరు తెరుస్తున్నారన్నారు.

# సింగపూర్‌లో హౌజింగ్ నిర్మాణాల పరిశీలన

**బిడదారి ఎస్టేట్‌ను సదర్శించిన బాబు బృందం**



**అమరావతి,జూల్కై28(నినాదం):** సింగపూర్ పర్యటనలో భాగంగా రెండోరోజు క్షేత్ర స్థాయి పర్యటనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. సోమవారం సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సీఎం బృందం సందర్శించింది. ఏపీలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ దేశంలో అర్బన్ హౌస్ ప్లానింగ్ ఏ విధంగా ఉందనే అంశాన్ని పరిశీలించేందుకు బిడ దారి ఎస్టేటును సీఎం చంద్రబాబు సందర్శించారు. సిటీ- ఇన్ ఎ గార్డెన్ పేరుతో ఏర్పాటైన హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను ముఖ్యమంత్రికి సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు రెండు గంటల పాటు- సీఎం చంద్రబాబు కాలి నడకన సందర్శించారు. ఈ క్రమంలో ఏపీకి సింగపూర్ దేశానికి ఉన్న అనుబంధాన్ని ఆ దేశ అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను వారితో పంచుకున్నారు. కొత్త ఆలోచనలతో, ఆధునిక వసతులతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం ఉత్తమ విధానాలు అనుసరిస్తూ భవిష్యత్ నగరాన్ని తీర్చిదిద్దుతున్నట్లు- చెప్పారు. అమరావతి కోసం సింగపూర్ ప్రభుత్వం ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఇచ్చిందని, రాజధాని నిర్మాణంలో ప్రపంచ బ్యాంకు కూడా భాగస్వామి అవుతోందని పేర్కొన్నారు.

# 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు

**-వ్యవసాయమంత్రి అచ్చన్నాయుడు**



**శ్రీకాకుళం,జూల్కై28(నినాదం):** ఆరుగాలం శ్రమించే రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేయాలని దేశంలోనే తొలిసారిగా కూటమి ప్రభుత్వం 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం వ్యవసాయానికి ఉపయోగించే డ్రోన్ ను ప్రారంభించి, డ్రోన్ పనితీరును పరిశీలించి, నందిగాం మండలం నరేంద్రపురం రైతులకు డ్రోన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ సాగుకు సాంకేతికతను జోడిస్తే కూలీ ఖర్చులు, సమయం ఆదా అవుతుందని అన్నారు. ఒక ఎకరంలో పురుగుమందు పిచికారీ చేయడానికి డ్రోన్ కు ఏడు నిమిషాలు సమయం తీసుకుంటు-ందని చెప్పారు. అదే రైతు భుజాన వేసుకుని స్ప్రే చేయాలంటే రెండు గంటల సమయం తీసుకుంటు-ందని అన్నారు. ప్రతి ఒక్క రైతు కాలానుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. డ్రోన్ వాడకంతో సాగు ఖర్చు తగ్గి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. పంటల పెరుగుదల , తెగుళ్ల నియంత్రణను పర్యవేక్షించడం తోపాటు- దిగుబడి పెంచడానికి డ్రోన్ లు సహాయపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నమో డ్రోన్ దీదీ పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బ్రౌచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు త్రినాథ స్వామి, జగన్మోహనరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ కాలేజీలు ఖాళీ అంటూ కథనాలు

**వైకాపా వంటలపై మండిపడ్డ మంత్రి లోకేశ్**

**అబద్దాల రాతలపై చర్యలు**

**తప్పవంటూ హెచ్చరికలు**

**అమరావతి,జులై28(నినాదం):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పని తీరునే లక్ష్యంగా చేసుకొని వైసీపీ ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తోంది. ఆ క్రమంలో వివిధ అంశాలపై అవాస్తవాలను కథనాల రూపంలో వైసీపీకి చెందిన మీడియా ప్రచురిస్తోంది. తాజాగా అటువంటి చర్యలే ఆ పార్టీ మీడియా పాల్పడింది. దీనిపై సింగపూర్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఐటీ-, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి విష పుత్రిక, రోత పత్రిక సాక్షిలో కాలేజీలు ఖాళీ అంటూ అబద్ధాలను వండి ఓ తప్పుడు కథనాన్ని ప్రచురించారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యలో గత ఏడాది కాలంగా మేము తెచ్చిన సంస్కరణల కారణంగా 2025-26 విద్య సంవత్సరంలో దాదాపు 18 శాతం మేర అడ్మిషన్లు పెరిగాయి. డేటా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఈ నెల 31వ తేదీ వరకు అడ్మిషన్లు కొన సాగుతాయి. ప్రకాశం జిల్లా కనిగిరి వంటి మారు మూల ప్రాంతాల్లోని కళాశాలల్లో సైతం అడ్మిషన్లు రెట్టింపు కావడం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరిగిన నమ్మకానికి నిదర్శనం. విద్యార్థులు, అధ్యాపకుల్లో మానసిక ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే తప్పుడు రాతలపై ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు వైసీపీ మీడియా, నేతలపై హెచ్చరించారు.

## అర్జీల పరిష్కారంలో
# నిర్దిష్టమైన స్పష్టత ఉండాలి

**పారదర్శకంగా జవాబు దారితనంతో అర్జీలను పరిష్కరించాలి**

**కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ,జూలై28(నినాదం):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందే అర్జీలను పారదర్శకంగా, జవాబు దారితనంతో నిర్దిష్టమైన స్పష్టతతో అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీదారుల నుండి స్వీకరించిన సమస్యలను సంబంధించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారమవుతుందనే ఆశతో గ్రీవెన్స్ సెల్ ను ఆశ్రయిస్తారన్నారు. అర్జీదారుడు పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా అధికారులు సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్దేశించిన సమయంలో పరిష్కరించాలని, ఈ విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించిన ఉపేక్షించబోనని కలెక్టర్ అధికారులను స్పష్టం చేశారు. ప్రతి అర్జీని అధికారులు వ్యక్తిగత సమస్యగా భావించి పరిష్కార మార్గం చూపాలన్నారు. పిజిఆర్ఎస్ లో నమోదు అయ్యే అర్జీల పరిష్కారం పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు సమస్యలను పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితిలోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 60, విద్యు 34, పోలీస్ శాఖకు 17, ఎంఏయుడి 12, అటవీ 10, పంచాయతీరాజ్ 9, సర్వే 8, పౌరసరఫరాలు 7, హెల్త్ 6, బిసి కార్పొరేషన్ 3, ఉపాధి కల్పన 3, మార్కెటింగ్ 3, ఏపిసిపిడిసిఎల్ 2, డిఆర్డిఏ 2, మత్స్య 2, ఇంటర్మీడియేట్ 2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 2, వ్యవసాయం, ఏపిఎస్ఆర్టిసి, ఏపిఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్, విభిన్న ప్రతిభావంతులు, ద్వామా, జలవనరులు, ఎల్డిఎం, ఆర్డబ్ల్యుఎస్, సోషల్ వెల్ఫేర్, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం కు సంబంధించిన ఒక్కొ అర్జీతో కలిపి మొత్తం 192 అర్జీలను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్డీఓ పీడీ ఏఎన్వీ నాంచారరావు, ఎసిపి కె. వెంకటేశ్వరరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జగన్ తన గొయ్యి
# తానే తవ్వుకున్నారు

**రఘురామను టార్చర్ చేయడం అతిపెద్ద తప్పు**

**-హోం మంత్రి అనిత విమర్శలు**



**భీమవరం,జులై28(నినాదం):** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. అధికార దుర్వినియోగం చేసి జగన్ అతని గొయ్యి అతనే తవ్వుకున్నారన్నారు. ఎవరిని టచ్ చేయకూడదో జగన్ వాళ్లనే టచ్ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. సొంత ఎంపీ రఘురామకృష్ణ రాజును క్రూరంగా హింసించారని మంత్రి విమర్శించారు. సోమవారం పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఉప్పుటేరు వంతెన వద్ద హోంమంత్రి అనితకు ఏపీ ఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, కనుమూరి భారత్ ఘన స్వాగతం పలికారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో హోం మంత్రి అనిత పాల్గొన్నారు. వైఎస్ జగన్ తన గొయ్యి తానే తవ్వుకున్నారు. జగన్ ఎవరిని టచ్ చేయకూడదో వాళ్లనే టచ్ చేశారు. ఎవరైనా ఇది తప్పు అని అడిగితే అది సరిచేసుకోవాలి లేదా ఎక్స్ప్లనేషన్ ఇవ్వాలి. ఈ రెండు కాకుండా నువ్వు అడిగితే కేసు పెడతా, గట్టిగా మాట్లాడితే జైలుకు పంపిస్తా అన్నట్లు- వ్యవహరించారు. సొంత ఎంపీ రఘురామకృష్ణ రాజును క్రూరంగా హింసించారు. రఘురామకృష్ణరాజు కుటుంబ సభ్యులతో మాట్లాడి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మేం ఉన్నాం అని ధైర్యం ఇచ్చారు. ఓటు వేసిన తరువాత ప్రజల పట్ల నాయకుడికి భాద్యత, జవాబుదారీతనం ఉండాలి. ఈరోజు మేము అంతా జవాబుదారీతనంతో ఉన్నాం. నేను ఓట్లు- అడిగేందుకు రాలేదు. ఆకివీడు ప్రజలకు ఏం కావాల్లో అడిగేందుకు వచ్చా. నా పర్యటనకు చెట్లు- కొట్టాల్సిన పని లేదు, షాపులు కట్టక్కర్లేదు, పరదాలు అవసరం లేదు. నా అజెండా అభివృద్ధి, సంక్షేమే.. పగలు ప్రతీకారాలు కాదని హోంమంత్రి అనిత చెప్పారు.

HINDUJA HOUSING FINANCE

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093,
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.
www.hindujahousingfinanace.com

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | **1. శ్రీ యేసోబు లాంజేపల్లి ...రుణగ్రహీత, 2. శ్రీమతి ఎస్తేర లాంజేపల్లి ...సహ-రుణగ్రహీత,** నివాసం: 10-148/1, ఎస్‌సి కాలనీ, మెయిన్ రోడ్, జూలకల్లు, పిడుగురాళ్ళ మం॥, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522413. **రుణ ఖాతా నెం. AP/GNT/GNTR/A000000338.** | **21-03-2025, రూ. 7,49,509/- (రూపాయలు ఏడు లక్షల నలభై తొమ్మిది వేల ఐదు వందల తొమ్మిది మాత్రమే)** | 24-07-2025 |
| | **వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ:** పల్నాడు జిల్లా-నరసరావుపేట (ఆర్.డి)- పిడుగురాళ్ళ ఉప-జిల్లా-పిడుగురాళ్ళ మండలం - జూలకల్లు గ్రామ పంచాయతీ - జూలకల్లు గ్రామం - డి.నెం. 624/2 - మొత్తం 96.8 చ॥గ॥ల స్థలం యొక్క ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు సరిహద్దులు: తూర్పు: బజార్, దక్షిణం: లాంజేపల్లి పుల్లయ్య యొక్క స్థలం, పడమర: కొమ్ము బుజ్జి యొక్క ఇల్లు, ఉత్తరం: లాంజేపల్లి మరియదాసు, యొక్క ఇల్లు. రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 4485/2023, తేది: 29.04.2023, ఎస్ఆర్ఓ: పిడుగురాళ్ళ. | | |
| 2 | **1. శ్రీ మహేష్ ఇనుముక్కల ...రుణగ్రహీత, 2. శ్రీమతి రమణ ఇనుముక్కల ...సహ-రుణగ్రహీత,** డి.నెం. 10-63, ఎస్‌సి కాలనీ, జూలకల్లు, మెయిన్ రోడ్, జూలకల్లు, పిడుగురాళ్ళ మం॥, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522413. **రుణ ఖాతా నెం. AP/GNT/GNTR/A000000310.** | **03-02-2025, రూ. 7,88,384/- (రూపాయలు ఏడు లక్షల ఎనభై ఎనిమిది వేల మూడు వందల ఎనభై నాలుగు మాత్రమే)** | 24-07-2025 |
| | **వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ:** గుంటూరు జిల్లా-నరసరావుపేట (ఆర్.డి)-పిడుగురాళ్ళ (ఎస్.డి)-పిడుగురాళ్ళ మండలం - జూలకల్లు గ్రామ పంచాయతి, జూలకల్లు గ్రామం - డి.నెం. 624/2 - డోర్ నెం. 10-63 - 103.88 చ॥గ॥ల స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇనుముక్కల రమణ యొక్క మిగిలిన స్థలం, దక్షిణం: బజార్, పడమర: బజార్, ఉత్తరం: ఇనుముక్కల కోటేశ్వరరావు యొక్క ఆస్తి. | | |
| 3 | **1. శ్రీ షేక్ ఇమామ్సా (రుణగ్రహీత), 2. శ్రీమతి షేక్ రమీజ (సహ-రుణగ్రహీత), శ్రీ షేక్ మాబు సుభాని (సహ-రుణగ్రహీత),** నివాసం: డోర్ నెం. 9-73/1, గుంటూరు, ముత్యాలమ్మ టెంపుల్, అమరావతి, ఆంధ్రప్రదేశ్ - 522020. **రుణ ఖాతా నెం. AP/GNT/GNTR/A000000690.** | **27-02-2025, రూ. 21,18,593/- (రూపాయలు ఇరవై ఒక్క లక్ష పద్దెనిమిది వేల ఐదు వందల తొంభై మూడు మాత్రమే)** | 24-07-2025 |
| | **వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ:** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి ఉప జిల్లా, అమరావతి గ్రామ పంచాయితీ ఏరియా, అమరావతి గ్రామం, డి.నెం. 231/2, సమీప డోర్ నెం. 10-11 (5). ఐటం నెం. 1: విస్తీర్ణం 121 చ॥గ॥ల స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: షేక్ వకర బి యొక్క స్థలం, 22 లింకులు, దక్షిణం: షేక్ అఖీరా బేగం యొక్క స్థలం, 110 లింకులు, పడమర: 10 లింకుల వెడల్పు బజార్, 22 లింక్‌లు, ఉత్తరం: షేక్ హిమామ్సా యొక్క స్థలం, 110 లింక్‌లు, ఐటమ్ నెం. 2: డి.నెం. 231/2, వార్డు నెం. 10, సమీప డోర్ నెం. 10-11 (5), ఎ. 9-40 సెంట్లలో 110 1/2 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: షేక్ వకరబి మరియు ఇతరుల యొక్క స్థలం 20 1/4 లింకులు, దక్షిణం: షేక్ బలుసుపతి మస్తాన్ యొక్క స్థలం, 112 లింకులు, పడమర: 10 లింకుల వెడల్పు గల మార్గం, 20 1/4 లింకులు, ఉత్తరం: దార్ల పొన్నారావు యొక్క స్థలం, 114 లింకులు | | |
| 4 | **1. శ్రీ అబ్దుల్ మన్నన్ షేక్ ....(రుణగ్రహీత), 2. శ్రీమతి అమ్తుల్ ఖాదీర్ షేక్ ....(సహ-రుణగ్రహీత),** డి.నెం. 11-119/ఎ, పెండ్యాల కాలనీ, కంచికచెర్ల, అర్బన్, జగ్గయ్యపేట, ఆంధ్రప్రదేశ్ - 521185. **రుణ ఖాతా నెం. AP/VWD/VJDA/A000000826 & CO/CPC/CPOF/A000004933** | **15-02-2025, రూ. 11,11,817/- (రూపాయలు పదకొండు లక్షల పదకొండు వేల ఎనిమిది వందల పదిహేడు మాత్రమే)** | 25-07-2025 |
| | **వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ:** ఎన్.టి.ఆర్ జిల్లా, కంచికచెర్ల ఉప జిల్లా, కంచికచెర్ల మండలం, పెండ్యాల గ్రామ పంచాయతీ ఏరియా, పెండ్యాల గ్రామం, సర్వే నెం. 67లో 24.444 చ॥గ॥ల స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: షేక్ ఖాదర్ స్థలం - 35 అడుగులు, దక్షిణం: షేక్ ఖాజా బాబు స్థలం - 32 అడుగులు, పడమర: షేక్ అబ్దుల్ రెహమాన్ ఇల్లు - 35 అడుగులు, ఉత్తరం: పంచాయతీ సిమెంట్ రోడ్డు - 32 అడుగులు. | | |
| 5 | **1. శ్రీ శేషు కుమారి గంగారపు ....(రుణగ్రహీత), 2. శ్రీ గంగారపు పుల్లారావ్ ....(సహ-రుణగ్రహీత),** నివాసం: డోర్ నెం. 2-96, రామిరెడ్డిపల్లి, నందిగామ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521185. **రుణ ఖాతా నెం. AP/VWD/BENZ/A000000513 & AP/VWD/BENZ/A000000616.** | **06-01-2025, రూ. 4,90,506/- (రూపాయలు నాలుగు లక్షల తొంభై వేల ఐదు వందల ఆరు మాత్రమే)** | 25-07-2025 |
| | **వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ:** ఆంధ్రప్రదేశ్-521185, కృష్ణా జిల్లా, నందిగామ మం॥, రామిరెడ్డి గ్రా॥, సర్వే నెం. 74/1, 192 చ॥గ॥లు, అసెస్‌మెంట్ నెం. 466, డోర్ నెం. 2-96 గల ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గంగారపు కోటేశ్వరరావ్ ఆస్తి 27"9", పడమర: సిసి రోడ్డు, ఉత్తరం: నూతలపాటి జానకమ్మ ఆస్తి-62, దక్షిణం: గంగారపు కోటేశ్వర రావ్ ఆస్తి 62. | | |
| 6 | **1. శ్రీ భద్రాచలం నక్క ....(రుణగ్రహీత), 2. శ్రీమతి నక్క జయంతి ....(సహ-రుణగ్రహీత),** నివాసం: డి.నెం. 00, నూజివీడు, నూజివీడు మం॥, రూరల్ కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521201. **రుణ ఖాతా నెం. AP/VWD/GDVD/A000000031.** | **21-03-2025, రూ. 5,31,582/- (రూపాయలు ఐదు లక్షల ముప్పై ఒక్క వేల ఐదు వందల ఎనభై రెండు మాత్రమే)** | 26-07-2025 |
| | **వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ:** ఏలూరు జిల్లా, ఎస్ఆర్ఓ నూజివీడు, నూజివీడు రెవెన్యూ మం॥, దేవరగుంట గ్రా॥, దేవరగుంట గ్రామపంచాయతీఏరియా, ఆర్ ఎస్ నెం. 30, డోర్ నెం. 2-88 లో ఉన్న 169.4.2 చ॥గ॥లు లేదా 141.63 చ॥మీ॥ల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ భవనంతో కూడిన భూమి మరియు ఆర్.సి.సి. భవనము యావదాస్తి. అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా సరిహద్దులు: తూర్పు: నక్కా సత్యనారాయణ యొక్క ఆస్తి, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పడమర: నక్కా లక్ష్మీనారాయణ యొక్క ఆస్తి, ఉత్తరం: రామయ్య యొక్క ఆస్తి, రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 7676/2022 తేది: 03.09.2022, ఎస్ఆర్ఓ నూజివీడు. | | |
| 7 | **1. శ్రీమతి సునీత చందూరు ....(రుణగ్రహీత), 2. శ్రీ సూర్య ప్రకాష్ చందూరు ....(సహ-రుణగ్రహీత),** నివాసం: డోర్ నెం. 1-112, ఇంద్రా కాలనీ, అజరయ్యపేట, నూజివీడు, ఆంధ్రప్రదేశ్ - 521201. **రుణ ఖాతా నెం. AP/VWD/VJDA/A000000923.** | **26-11-2024, రూ. 6,15,082/- (రూపాయలు ఆరు లక్షల పదిహేను వేల ఎనభై రెండు మాత్రమే)** | 26-07-2025 |
| | **వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ:** ఏలూరు జిల్లా, నూజివీడు, ఎస్.ఆర్.ఓ. పరిధిలో, నూజివీడు రెవెన్యూ మండలం, నూజివీడు మునిసిపాలిటీ పరిధిలో, నూజివీడు టౌన్, అజరయ్య పేట, వార్డ్ నెం. 1, డోర్ నెం. 1-112, ఆర్. సర్వే నెం: 703లో 200 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న ఆర్.సి.సి. దాబా ఇల్లు మరియు స్థలం యావదాస్తి. సరిహద్దులు మరియు కొలతలు: సరిహద్దులు: ఉత్తరం: కళాపాల నాని ఇంటి యొక్క స్థలం, దక్షిణం: జి ప్రకాష్ ఇల్లు, స్థలం, తూర్పు: మున్సిపల్ రోడ్, పడమర: గొర్రె శేఖర్ ఇంటి స్థలం, రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 11610/2023 తేది: 23-11-2023, ఎస్ఆర్ఓ నూజివీడు. | | |
| 8 | **1. శ్రీ పెంటపాటి నాగ సాయి అనూష ....(రుణగ్రహీత), 2. శ్రీ పెంటపాటి వీర బాబు ....(1వ సహ-రుణగ్రహీత), 3. శ్రీమతి సత్యవతి పెంటపాటి ...(2వ సహ-రుణగ్రహీత),** నివాసం: డి.నెం. 7సి-10-2/1, చాటపర్రు రోడ్డు, ఈస్టర్న్ స్ట్రీట్, ఆంజనేయ టెంపుల్ దగ్గర, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534001. **రుణ ఖాతా నెం. AP/VWD/BENZ/A000000654.** | **24-04-2025, రూ. 15,10,456/- (రూపాయలు పదిహేను లక్షల పది వేల నాలుగు వందల యాభై ఆరు మాత్రమే)** | 26-07-2025 |
| | **వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఐటం నెం. 1:** పశ్చిమ గోదావరి జిల్లా, ఎస్ఆర్ఓ ఏలూరు, ఏలూరు, ఏలూరు మున్సిపల్ ఏరియా, బ్లాక్ నెం. 3, రెవెన్యూ వార్డు నెం. 9, పంటకాలువ రోడ్డు, అసెస్‌మెంట్ నెం. 1075039430, టిఎస్ నెం. 1766లో 118.98 చ॥గ॥లు లేదా 99.48 చ॥మీ॥ల విస్తీర్ణములోని గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు నిర్మాణము కలిగిన భూమి మరియు ఆర్‌సిసి భవనము యావదాస్తి. అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా సరిహద్దులు: తూర్పు: కాలువ, దక్షిణం: పోతమూరు ధనలక్ష్మికి చెందిన ఆస్తి, పడమర: మార్గం (ఐటం నెం. 2) కొంతవరకు మరియు కొంతవరకు పల్లపోతుల సోమరాజుకి చెందిన ఆస్తి, ఉత్తరం: పల్లపోతుల సోమ రాజు కు చెందిన ప్రహరీ గోడ. **ఐటం నెం. 1:** 15.67 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న ప్యాసేజ్ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఐటం నెం. 1, దక్షిణం: కర్రి వెంకాయమ్మకు చెందిన ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: పల్లపోతుల సోమరాజుకు చెందిన ఇంటి గోడ. పైన పేర్కొన్న సరిహద్దులలో 15.67 చ॥గ॥ల స్థలం మొత్తం ఐటం నెం. 1 మరియు 2 లలో 134.65 చ॥గ॥లు లేదా 112.58 చ॥మీ॥ల స్థలంలోని ఆర్‌సిసి భవనము. | | |
| 9 | **1. శ్రీ బాలాజీ చింతపల్లి ....(రుణగ్రహీత), 2. శ్రీమతి నాగలక్ష్మి చింపల్లి ....(సహ-రుణగ్రహీత),** నివాసం: డి.నెం. 10-2-8/2, చిరంగనిపాలెం గ్రా॥, భీమవరం మం॥, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534201. **రుణ ఖాతా నెం. AP/VWD/ELRU/A000000221.** | **24-04-2025, రూ. 13,58,656/- (రూపాయలు పదమూడు లక్షల యాభై ఎనిమిది వేల ఆరు వందల యాభై ఆరు మాత్రమే)** | 26-07-2025 |
| | **వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ:** పశ్చిమ గోదావరి జిల్లా, గుణుపూడి ఉప జిల్లా, పాలకోడేరు మండలం, విస్సాకోడేరు గ్రామ పంచాయతీ ఏరియా, విస్సాకోడేరు గ్రామం, ఆర్.ఎస్. నెం. 351/2లో 108.6 చ॥గ॥ల స్థలం మరియు ఆర్‌సిసి దాబా గృహము డి.నెం. 6-128 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: నల్లి రాజారావు స్థలం, దక్షిణం: ఉమ్మడి మార్గం, పడమర: దుండి జోషి స్థలం, ఉత్తరం: ఆరెపల్లి పల్లారావు స్థలం. | | |
| 10 | **1. శ్రీ రామకృష్ణ ఆకుల ....(రుణగ్రహీత), 2. శ్రీమతి రాజేశ్వరి ఆకుల ....(1వ సహ-రుణగ్రహీత), 3. శ్రీ వీర వెంకట సత్యనారాయణ ఆకుల ...(2వ సహ-రుణగ్రహీత), 4. శ్రీమతి ప్రసన్నలక్ష్మి ఆకుల ....(3వ సహ-రుణగ్రహీత),** నివాసం: డోర్ నెం. 4-184-1, రామాలయం వీధి, దర్శిపర్రు, పెంటపాడు మం॥, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534166. **రుణ ఖాతా నెం. AP/VWD/ELRU/A000000114.** | **18-03-2025, రూ. 34,48,252/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల యాభై రెండు మాత్రమే)** | 26-07-2025 |
| | **వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ:** పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం ఉప జిల్లా, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, చర్చి రోడ్డు, పాత వార్డ్ నెం. 5, బిఎస్ నెం. 154లో 208 చ॥గ॥ల స్థలంలో ఉత్తరం వైపున ఉన్న 540 చ॥గ॥ల స్థలం డోర్ నెం. 2-8-20/1, అసెస్‌మెంట్ నెం. 21363, ఆర్‌సిసి భవనం యావదాస్తి. ఆర్ఎస్ నెం. 6/2. సరిహద్దులు: తూర్పు: యల్లమిల్లి కాంతమ్మకు చెందిన ఇల్లు - 31 అడుగులు, దక్షిణం: గనివి వెంకటేశ్వరరావు మరియు ఇతరులకు చెందిన ఇల్లు - 63 అడుగులు పడమర: ప్రధాన రహదారి - 30 అడుగులు ఉత్తరం: విజయ కుమార్‌కు చెందిన ఇల్లు - 60 అడుగులు, సరిహద్దుల లోపల 208 చ॥గ॥లు లేదా 173.91 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఆర్‌సిసి భవనము. | | |
| 11 | **1. శ్రీమతి లక్ష్మి తోకల ....(రుణగ్రహీత), 2. శ్రీ శ్రీను తోకల ....(సహ-రుణగ్రహీత),** నివాసం: డి.నెం. 243/1, డోర్ నెం. 2-67, సొసైటీ దగ్గర, శ్రీధర్ కాలనీ, అట్లూరి గ్రా॥, అమరావతి మం॥, పెదకూరపాడు రెవెన్యూ, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522436. **రుణ ఖాతా నెం. AP/GNT/GNTR/A000000539.** | **25-03-2025, రూ. 7,09,499/- (రూపాయలు ఏడు లక్షల తొమ్మిది వేల నాలుగు వందల తొంభై తొమ్మిది మాత్రమే)** | 24-07-2025 |
| | **వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ:** పల్నాడు జిల్లా - నరసరావుపేట ఆర్.డి - పెదకూరపాడు ఎస్.డి - అమరావతి మండలం - అత్తలూరు గ్రామపంచాయతీ - అత్తలూరు గ్రామం డి.నెం. 243/ఎ - డోర్ నెం. 2-67, అసెస్‌మెంట్ నెం. 1068 - ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు - ఈ వైపు 27 అడుగులు, దక్షిణం: కంటమ్నేని శేషయ్య స్థలం - ఈ వైపు 30 అడుగులు, పడమర: కుంభ వెంకటరావు స్థలం - ఈ వైపు 27 అడుగులు, ఉత్తరం: మేడ సుబ్బారావు ఇల్లు - ఈ వైపు 30 అడుగులు. సరిహద్దుల లోపల 90 చ॥గ॥లు లేదా 75.6 చ॥మీ॥ల స్థలం, దీనిలో అన్ని ఫిక్చర్‌లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో 676 చ॥అ॥ల ఆర్‌సిసి భవనం. రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 2879/2023, తేది: 07-11-2023, ఎస్ఆర్ఓ పెదకూరపాడు. | | |
| 12 | **1. శ్రీ కృష్ణ కోట ....(రుణగ్రహీత), 2. శ్రీమతి సువార్త కోట ....(సహ-రుణగ్రహీత),** నివాసం: డోర్ నెం. 3-175, కోనూరు గ్రా॥, కోనూరు, అంబేద్కర్ విగ్రహం దగ్గర, అచ్చంపేట మం॥, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522409. **రుణ ఖాతా నెం. AP/GNT/GNTR/A000000333.** | **27-02-2025, రూ. 7,21,413/- (రూపాయలు ఏడు లక్షల ఇరవై ఒక్క వేల నాలుగు వందల పదమూడు మాత్రమే)** | 24-07-2025 |
| | **వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ:** పల్నాడు జిల్లా, నరసరావుపేట ఆర్.డి, క్రోసూర్ ఎస్ఆర్ఓ, అచ్చంపేట మండలం, కోనూరు గ్రామ పంచాయతీ ఏరియా, కోనూరు గ్రామము, డి.నెం. 219/3, డోర్ నెం. 3-143, అసెస్‌మెంట్ నెం. 543, 198 చ॥గ॥ల విస్తీర్ణంలో 600 ఎసిసి 40 భవనం మరియు ఎసిసి రూఫ్ ఇల్లు, అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులతో సరిహద్దులు: తూర్పు: పంచాయితీ బజార్, 27 అడుగులు, దక్షిణం: కొమ్మువరపు నాగభూషణం యొక్క ఇల్లు 66 అడుగులు, పడమర: కోట వెంకటేష్ యొక్క ఇల్లు 27 అడుగులు, ఉత్తరం: నందిగామ గంగారావు యొక్క స్థలం 66 అడుగులు. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 29.07.2025, (అధీకృత అధికారి) హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

## హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
ప్రధాన కార్యాలయం: నం.167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015.

**అనుబంధం 4** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12తు) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడిన సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద అతనికి సంక్రమిచంబన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి, సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీ కొరకు HHFL వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | **1. చెన్నకేశవ రెడ్డి సేవనం (రుణగ్రహీత), 2. శ్రీమతి సేవనం తిరుపతమ్మ, (సహ రుణగ్రహీత). ఇరువరి నివాసం: 6-119/బి, 6-119/బి, నాగేంద్రపురం, బాపట్ల, అర్బన్, ఆంధ్రప్రదేశ్- 52210. రుణ ఖాతా సంబర్లు AP/GNT/CHRL/A000000272.** | 21-03-2025 Rs. 10,03,045/- | 25-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** బాపట్ల జిల్లా, బాపట్ల ఉప జిల్లా, బాపట్ల మండలం, పశ్చిమ బాపట్ల పంచాయతీ ప్రాంతం, పశ్చిమ బాపట్ల గ్రామం, డి.నం. 215/3లో, 285.50 చదరపు గజాల స్థలం మరియు 338 చదరపు అడుగుల ఆర్‌సిసి దాబా ఇంటి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అసోడి శ్రీనివాస రెడ్డి స్థలం, దక్షిణం: సేవానం వెంకన్న స్థలం పశ్చిమం: సేవానం సుబ్బారెడ్డి ఇల్లు, ఉత్తరం: సేవానం సుబ్బారెడ్డి, అసోడి వీరారెడ్డి ఇల్లు (ప్రక్కనే ఉన్న ఆస్తి మీదుగా ఉత్తరం వైపు 12 అడుగుల వెడల్పు మార్గం). | | |
| 2 | **1. శ్రీ చిన్నరామస్వామి గుండుబోయిన, (రుణగ్రహీత), 2. శ్రీ సుమతి గుడుబోయన, భర్త పోతురాజు, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం:5-46, తోట వారి పాలెం, ఇపురు పాలెం, చీరాల, బాపట్ల (జిల్లా), ఆం.ప్ర.-523166. రుణ ఖాతా నెం.లు AP/GNT/CHRL/A000000033.** | 24-02-2025 Rs.6,84,640/- | 26-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** ఎస్ఆర్ఓ చీరాల పరిధిలోని ఆం.ప్ర.- 523166, బాపట్ల (జిల్లా), చీరాల మండలం, ఏపురుపాలెం గ్రామం, తోటవారి పాలెం గ్రామపంచాయతీ వద్ద ఉన్న 291 చ.గ.ల విస్తీర్ణము బ్లాక్ నెం.5లోని సర్వే నెం. 507-4, డోర్ నెం. 5-47 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఆస్తి గుండుబోయిన చిన వెంకటేశ్వర్లుకి చెందినది, దక్షిణం: ఆస్తి గుండుబోయిన సుజేసనమ్మకి చెందినది, తూర్పు: జాయింట్ పాసేజ్, పశ్చిమం: ఆస్తి కోట పుల్లమ్మకి చెందినది. | | |
| 3 | **1. శ్రీ దిలీప్ పోలా (రుణగ్రహీత), 2. శ్రీమతి ఆదిలక్ష్మి పోలా (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం. 7-98 మురుకొండపాడు, మురుకొండపాడు, స్టువర్టుపురం, అర్బన్, బాపట్ల, ఆంధ్ర ప్రదేశ్- 522317. రుణ ఖాతా నెం.లు AP/GNT/CHRL/A000000199.** | 28-04-2025 Rs. 7,46,984/- | 25-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** బాపట్ల జిల్లా- బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా - బాపట్ల (ఆర్.ఓ.) బాపట్ల మండలం, స్టువర్ట్‌పురం పంచాయతీ - మురుకొండపాడు గ్రామం డి.నెం. 803/1, 190 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం మరియు 260 చదరపు అడుగుల ఆర్.సి.సి. మరియు 260 చదరపు అడుగుల ఎ.సి.సి. రూఫ్డ్ ఇల్లు, డోర్ నెం. 7-98 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పోలా ప్రవీణ్ కుమార్ యొక్క ఇల్లు మరియు స్థలం, దక్షిణం: ఉయ్యాల నాగేశ్వరరావు ఆస్తి, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: జి.బి.సి. రోడ్డు. | | |
| 4 | **1. శ్రీ నాగిరెడ్డి కోకి, (రుణగ్రహీత), 2. శ్రీమతి లక్ష్మి కోకి, (సహ రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం: 12-130, పోతురాజు కొత్తపాలెం, అసోదివారిపాలెం, గుంటూరు చీరాల, ఆ.ప్ర.- 522101. రుణ ఖాతా నంబర్లు AP/GNT/CHRL/A000000073.** | 26-03-2025 Rs. 8,40,001/- | 25-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, ఎస్ఆర్ఓ బాపట్ల, బాపట్ల మండలం, మరుప్రోలు గ్రామం, మరుప్రోలు గ్రామ పంచాయతీ, అస్సెస్‌మెంట్ నెం. 578, డోర్ నెం. 12-130, డి.నెం. 292/12లో ఉన్న 121 చ.గ.లు లేదా 101.64 చ.మీ.ల విస్తీర్ణములో నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన ఆర్.సి.సి. భవనము మరియు భూమి మరియు అన్ని అనుభోగ హక్కులతో పాటు యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: 10 అడుగుల వెడల్పు, దక్షిణం: ఇల్లు అససోడి రామి రెడ్డికి చెందినది, పడమర: పుట్ట వరమ్మ ఇల్లు, ఉత్తరం: ఇల్లు పలిబోయిన కొండలు రెడ్డికి చెందినది. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 1583/2023 తేదీ: 24-02-2023 ఎస్ఆర్ఓ బాపట్ల. | | |
| 5 | **1. శ్రీ రామ్ మోహన్ రావు పీతం, తండ్రి చిన్న వెంకటేశ్వర్లు, (రుణగ్రహీత), 2. శ్రీమతి విజయ లక్ష్మి పీతం, భర్త రామ్ మోహన్ రావు (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం:4-116, పల్లెపాలెం, మరుప్రోలువారి పాలెం, బాపట్ల, ఆంధ్రప్రదేశ్, భారతదేశం- 522101. రుణ ఖాతా నెం.లు AP/GNT/CHRL/A000000116.** | 27/02/2025 Rs.9,84,227/- | 25-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** ఎస్ఆర్ఓ బాపట్ల పరిధిలోని భారతదేశం- 522101, ఆంధ్ర ప్రదేశ్, బాపట్ల మండలం & జిల్లా, ముత్యపాలెం పంచాయతీ, మురుప్రోలువారి పాలెం, 193.6 చ.గ.ల విస్తీర్ణం, సర్వే నెం.180/4లోని డోర్ నెం. 4-155 గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇంటి స్థలం కొక్కిలిగడ్డ చెంచయ్యకు చెందినది, దక్షిణం: పంచాయితీ రోడ్డు, తూర్పు: పీతం ముక్తేశ్వరరావుకు చెందిన ఇంటి స్థలం, పశ్చిమం: ఇంటి స్థలం చింతా పాలచంద్రరావుకు చెందినది. | | |
| 6 | **1. శ్రీ శివ కృష్ణ కొక్కిలిగడ్డ, తండ్రి యేసురత్నం, (రుణగ్రహీత), 2. శ్రీమతి సుబ్బులు కొక్కిలిగడ్డ, భర్త శివ కృష్ణ, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 1-22, రామచంద్రనగర్, కొత్తపాలెం గ్రామం చిన్నగంజాం మండలం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్, భారతదేశం-523135. రుణ ఖాతా నెం.లు AP/GNT/CHRL/A000000286.** | 27/02/2025 Rs.6,31,258/- | 26-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** అమ్మనబ్రోలు ఎస్ఆర్ఓ పరిధిలోని భారతదేశం 523135, రామచంద్రానగర్, చిన్నగంజం మండలం, కొత్తపాలెం గ్రామం వద్ద ఉన్న 242 చ.గ.ల విస్తీర్ణము గల డోర్ నెం. 1-22, సర్వే నెం.582, అస్సెస్‌మెంట్ నెం-107 గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కొక్కిలిగడ్డ పాలచంద్రరావు ఆస్తి, దక్షిణం: కరోని రామచంద్రరావు ఆస్తి, తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: దంద్రుపోలు నాగేశ్వరరావు ఆస్తి. | | |
| 7 | **1. శ్రీ శ్రీనివాస రెడ్డి నంగు (రుణగ్రహీత), 2. శ్రీమతి సీతా మహా లక్ష్మి చీరాల (సహ-రుణగ్రహీత). 3. శ్రీమతి వెంకయ్య నాంగు (సహ-రుణగ్రహీత). అందరి నివాసం: డోర్ నెం: 3-26, నందయ పాలెం, కర్ల పాలెం, బాపట్ల (జి), ఆం.ప్ర. -522111. రుణ ఖాతా నం.లు AP/GNT/CHRL/A000000080 & CO/CPC/CPOF/A000003707.** | 29-04-2025 Rs. 19,30,968/- | 25-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** బాపట్ల జిల్లా, ఎస్ఆర్ఓ బాపట్ల, కార్లపాలెం మండలం, నల్లమోతువారిపాలెం పంచాయతీ, డి.నెం.లు 269/1 డోర్ నెం.3-26, అస్సెస్‌మెంట్ నెం.209లో ఉన్న 484 చ.గ.లు లేదా 406.56 చ.మీ.ల విస్తీర్ణము గల స్థలములో నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్ కలిగి ఆర్‌సిసి భవనము మరియు భూమి & అన్ని అనుభోగ హక్కులతో పాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు- 47 లింకులు, దక్షిణం: ఆస్తి త్రిపురం సుబ్బి రెడ్డికి చెందినది - 213 లింకులు, పశ్చిమం: ఆస్తి త్రిపురం వెంకటేశ్వర రెడ్డికి చెందినది-47 లింకులు, ఉత్తరం: ఆస్తి త్రిపురం బారా రెడ్డికి చెందినది - 213 లింకులు. | | |
| 8 | **1. శ్రీనివాసరావు మేకపోతుల (రుణగ్రహీత), 2. శ్రీ లక్ష్మి మేకపోతుల (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: శ్రీ లక్ష్మి మేకపోతుల, నివాసం: డోర్ నెం:1-36-61, ప్రకాష్ నగర్, వైకుంతపురం, వార్డ్ నం.1, చీరాల, ఆం.ప్ర.-523155. రుణ ఖాతా సంబర్లు AP/GNT/CHRL/A000000064.** | 03/02/2025 Rs. 4,10,854/- | 26-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** ఐటం నం.1: ప్రకాశం జిల్లా, ఎస్ఆర్ఓ చీరాల, చీరాల మండలం, చీరాల, చీరాల మున్సిపల్ ఏరియా, బ్లాక్ నెం.1, మున్సిపల్ పాత వార్డు నెం.9, అస్సెస్‌మెంట్ నెం. 1032002825, ప్రస్తుత డోర్ నెం. 1-36-61, పాత డోర్ నెం. 1-36-62. సర్వే నెం. 200/5లోని చీరాల గ్రామం ప్రకారం టి.ఎస్.నెం.9/5లో ఉన్న 113.67 చ.గ.లు లేదా 95.02 చ.మీ.ల విస్తీర్ణంలో ఉన్న నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనం మరియు భూమి & అన్ని అనుభోగ హక్కులతో యావదాస్తి. (450 చదరపు అడుగుల ఆర్.సి.సి.) తూర్పు: ఐటెమ్ నం. 2 జాయింట్ పాసేజ్ - 39.08 అడుగులు, దక్షిణం: మున్సిపల్ రోడ్ - 26 అడుగులు, పడమర: స్థలం దాసరి వినోద్ బాబుకు చెందినది - 39 అడుగులు, ఉత్తరం: ఆస్తి మేకపోతుల కృష్ణారావుకు చెందినది - 26 అడుగులు. ఐటెమ్ నెం. 2: ప్రకాశం జిల్లా, ఎస్ఆర్ఓ చీరాల, చీరాల మండలం, చీరాల, చీరాల మున్సిపల్ ఏరియా, బ్లాక్ నెం.1, మున్సిపల్ పాత వార్డు నెం.9, సర్వే నెం. 200/5, చీరాల గ్రామం ప్రకారం టి.ఎస్.నెం. 9/5లో ఉన్న మొత్తం 35.11 చ.గ.లు లేదా 29 చ.మీ.ల విస్తీర్ణములో 17.55 చ.గ.ల విస్తీర్ణము గల స్థలము అవిభాజ్య వాటాతో భూమి మరియు అన్ని అనుభోగ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: స్థలం బుసి వెంకటేశ్వర్లు తండ్రి సుబ్బారావుకు చెందినది - 79 అడుగులు, దక్షిణం: మున్సిపల్ రోడ్డు- 4 అడుగులు, పశ్చిమం: ఐటెమ్ నెం. 1 కొంతవరకు - 39.08 అడుగులు మరియు ఆస్తి మేకపోతుల కృష్ణారావుకు చెందినది - మొత్తం 39.04 అడుగులు - 79 అడుగులు, ఉత్తరం: ఆస్తి బొమ్మిడి శ్రీనివాసరావుకు చెందినది-4 అడుగులు. | | |
| 9 | **1. శ్రీ సుబ్బారావు రవిలిశెట్టి, తండ్రి టాటా రావు, (రుణగ్రహీత), 2. శ్రీ సునీల్ కుమార్ రవిలిసెట్టి, తండ్రి టాటారావు (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం:1-43-6/1, వార్డ్ నం.1, వైకుంటపురం, చీరాల, బాపట్ల (జి), ఆం.ప్ర.-523155. రుణ ఖాతా నెం.లు AP/GNT/CHRL/A000000065of.** | 27-02-2025 Rs.14,90,328/- | 26-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** చీరాల ఎస్ఆర్ఓ పరిధిలోని భారతదేశం- 523155, ఆంధ్ర ప్రదేశ్, బాపట్ల జిల్లా, చీరాల టౌన్, చాకలి కుంట, గాంధీ నగర్, ఈస్ట్ వైకుంట పురం, బ్లాక్ నెం.1, వార్డు నెం.1, టిఎస్ నెం.9/2, అస్సెస్‌మెంట్ నెం. 1032003470 వద్ద ఉన్న 114 చ.గ.ల విస్తీర్ణము గల పాత డోర్ నెం.1-43-7, కొత్త డోర్ నెం: 1-43-6/1, ఆర్ఎస్ నెం. 200/2 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 12 అడుగుల వెడల్పు మున్సిపల్ రోడ్, దక్షిణం: ఆస్తి షేక్ మస్తాన్ బీ & ఇతరులకు చెందినది, తూర్పు: 12 అడుగుల వెడల్పు మున్సిపల్ రోడ్, పశ్చిమం: ఆస్తి ఎరుపాని కోటేశ్వరరావుకు చెందినది. | | |
| 10 | **1. శ్రీమతి కరీమూన్ షేక్ (రుణగ్రహీత), 2. శ్రీ సుభానీ షేక్ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: 7-618బి, కర్లపాలెం, కర్లపాలెం బాపట్ల, వేటపాలెం దేశాయిపేట, అర్బన్, బాపట్ల, ఆంధ్రప్రదేశ్, భారతదేశం-522111. రుణ ఖాతా నెం.లు AP/GNT/CHRL/A000000201.** | 21-03-2025 Rs. 6,00,114/- | 25-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** షెడ్యూల్: బాపట్ల జిల్లా, బాపట్ల ఉప జిల్లా, కర్లపాలెం మండలం, కర్లపేం గ్రామ పంచాయతీ ప్రాంతం, కర్లపాలెం గ్రామం, డి.నెం. 510/1, ఆర్‌సిసి దాబా ఇంటితో పాటుగా 218 చదరపు గజాల స్థలం: సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్, దక్షిణం: షేక్ సుభానీ ఇంటి స్థలం, పశ్చిమం: షేక్ ఇమామ్ బాషా ఇంటి స్థలం, ఉత్తరం: షేక్ మౌలాలి ఇంటి స్థలం. | | |
| 11 | **1. శ్రీమతి విజయ కరెద్దుల్లా (రుణగ్రహీత), 2. శ్రీను కరెద్దుల షేక్ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం. 9-117/ఎ, బేతపూడి, మురుకొండపాడు, బాపట్ల, బేతపూడి, ఆంధ్రప్రదేశ్-522317. రుణ ఖాతా నెం.లు AP/GNT/CHRL/A000000215.** | 26-04-2025 Rs. 15,58,259/- | 25-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** పల్నాడు జిల్లా, బాపట్ల ఉప జిల్లా, స్టువర్టుపురం గ్రామ పంచాయతీ ప్రాంతం, మురుకొండపాడు గ్రామం, డి.నెం. 836/1, 290.4 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలం ఆర్‌సిసి దాబా ఇంటితో పాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రైల్వే ఫీడర్ రోడ్, దక్షిణం: గొల చిన్న సుశీల దాబా ఇంటి సైట్, పశ్చిమం: స్వర్ణ శ్యామ సుందర పంతులు ఇంటి సైట్, ఉత్తరం: 22 లింక్‌ల వెడల్పు బజార్. | | |
| 12 | **1. శ్రీమతి విజయలక్ష్మి పల్లా, భర్త నాగరాజు, (రుణగ్రహీత), 2. శ్రీ నాగరాజు పల్లా, తండ్రి బుజ్జి, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 4-18-1, హరి ప్రసాద్ నగర్, బ్రహ్మం గారి దేవాలయం దగ్గర, చీరాల మండల, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్, భారతదేశం- 523155. రుణ ఖాతా సంబర్లు AP/GNT/CHRL/A000000132.** | 27-02-2025 Rs.5,81,625/- | 26-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** ఎస్ఆర్ఓ చీరాల పరిధిలోనిభారతదేశం- 523155, ఆం.ప్ర. 523155, ప్రకాశం జిల్లా, వేటపాలెం మండలం, చల్లారెడ్డిపాలెం పంచాయతీ, నాయునిపల్లి గ్రామం, 70.5 చ.గ.ల విస్తీర్ణము, సర్వే నెం. 82/1,2,3 లోని ప్లాట్ నెం.285 లోని ఆర్ సి సి భవనం గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.272, దక్షిణం: రోడ్డు, తూర్పు: ఆలయము ఆస్తి, పశ్చిమం: ప్లాట్ నెం.286. | | |
| 13 | **1. శ్రీమతి కుమారి రాగల, భర్త సురేష్, (రుణగ్రహీత), 2. శ్రీ అనిల్ కుమార్ రాగల, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 5-4-3, రామ్‌నగర్, పెరళ, ఐఎల్‌టిడి కంపెనీ దగ్గర, 2వ వార్డ్, చీరాల, ఆంధ్రప్రదేశ్, భారతదేశం - 523157. రుణ ఖాతా నెం.లు AP/GNT/CHRL/A000000320.** | 24-02-2025 Rs.7,12,727/- | 26-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** ఎస్ఆర్ఓ చీరాల పరిధిలోని భారతదేశం- 523157, ఆంధ్ర ప్రదేశ్, బాపట్ల జిల్లా, చీరాల, రాంనగర్, ఈపురుపాలెం గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 180 చ.గ.ల విస్తీర్ణము గల డోర్ నెం. 7-238 అస్సెస్‌మెంట్ నెం. 1738, ఎస్.నెం. -207/6 బ్లాక్ నం. 7 గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: అన్నారెడ్డి మోతిలాల్ ఆస్తి, తూర్పు: మోటా నాగేంద్ర ఆస్తి, పశ్చిమం: పంచాయతీ రోడ్డు. | | |
| 14 | **1. ఎంఎస్. పార్వతి కతి (రుణగ్రహీత), 2. శ్రీ రాజేష్ కుమార్ కోతి (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం. 7-96, ఐటిఐ కాలనీ, దేశాయిపేట్ వేటపాలెం, వేటపాలెం ఎండి, వేటపాలెం గ్రామం, చీరాల సబ్ డివిజన్, ఆంధ్రప్రదేశ్- 523187. రుణ ఖాతా సంబర్లు AP/GNT/CHRL/A000000364.** | 21-03-2025 Rs. 7,43,223/- | 26-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** చీరాల ఎస్ఆర్ఓ, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం, వేటపాలెం గ్రామం, దేశాయిపేట గ్రామ పంచాయతీ, డోర్ నెం. 7-92/ఎ, ఎస్.నెం. 372/3లో ఉన్న 145 చ.గ.ల విస్తీర్ణములో నిర్మిస్తున్న 300 చ.అ.ల ఆర్.సి.సి. ఇల్లు మరియు భూమి & అన్ని అనుభోగ హక్కులతో పాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఈ ఆస్తి రామారావు సైట్ పక్కన కాంపౌండ్ వాల్ 40-04 అడుగులు, దక్షిణం: ఈ ఆస్తి పంచాయతీ రోడ్ సైట్ పక్కన కాంపౌండ్ వాల్ 40-04 అడుగులు, పశ్చిమం: ఈ ఆస్తి పంచాయతీ రోడ్ పక్కన కాంపౌండ్ వాల్ 38-00 అడుగులు, ఉత్తరం: యాద్ల ఎరిమా ఆస్తి పక్కన కాంపౌండ్ వాల్ 34-08 అడుగులు. | | |
| 15 | **1. ఎంఎస్. సుభాషిణి ముత్యంగారి (రుణగ్రహీత), 2. శ్రీ నారాయణ ముత్యంగారి (సహ రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం. 1-42-4, ప్రకాష్ సగర్, అర్బన్, చీరాల, ఆంధ్రప్రదేశ్-523155. రుణ ఖాతా నెం.లు AP/GNT/CHRL/A000000127.** | 25-03-2025 Rs. 18,33,421/- | 26-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** షెడ్యూల్: పాత ప్రకాశం జిల్లా, బాపట్ల జిల్లా, ఎస్ఆర్ఓ చీరాల, చీరాల మండలం, చీరాల మున్సిపాలిటీ, వైకుంటపాలెం, సర్వే నెం.199/2, చీరాల గ్రామం, టి.ఎస్.నెం. 7/2, పంచాయతీ బోర్డు నెం.3, చీరాల పాత మున్సిపాలిటీ వార్డు నెం.9లో ఉన్న 191.72 చ.గ.లు లేదా 160.27 చ.మీ.ల విస్తీర్ణములో నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన 1000 చ.అ.ల ఆర్‌సిసి భవనము మరియు భూమి & అన్ని అనుభోగ హక్కులతో పాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 15-00 అడుగుల ఉమ్మడి బాటా వెడల్పు 32-00 అడుగులు, దక్షిణం: మాగిశెట్టి సురేష్‌బాబు సైట్ 58-00 అడుగులు, పశ్చిమం: దండుబాట 27-06 అడుగులు, ఉత్తరం: 2-00 అడుగుల బిటిఎ 58-00 అడుగులు. | | |
| 16 | **1. ఎంఎస్. వేంకటేశ్వరమ్మ పులుగు (రుణగ్రహీత), 2. శ్రీ పులుగు వేంకటేశ్వరరెడ్డి ...1వ సహ-రుణగ్రహీత. 3. శ్రీ పులుగు ఏడుకొండలరెడ్డి ...2వ సహ-రుణగ్రహీత. అందరి నివాసం: 5-466, ఎం.వి. రాజుపాలెం, మెయిన్ రోడ్, అర్బన్, బాపట్ల, ఆంధ్రప్రదేశ్- 522111. రుణ ఖాతా నంబర్లు AP/GNT/CHRL/A000000198.** | 29-04-2025 Rs. 7,55,513/- | 25-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** బాపట్ల జిల్లా, ఎస్ఆర్ఓ బాపట్ల, కార్లపాలెం మండలం, ఎంవి రాజుపాలెం, అస్సెస్‌మెంట్ నెం.775, ప్రస్తుత డోర్ నెం. 5-466, సర్వే నెం.430-1లో ఉన్న 387.2 చ.గ.లు లేదా 323.73 చ.మీ.ల విస్తీర్ణములో నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన 323 చ.అ.ల ఆర్.సి.సి. భవనము మరియు భూమి & అన్ని అనుభోగ హక్కులతో పాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గంపల సుధాకర్ రెడ్డి మరియు అట్ల రామ కృష్ణారెడ్డి ఆస్తి, దక్షిణం: గంపల సుధాకర్ రెడ్డి ఆస్తి, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: యెత్రా రామ కోటయ్య ఆస్తి. మొత్తం విస్తీర్ణం 387.2 చదరపు గజాలు లేదా 323.73 చదరపు మీటర్ల స్థలం 323 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం. | | |
| 17 | **1. శ్రీ ప్రసాద్ జోగి (రుణగ్రహీత), 2. శ్రీమతి ఝాన్సీ రాణి జోగి, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: 2-115, పెరాలి అంబేద్కర్ విగ్రహం దగ్గర, పెరాలి, అర్బన్, బాపట్ల ఆంధ్రప్రదేశ్-522111. రుణ ఖాతా నంబర్లు AP/GNT/CHRL/A000000173.** | 25-03-2025 Rs. 4,04,862/- | 25-07-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ:** బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, కార్లపాలెం మండలం, పెరలి పంచాయతీ, పెరలి గ్రామం, ఎస్.నెం. 646-5. బాపట్ల జిల్లా, డి.నెం. 2-115 వద్ద ఉన్న 169.4 చ.గ.లు లేదా 142.2 చ.మీ.ల విస్తీర్ణములో ఆర్.సి.సి. భవనము మరియు భూమి & అన్ని అనుభోగ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కనపర్తి మాణిక్యరావు ఇల్లు మరియు స్థలం, దక్షిణం: కాగిత యహోషువ ఇల్లు మరియు స్థలం, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: గుమ్మడి యేసు బాబు ఇల్లు మరియు స్థలం. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 29-07-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఏపిలో పెట్టుబడులు పెట్టండి

**సింగపూర్‌తో మాది మూడు దశాబ్దాల అనుబంధం**

**ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమ స్థానంలో రాష్ట్రం**

**నవంబరులో విశాఖ వేదికగా పెట్టుబడుల సదస్సు**

**ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు**



**అమరావతి,జులై28(నినాదం):** ఏపీలో పెట్టుబడులు పెట్టండని ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్‌లు పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులే లక్ష్యంగా సీఎంచంద్రబాబు నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేష్ బృందం రెండు రోజులుగా సింగపూర్ దేశంలో పర్యటిస్తున్నారు. ఈ రెండు రోజుల్లో అనేక కార్యక్రమాల్లో వీరిరువురూ పాల్గొన్నారు. సింగపూర్‌లోని పలు ప్రాజెక్టులను సందర్శించారు. సింగపూర్ తో ఏపీకి మూడు దశాబ్దాల అనుబంధం ఉందని ఈ సందర్భంగా చంద్రబాబు చెప్పారు. సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బృందం.. ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని ప్రసంగించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని, సింగపూర్ ప్రభుత్వంతో 3 దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ ప్రథమ స్థానంలో ఉందని చంద్రబాబు తెలిపారు. అమరావతి రూపకల్పన కోసం 2014లో సింగపూర్‌లో పర్యటించానని ఈ సందర్భంగా చంద్రబాబు ఫోరమ్ కు గుర్తు చేశారు. విశాఖలో నిర్వహించబోతున్న పెట్టుబడుల సదస్సుకు సన్నాహక సమావేశంగా సింగపూర్ లో ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షో ఏర్పాటు చేశారు. ఈ ఏడాది నవంబరులో విశాఖ వేదికగా పెట్టుబడుల సదస్సు నిర్వహించనున్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్,ఆటోమొబైల్ ఇంకా అనేక రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై సీఎం ప్రజెంటేషన్ సింగపూర్ ప్రభుత్వంతో మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎలాంటి ఉత్తమ విధానాలైనా సింగపూర్ నుంచే వస్తున్నాయని అన్నారు.స్వాతంత్ర్యం తర్వాత మన నాయకులు మిళిత, సోషలిస్టు ఆర్థిక విధానాలు అవలంబించారు. 1947లోనే ఆర్థిక విధానాల్లో పోటీపడి ఉంటే భారత్ ఇప్పుడు ఎలా ఉండేదో ఆలోచించండి. ఎట్టకేలకు 1991లో ఆర్థిక సంస్కరణల బాట పట్టింది. భారత్ సంస్కరణలు చేపట్టిన 13 ఏళ్లకు చైనా అదే విధానం అవలంబించింది. 2014లో ఏపీ రాజధాని మాస్టర్ ప్లాన్ కోసం ఇక్కడికి వచ్చా. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దేందుకే మళ్లీ వచ్చాను. సింగపూర్‌లో అవినీతి అనేది ఉండదని విన్నాను. నేను తొలిసారి సీఎం అయినప్పుడు హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో సింగపూర్ టౌన్‌షిప్ ఏర్పాటు- చేయాలని కోరా. ఇప్పుడు ఏపీలో సింగపూర్ మాదిరిగా నగరాన్ని నిర్మించాలని సంకల్పించా. ఉచితంగా రాజధాని మాస్టర్‌ప్లాన్ ఇచ్చేందుకు సింగపూర్ ముందుకు వచ్చింది. అభివృద్ధిలో భారత్ వేగంగా ముందుకు సాగుతోంది. అదే బాటలో ఏపీ కూడా పయనించాల్సి ఉంది. పెట్టు-బడులకు ఇక్కడి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి. మేం సులభతర వాణిజ్య విధానాలను ప్రోత్సహిస్తున్నాం. ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దృష్టి పెట్టాం. నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐ, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా సదస్సు నిర్వహించనున్నాయి. దీనికి సింగపూర్ ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.



# నాగేంద్రా కరుణించవయ్యా







- పుట్టలో పాలు పోయడం ఆనవాయితీ
- నాగారాధన మహిళలతో ఎంతో శ్రేష్టం
- నేడు నాగుల పంచమి వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి, బ్యూరో(నినాదం): ఉమాసే పంచమ్యాం పక్షేతం పార్వతి ద్వారస్యో భయంతో లేఖ్యాగోమయేవ విషో లృణాం పూజయే ద్విధిన ద్విరాలకై.. పంచా మృతై... స్పృహ విశేషతస్తు పంచమ్యాం వయా పాయ 'సేవ' అంటూ సాక్షాత్తూ పరమేశ్వరుడే ముందుగా నాగుల పంచమి నాడు భక్తులు ఆచరించాల్సిన నియమాలను వివరించినట్లు స్కంద పురాణం చెబుతోంది....**

శ్రావణమాసం అత్యంత ప్రవిత్రమైన మాసం. ఈ నెలలో నాలుగో రోజు 'నాగుల 'పంచమి' వస్తుంది. ఈ రోజు ఇంటిల్లిపాది పుట్టలో పాలు పోస్తూ, భక్తి ప్రవత్తులను చాటుకుంటారు. పుట్ట వద్ద నాగేంద్రుడికి పసుపు, కుంకుమలు చల్లి, టెంకాయలు కొడతారు. పండుగ రోజు ఇంటి ద్వారానికి ఇరువైపుల ఆవు పేడతో సర్పాలు వేసి లేతగరికె, దర్భా, గంధ పుష్పాక్షతలు, పెరుగు మొదలైన వాటితో బాహ్మణులకు సంతర్పణ చేసి భక్తితో నాగేంద్రునికి పూజిస్తారు. ఇలా చేస్తే వారికి సర్పభయం ఉండదని పురాణాలు చెబుతున్నాయి. కులమతాలకతీ తంగా భక్తి శ్రద్ధలతో నాగదేవతను కొలుస్తారు. ఆప్లైశ్వ ర్యాలు ప్రసాదిస్తూ మాంగళ్య బలం చేకూర్చి సౌభాగ్యవం తులుగా జీవించాలని వేడుకుంటారు. ఈ క్రమంలో మంగళవారం నాగులపంచమి సందర్భంగా జిల్లాలోని నాగదేవతాల యాలను ముస్తాబు చేశారు.

**నాగారాధన విశిష్టత..**
శ్రావణమాసం శుక్లపంచ మనాడు నాగారాధన చేయడం మహిళలకు ఎంతో శ్రేష్టమైందని పూర్వీకులు చెబుతారు. చతుర్థినాడు ఉపవాసం ఆచరించి పంచమి రోజున బంగారు, వెండి, కర్ర మట్టితో లేదా తాహతును బట్టి ఐదు పడు గల పామును చేసుకుం టారు. అలా వీలుకాని వారు పసుపుతో కాని చంద నంతో కాని ఐదు నుంచి ఏడు పరుగల పాము చిత్రం చేయించి చిత్రానికి పంచామృతాలతో మంత్రోపచారం చేయాలని వేద బ్రాహ్మణులు చెబుతు న్నారు. జాజి, సంపెంగ, గన్నేరు పూలతో పాటు పాయసం నైవేద్యంగా సమర్పించడం నాగేంద్రుడికి అత్యంత ఇష్టమైనదిగా చెబుతారు. నాగపంచమి రోజున భూమిని దున్నడం, తవ్వడం, చెట్లు, పుట్టలు కూలదోయడం నిషేధమని పురాణాలు ప్రవచిస్తు న్నాయి.

**పూజలు చేయడం ఇలా..**
పుట్ట చెంత పూజలు చేసి పాలు పోయాలి. ఆవు పాలు, జొన్న పేలాలు, తెల్ల గన్నేరు, అక్షింతలు, పసుపు, కుంకుమలు, అగరొత్తులను, కొబ్బరికాయ లను తీసుకెళ్లాలి. పుట్టలో పాలు పోసి పేలాలను ప్రసాదంగా స్వీకరించడంతో నెలవంక దోషం ఉండ దని విశ్వసిస్తారు. భక్తితో పూజించిన పుట్ట మన్నును చిన్న పిల్లలు కళ్లకు, చెవులకు రాస్తే దీర్ఘకాలిక వ్యాధులు దూరమవుతాయనే నమ్మకం ఉంది.




## ఇండియాలో ఎలన్ మస్క్
# స్టార్ లింక్‌పై పరిమితులు..!



**- తేల్చిచెప్పిన కేంద్ర ప్రభుత్వం**

ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్ కంపెనీకి ఇండియాలో పరిమితులు ఉంటాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టత నిచ్చింది. శాటిలైట్ కమ్యూనికేషన్ సేవలు అందించే స్టార్‌లింక్ భారతదేశంలో 20 లక్షల కనెక్షన్‌లను మాత్రమే కలిగి ఉంటుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సోమవారం వెల్లడించారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్, ఇతర టెలికాం కంపెనీలకు ఇది పెద్ద ఊరటగా చెప్పుకోవచ్చు. బీఎస్ఎన్ఎల్ సమీక్ష సమావేశంలో టెలికాం శాఖ సహాయ మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. స్టార్‌లింక్ భారతదేశంలో 20 లక్షల మంది కస్టమర్లను మాత్రమే కలిగి ఉంటుంది. 200 వరకు వేగాన్ని అందిస్తుంది. అది టెలికాం సేవలను ప్రభావితం చేయదు అని మంత్రి అన్నారు. గణనీయమైన ఉనికిని కలిగి ఉన్న గ్రామీణ, మారుమూల ప్రాంతాల ను లక్ష్యంగా చేసుకుని శాట్కామ్ సేవలు అందించాలని భావిస్తున్నారు. స్టార్‌లింక్ కనెక్షన్‌లపై పరిమితి దాని ప్రస్తుత సామర్థ్యం కారణంగా ఉందని పేర్కొన్నారు. శాట్‌కామ్ సేవలకు ముందస్తు ఖర్చు చాలా ఎక్కువగా ఉంటుందని, నెలవారీ ఖర్చు దాదాపు రూ.3,000 ఉండవచ్చని మంత్రి అన్నారు. బీఎస్ఎన్ఎల్ 4జి రోల్ అవుట్ పూర్తయిందని, ప్రస్తుతానికి టారిఫ్‌లను పెంచే ఆలోచన లేదని మంత్రి అన్నారు. మాకు మార్కెట్ ముందు కావాలి. సుంకాల పెంపుదల ప్రణాళిక లేదు అని ఆయన అన్నారు. 4 సేవలను అందుబాటులోకి తీసు కురావడం వల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఆదాయంలో 20-30 శాతం పెరుగుదల కనిపించిందని, సాంకేతి కత స్థిరపడుతోందని మంత్రి అన్నారు.

## వామ్మో.. క్రెడిట్ కార్డు బకాయిలు
# అన్ని వేల కోట్లా..?

**వాడుడు ఎక్కువ.. కట్టుడు తక్కువ..**




క్రెడిట్ కార్డు.. ఇది మధ్య తరగతి ప్రజలకు పెను భారంగా మారింది. ప్రధానంగా యువత క్రెడిట్ కార్డులతో అప్పుల పాలు అవుతున్నారు. కార్డు ఉండడంతో ఎడాపెడా వాడేయడం..తీరా బిల్ వచ్చాక కట్టడానికి డబ్బుల్లే తీవ్ర అవస్థలు పడడం కామన్‌గా మారింది. దేశంలో మధ్యతరగతి ప్రజల క్రెడిట్ కార్డు బకాయిలు రూ. 33 వేల కోట్లుగా ఉంది. అవును ప్రజలు తమ ఖర్చులు, అభిరుచులను నెరవేర్చుకోవడానికి క్రెడిట్ కార్డులను ఇష్టారాజ్యంగా ఉపయోగిస్తున్నారు. కానీ దాని బకాయిలను చెల్లించలేకపోతున్నారు. 3 నెలల నుండి 12 నెలల మధ్య కార్డు నుండి తీసుకున్న రుణం రూ. 33,886.5 కోట్లకు చేరుకుంది. ఇది గత సంవత్సరం మార్చి 2024లో రూ. 23,475.6 కోట్ల కంటే చాలా ఎక్కువ.డేటా ప్రకారం.. 91 -360 రోజుల మధ్య గడువు ముగిసిన క్రెడిట్ కార్డ్ చెల్లింపులు కేవలం ఒక సంవత్సరంలోనే 44శాతం పెరిగాయి. అంటే మార్చి 2025 నాటికి దాదాపు రూ. 34,000 కోట్ల క్రెడిట్ కార్డ్ బకాయిలు మూడు నెలలకు పైగా చెల్లించలేదు. 91-360 రోజుల ఓవర్‌డ్యూ కేటగిరీలో బకాయి మొత్తం 44శాతం కంటే ఎక్కువ పెరిగింది. అదే సమయంలో 91-180 రోజుల కేటగిరీలో బకాయి మొత్తం రూ. 29,983.6 కోట్లకు చేరుకుంది. ఇది గత సంవత్సరం రూ. 20,872.6 కోట్లకు పైగా ఉంది.

# రోజుకు రూ.50 కడితే.. చేతికి రూ.35 లక్షలు




పోస్ట్ ఆఫీస్ పథకాలకు ఈ మధ్య క్రేజ్ బాగా పెరిగింది. పోస్టాఫీస్ స్కీమ్స్ రిస్క్ లేకుండా బెస్ట్‌గా ఉండడంతో చాలా మంది అటు వైపు వైపు చూస్తున్నారు. దీంతో దేశవ్యాప్తంగా పోస్టాఫీస్ పథకాల్లో చాలా మంది పెట్టుబడులు పెడుతున్నారు. పోస్టాఫీస్ అందించే మరో అద్భుతమైన పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో, మీరు రోజుకు 50 రూపాయలు అంటే నెలకు 1500 రూపాయలు మాత్రమే పెట్టుబడి పెట్టడం ద్వారా రూ.35 లక్షల రూపాయల వరకు అందుకుంటారు. ఈ పథకం గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం..


**గ్రామ సురక్ష యోజన అంటే ఏంటీ..?**
గ్రామ సురక్ష యోజనలో పెట్టుబడి పెట్టడం ద్వారా బోనస్‌తో సహా రూ. 35 లక్షల వరకు పొందవచ్చు. ఈ మొత్తాన్ని పెట్టుబడిదారుడు 80 ఏళ్ల వయస్సులో అందుకుంటాడు. అంతకుముందే మరణిస్తే నామినీకి డబ్బు మొత్తం అందిస్తారు. 19 ఏళ్ల నుంచి 55 ఏళ్ల వయస్సు గల ఏ భారతీయ పౌరుడైనా ఈ పథకంలో పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో కనీసం రూ. 10,000 నుంచి గరిష్ఠంగా రూ. 10 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. మీరు మీ వీలును బట్టి ప్రతి నెలా, మూడు నెలలు, ఆరు నెలలు లేదా ఏటా ప్రీమియంను డిపాజిట్ చేయవచ్చు. ఉదాహరణకు.. ఎవరైనా 19 ఏళ్ల వయస్సులో ఈ పథకాన్ని తీసుకుంటే, అతను 55 ఏళ్ల వరకు ప్రతి నెలా దాదాపు రూ. 1,515 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.


**బోనస్ - రుణ సౌకర్యం..**
గ్రామ సురక్ష యోజనలో పెట్టుబడి పెట్టే వారు ఐదేళ్ల తర్వాత బోనస్ ప్రయోజనాన్ని కూడా పొందుతారు. దీనితో పాటు నాలుగేళ్ల తర్వాత మీరు ఈ పాలసీపై రుణం కూడా తీసుకోవచ్చు. మీరు కోరుకుంటే, పాలసీ ప్రారంభించిన మూడేళ్ల తర్వాత దీనిని నిలిపివేయవచ్చు. మీరు డిపాజిట్ చేసే ప్రతి రూ.వెయ్యి రూపాయలకు ఏడాదికిరూ.60 బోనస్ వస్తుంది.

**మీకు ఎంత మొత్తం వస్తుంది?**
మీరు రోజుకు 50 రూపాయలు మాత్రమే ఆదా చేస్తే, అంటే నెలకు దాదాపు 1,500 రూపాయలు డిపాజిట్ చేస్తే బాగుంటుంది. కాబట్టి ఈ పథకం కింద మెచ్యూరిటీ సమయంలో రూ. 35 లక్షల వరకు అందుకోవచ్చు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 88 కింద పన్ను మినహాయింపులు కూడా ఉన్నాయి మెచ్యూరిటీ పీరియడ్‌ను బట్టి డబ్బు మారుతుంది
55 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ - దాదాపు రూ. 31.60 లక్షలు
58 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ - దాదాపు రూ. 33.40 లక్షలు
60 మెచ్యూరిటీ పీరియడ్ - దాదాపు రూ. 34.60 లక్షలు
పెట్టుబడిదారుడు 80 ఏళ్లలోపు మరణిస్తే, ఈ మొత్తం మొత్తాన్ని అతని నామినీకి ఇస్తారు.

**ఈ పథకం ఎందుకు స్పెషల్?**
చిన్న మొత్తాలను పొదుపు చేయడం ద్వారా పెద్ద మొత్తంలో కావాలనుకునేవారికి ఇది మంచి పథకం. రిస్క్ లేకుండా ఉండాలంటే పోస్టాఫీసు గ్రామ సురక్ష యోజన ఉత్తమం. ఇది బోనస్, రుణం, మంచి రాబడిని అందిస్తుంది. గ్రామాల్లో నివసించే ప్రజలకు కూడా ఇది అద్భుత పథకం.

# ఆ దేశంలో ఎయిర్ పోర్ట్ లేదు, సొంత కరెన్సీ లేదు





**ప్రజలంతా కూర్చుని తిన్నా తరగనంత ధనవంతులే.. ఎక్కడ ఉందంటే..**

ప్రపంచంలోని అత్యంత ధనిక దేశాలు అనగానే వెంటనే అమెరికా, స్వీడన్, డెన్మార్క్ మొదలైన దేశాల పేర్లు తలపునకు వస్తాయి. అయితే ఈ దేశాలకంటే కూడా ఓ చిన్న దేశం అత్యధిక ధనిక దేశం.ఆ దేశం పేరు లీచ్టెన్ స్టెయిన్. ఈ విషయం చాలా మందికి తక్కువగా తెలుసు. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న దేశాలలో ఇది ఒకటి. ఈ చిన్న దేశానికి సంబంధించిన అనేక విషయాలు తెలిస్తే ఆశ్చర్యపోతాం. ఇప్పుడు ఆ దేశం గురించి ఒక పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ దేశం సంపన్న దేశం అయినప్పటికీ.. దీనికి విమానాశ్రయం లేదా దానికంటూ సొంత కరెన్సీ లేదు.. అయినా సరే దేశంలో అందరూ ధనికులే. అంతేకాదు ఆ పోస్ట్‌లో మరికొన్ని ఆశ్చర్యకరమైన వాస్తవాలను పేర్కొన్నారు. లీచ్టెన్‌స్టెయిన్‌కు విమానాశ్రయం లేదు. సొంత కరెన్సీ లేదు.. పొరుగు దేశాల కరెన్సీనే ఉపయోగిస్తారు. అయితే ఈ దేశ ప్రజలు చాలా ధనవంతులు. అందుకే ఇక్కడ నేరాలు చాలా తక్కువ. దొంగతనాలు జరగవు. మోసం చేయరు. మొత్తం దేశంలో 300 మంది పోలీసు అధికారులు మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం జైలు శిక్ష అనుభవిస్తున్న వారి సంఖ్య ఏడుగురు మాత్రమే. ఇది అత్యంత ధనిక దేశాలలో ఒకటి మాత్రమే కాదు, సురక్షితమైన దేశాలలో ఒకటి కూడా..లీచ్టెన్‌స్టెయిన్ యూరప్‌లోని ఒక చిన్న దేశం. ఇది స్విట్జర్లాండ్ , ఆస్ట్రియా మధ్య ఉంది. ఈ దేశ జనాభా దాదాపు 39,000. అంటే బెంగళూరులోని ఒక చిన్న ప్రాంతం జనాభా అంత. అయితే ఈ దేశంలో ఇప్పటి వరకూ ఉన్న కంపెనీలు 70,000 కంటే ఎక్కువ. తలసరి జీడీపీలో ఈ దేశం చాలా ఉన్నత స్థానంలో ఉంది. దీని తలసరి ఆదాయం ఒకటిన్నర లక్షల డాలర్లకు పైగా ఉంది. ఇది అమెరికా కంటే దాదాపు రెండు రెట్లు ఎక్కువ.


**లీచ్టెన్‌స్టెయిన్ ఆదాయ వనరులు ఏమిటంటే**
లీచ్టెన్‌స్టెయిన్‌కు ప్రధాన ఆదాయ వనరు ఆ దేశంలో పరిశ్రమలు, వ్యాపారాలు. ఈ దేశంలో పరిశోధనలకు, అభివృద్ధికి చాలా ప్రాధాన్యత ఇస్తారు. అందువల్ల హైటెక్ వ్యాపారాలు ఇక్కడ జరుగుతాయి. దేశ జనాభాలో సగం మంది ప్రతిరోజూ ప్రయాణిస్తునే ఉంటారు. ఫలితంగా దేశానికి చాలా ఆదాయం లభిస్తుంది. అంతేకాదు ఈ దేశంలో అద్భుతమైన విద్యా వ్యవస్థ ఉంది.. ఇది పూర్తిగా ఉచితంగా విద్యని అందిస్తారు. ధనవంతుల ఆధిపత్యం ఉన్న ఈ దేశానికి విమానాశ్రయం లేదు. ఇక్కడ ప్రజలు పొరుగు దేశాలకు వెళ్లి విమానాలు ఎక్కుతారు.

## కేవలం రూ. 40 వేలతో
# ఎలక్ట్రిక్ కారు మీ సొంతం



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల డిమాండ్ గణనీయంగా పెరిగిపోయింది. కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు పెట్రోల్, డీజిల్ వాహనాలను తగ్గించడంలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రభుత్వాలు సైతం ప్రత్యేక రాయితీలు అందిస్తున్నాయ్. దీంతో పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి ట్రెండ్ కాస్తా ఎలక్ట్రిక్, వాహనాల వైపునకు మారింది. దానికి తగ్గట్టుగానే ప్రముఖ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ ప్రత్యేకమైన ఫీచర్లతో పూర్తిస్థాయి ఈవీ వాహనాలను మార్కెట్‌లోకి విడుదల చేసింది. అందులో ఒకటి టాటా పంచ్ ఈవీ. ఈ కారు ప్రారంభ మోడల్ ఆన్-రోడ్ ధర రూ. 10.45 లక్షలు ఉండగా.. దీన్ని మీరు కేవలం రూ. 40 వేల డౌన్ పేమెంట్‌తో సొంతం చేసుకోవచ్చు. మిగతాది ప్రతీ నెలా రూ. 25 వేల వరకు ఈఎంఐ కింద కట్టుకోవచ్చు. అయితే ఈ మొత్తం వివిధ రాష్ట్రాలు, ఫైనాన్స్‌లపై ఆధారపడి ఉంటుంది. అలాగే లోన్‌కి మీ క్రెడిట్ స్కోర్ కూడా కీలకం అవుతుంది. ఇక ఈ కారు ఫీచర్ల విషయానికొస్తే.. ఇందులో 25 లిథియం అయాన్ బ్యాటరీ ప్యాక్ ఉండగా.. దీన్ని ఒకసారి ఛార్జ్ చేస్తే ఏకంగా 315 కి.మీ వరకు మైలేజ్ ఇస్తుంది. అలాగే ఈ కారు 100 కి.మీ వేగాన్ని కేవలం 9.5 సెకన్లలో అందుకుంటుంది. అలాగే గరిష్టంగా గంటకు 140 కి.మీ వేగంతో వెళ్తుంది. అలాగే ఈ కారు బ్యాటరీని చాలా సులభంగా చార్జ్ చేయవచ్చు. ఈ ఎస్‌యూవీలో 366 లీటర్ల బూట్ స్పేస్ ఉంది. అలాగే పవర్ స్టీరింగ్, యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్, డ్రైవర్ ఎయిర్ బ్యాగ్, ఆటోమెటిక్ క్లైమేట్ కంట్రోల్, పాసింజర్ ఎయిర్ బ్యాగ్ వంటి సెక్యూరిటీ ఫీచర్లు ఈ టాటా పంచ్ ఉన్నాయి. అటు ఈ కారుకు అలాయ్ వీల్స్ అమర్చారు.

# రైలు ప్రయాణికులకు అలర్ట్..



మీరు ఆగస్టులో రైలులో ప్రయాణించాలని నిర్ణయించుకుంటే, బయలుదేరే ముందు ఖచ్చితంగా ఈ సమాచారాన్ని తెలుసుకోండి. సాంకేతిక మెరుగుదలలు, ట్రాక్ మరమ్మతుల కారణంగా రైల్వేలు పలు మార్గాల్లో అనేక రైళ్లను రద్దు చేశాయి. దేశంలో ప్రతిరోజూ కోట్లాది మంది రైలులో ప్రయాణిస్తున్నారు. ప్రతి రోజు పెద్ద సంఖ్యలో రైళ్లు నడుస్తున్నాయి. అయితే ట్రాక్ మరమ్మతులు, ఇతర మరమ్మతుల కారణంగా చాలా వరకు రైళ్లు రద్దు అయ్యాయి. వచ్చే నెల నుంచి సెప్టెంబర్ వరకు అనేక రైళ్లు రద్దు అయ్యాయి. ఏయే రైళ్లు ఉన్నాయో తెలుసుకుందాం.

రైలు నంబర్ 18175/18176 హతియా - ఝార్సుగూడ -హతియా మెము ఎక్స్‌ప్రెస్ 18 ఆగస్టు 2025 నుండి 10 సెప్టెంబర్ 2025 వరకు రద్దు.రైలు నంబర్ 17007 చర్లపల్లి %- దర్భంగా ఎక్స్‌ప్రెస్ (వయా - రాంచీ) 26 ఆగస్టు 2025, 9 సెప్టెంబర్ 2025 తేదీలలో రద్దు.రైలు నంబర్ 17008 దర్భంగా - చర్లపల్లి ఎక్స్‌ప్రెస్ (వయా - రాంచీ) 29 ఆగస్టు, 12 సెప్టెంబర్ 2025 తేదీలలో రద్దు.రైలు నంబర్ 18523 విశాఖపట్నం -బనారస్ ఎక్స్‌ప్రెస్ (వయా - రాంచీ) 27 ఆగస్టు , 31 ఆగస్టు, సెప్టెంబర్ 7,10 తేదీల్లో రద్దు.రైలు నంబర్ 18524 బనారస్ - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ (వయా - రాంచీ) .

# సబ్బండ వర్గాల సంక్షేమమే మా లక్ష్యం

### పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
### రామచంద్రపురం ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ ప్రారంభం





**జిన్నారం, జూలై 28 (నినాదం):** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని సబ్బండ వర్గాల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఒక కోటి 30 లక్షల రూపాయలు నిధులతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను సోమవారం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అందించిన నిధులతో పాటు 45 లక్షల రూపాయల సొంత నిధులను హాల్ నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే సమానత్వం సిద్ధిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అర్హులందరికీ ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సహకారంతోపాటు నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో ప్రతి గ్రామాన్ని, పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ పుష్పా నగేష్, పరమేష్ యాదవ్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## బాలాజీ రాధాకృష్ణ దేవాలయం భూముల లీజు అగ్రిమెంటును రద్దు చేయాలి



**అల్వాల్, జూలై 28 (నినాదం) :** బాలాజీ రాధాకృష్ణ దేవాలయ భూముల లీజు అగ్రిమెంట్ రద్దు చేయాలని గతకొన్ని రోజులుగా మచ్చ బొల్లారం ప్రజల కోరిక మేరకు ఎండోమెంట్ అధికారులను కలవడం జరిగిందని మచ్చ బొల్లారం బి ఆర్ ఎస్ నాయకులు డోలి రమేష్ తెలిపారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహాయ సహకారంతో ఎండోమెంట్ కమిషనర్ ఎండోమెంట్ మినిస్టర్ కలిశామని సానుకూలంగా స్పందించి రద్దు చేసే ప్రయత్నం చేస్తానని అన్నారు. ఇప్పటివరకు ఉన్న ప్రశాంతత వాతావరణం కలుషితమవుతుందని ఎలాగైనా రద్దుచేసి మచ్చ బొల్లారం మార్కెట్ ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదని టిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డోలి రమేష్, సురేందర్ రెడ్డి, డప్పు రాజు, శోభన్ బాబు, నల్ల సురేష్, రేవంత్ రెడ్డి, భాస్కర్ గౌడ్, శంకర్ రెడ్డి, కాంతి దాస్, తుల్జా దేవి, లక్ష్మి, ప్రభావతి, మొదలగు వారు పాల్గొన్నారు.

## హుస్సేన్‌పూర్ గ్రామపంచాయతీని సందర్శించిన ఎన్ఎల్ ఎంటీం



**కొడంగల్, జులై 28 (నినాదం):** కొడంగల్ మండలం లోని హుస్సేన్ పూర్ గ్రామాన్ని నేషనల్ లెవల్ మానిటరింగ్ టీం సభ్యులు సోమవారం సందర్శించారు. గ్రామంలోని పంచాయతీ భవనం, సీసీ రోడ్లు, నర్సరీ, క్రీడా ప్రాంగణం, పశువుల షెడ్డు, వంటి నిర్మాణాలను పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి, గ్రామ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎన్ ఎల్ ఎం టీం సభ్యులు జోసెఫ్, వినోద్, ఎంపీడీవో ఉషశ్రీ, ఎంపీఓ జైపాల్ రెడ్డి, ఏఈ రవికిరణ్ రెడ్డి, ఏపిఓ రాములు,ఈసి సైదులు, పరిగి ఏపిఓ ఉష,ఏపిఎం వెంకన్న,పంచాయతీ కార్యదర్శి కొండన్న, టిఏ వెంకట్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నూతన రేషన్‌కార్డుల పంపిణీ





### జిల్లా అధికారులు, రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జిఎంఆర్
### ఉచిత రేషన్ బియ్యాన్ని దుర్వినియోగం చేయొద్దు ప్రజలకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన

**జిన్నారం జూలై 28 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పటాన్ చెరు నియోజకవర్గంలో ఈనెల 29వ తేదీన పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ అంశంపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వరూప, ఆయా మండలాల తహసిల్దారులు, రేషన్ డీలర్ల ప్రతినిధులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్ పూర్, పటాన్ చెరు, రామచంద్రపురం రెవెన్యూ మండలాల పరిధిలో నూతన రేషన్ కార్డుల కోసం 9414 దరఖాస్తులు రాగా అర్హులైన 2096 దరఖాస్తులు ఆమోదించినట్లు తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గం వ్యాప్తంగా 74,214 రేషన్ కార్డులు వినియోగంలో ఉన్నాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. అర్హులైన ప్రతి ఒక్కరూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను ఆదేశించారు. నూతన రేషన్ కార్డులు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు సమావేశానికి హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారులందరూ హాజరయ్యేలా ఆయా మండలాల తహసిల్దార్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, ఆయా మండలాల తహసిల్దార్లు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నర్ల సురేష్‌కు ఎమ్మెల్యే అభినందనలు



**అల్వాల్, జూలై 28 (నినాదం):** సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ పొందిన సురేష్ సేవాసమితి వ్యవస్థాపకుడు నర్ల సురేష్ ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభినందించారు. తమిళనాడులోని హొసూర్ నగరంలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ రియల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ రావడం అభినందనీయమని గత 25 సంవత్సరాలుగా సామాజిక ఆధ్యాత్మిక రాజకీయంగా వివిధ రకాల సేవలను అందజేస్తున్నాడని ముఖ్యంగా పేదల అభ్యున్నతికి తోడ్పడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తుంటాడని ప్రశంసించారు. నార్ల సురేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు అరుంధతి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న ఉచిత సేవలు మమ్మల్ని ఎంతో ఆకర్షితుల్ని చేశాయని అన్నని పూర్తిగా తీసుకొని మా వంతు కృషిగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బొబ్బిలి మధుసూదన్ రెడ్డి శంకర్ రెడ్డి జావిద్ విజయ్ అరుణ్ ధనరాజ్ అధిక సంఖ్యలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా ..

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జులై 28 (నినాదం):** రూ.ఒక కోటి పదిహేను లక్షల (రూ.1.15 కోట్లు) వ్యయంతో మారుతి నగర్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మౌలాలి డివిజన్లో రూ. ఒక కోటి పదిహేను లక్షల (రూ.1.15 కోట్లు) వ్యయంతో మారుతి నగర్ ఎస్ ఎల్ వి బేకరి నుండి భరత్ నగర్ జంక్షన్ వరకు సి . సి.రోడ్ అభివృద్ధి పనులకు స్థానిక కాలనీల వాసులు, నాయకులతో కలిసి ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. మారుతీ నగర్ మెయిన్ రోడ్డు గుండా ఆర్టీసీ బస్సు వెళ్లాలన్నా, ఇతర వాహనాలపై వెళ్లాలన్నా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేది ఈ రోడ్డును వెయ్యాలని జిహెచ్ఎంసి ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి మంజూరు చేయించి త్వరలోనే రోడ్లు వేసి ప్రజలకు అందుబాటులోకి తీస్తామని ఎమ్మెల్యే తెలిపారు. భారత్ నగర్ లోని శ్రీ మహంకాళి, నల్ల పోచమ్మ దేవాలయం లో బోనాల పండుగ జాతర రంగము సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మల్కాజ్గిరి సర్కిల్ జిహెచ్ఎంసి ఏ .ఈ మధురిమ, బిఆర్ఎస్ నాయకులు అమీనుద్దీన్, జే ఏ సి వెంకన్న , మురుగేష్, మేకల రాము యాదవ్, భాగ్యానంద్ సత్యనారాయణ ఉస్మాన్, వంశీ ముదిరాజ్, ఆదినారాయణ,మహేష్, నవాబ్, మారుతి ప్రసాద్ , హబీబ్, నర్సింగరావు, స్వామి, హరీష్ రెడ్డి,స్థానిక కాలనీవాసులు మోహన్ రావు రవీంద్ర బాబు కిరణ్ కుమార్ వెంకటేశ్వరరావు అచ్యుత రామయ్య రమణయ్య, శ్రీనివాస్ విక్రం రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు నాగేష్, మహేష్, మహిళలు ఉష, అనురాధ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్

### జేయంసి ఈస్ట్ అధ్యక్షులు జోగారావు
### జేఎంసి బిజెపి ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతిపత్రం అందజేత



**జవహర్‌నగర్, జులై 28 (నినాదం):** పేదల సంక్షేమమే మిన్న అని పదేపదే చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం పేదల ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తుందని పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతుంటే కనీస సౌకర్యాలు కల్పించలేక తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి ఈస్ట్ అధ్యక్షుడు కర్లపూడి జోగారావు ఆరోపించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో ప్రారంభమై సిద్ధంగా ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (పల్లె దావఖాన) నిర్మించి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ప్రారంభానికి నోచుకోకపోవడం శోచనీయమని, నిర్మించి ఉన్న పల్లె దావఖాలను ప్రజల ప్రయోజనం కోసం ప్రారంభించాలని కోరుతూ జవహర్ నగర్ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్లో వైద్య సేవలు అందించడానికి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అట్టహాసంగా పల్లె దావకాను నిర్మించడం జరిగిందని కానీ ఇప్పటివరకు ప్రారంభోత్సవానికి నోచుకోలేదని, పేద ప్రజలు ఎక్కువగా నివసించే కార్పొరేషన్ లో చిన్న పిల్లలు, స్త్రీలకు జబ్బు చేస్తే వైద్యానికి చాలా దూరం వెళ్ళవలసి వస్తుందని రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబాలు వైద్యానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే నిర్మించిన హాస్పిటల్ ను ప్రారంభోత్సవం చేయాల్సిందిగా ప్రజావాణిలో ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బిజెపి ఈస్ట్ ఇంచార్జ్ శోభా రెడ్డి, వెస్ట్ అధ్యక్షులు కమలాకర్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, మహిపాల్ రెడ్డి, డాక్టర్ యాదగిరి, రాము నాయక్, శ్రీధర్, పండల మహేశ్వరి గౌడ్, లలితా, శ్యామల, వంశీ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందూ దేవాలయ భూములను.. కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే



**అల్వాల్, జూలై 28 (నినాదం):** అల్వాల్ సర్కిల్ భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి కృష్ణవేణి కి కలిసి మచ్చ బొల్లారం డివిజన్ లోబాలాజీ రాధాకృష్ణ మఠం సర్వేనెంబర్ 91 లో ఉన్న ఒక ఎకరం 10 గుంటల భూమి ని ప్రైవేటు చారిటబుల్ ట్రస్ట్ కు లీజును రద్దు కొరకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అల్వాల్ సర్కిల్ బిజెపి నాయకులు మాట్లాడుతూ అల్వాల్ సర్కిల్లోని మచ్చ బొల్లారం డివిజన్లో ఉన్న అతి పురాతనమైన శ్రీ బాలాజీ రాధాకృష్ణ మఠం ఆధీనంలో ఉన్న సర్వేనెంబర్ 91 లో ఉన్న 1 ఎకరం 10 గుంటల భూమిని ప్రైవేటు చారిటబుల్ ట్రస్ట్ కు 11 సంవత్సరాలు నామమాత్రపు నెలవారి అద్దెతో దేవాలయ ఆధీనంలో ఉన్న భూమిని ప్రైవేటు వ్యక్తుల స్వాధీనంలోకి పోతుందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం హిందూ దేవాలయాలను దేవాలయాల ఆస్తులపైన అన్యాక్రాంతం చేస్తున్నారని తెలిపారు. శ్రీ బాలాజీ రాధాకృష్ణ మఠంలో ఆధీనంలో ఉన్న ఒకేకరం 10 గుంటల భూమిలో నూతనంగా కళ్యాణమండపం నేర్పించి స్థానిక ప్రజలకు భక్తులకు అందుబాటులో తేవాలని సూచించారు. హిందూ భక్తులు ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ ప్రైవేటు వ్యక్తులకు లీజును కొనసాగిస్తే దేవాలయ భూములపైన భారతీయ జనతా పార్టీ ప్రజా పోరాటం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ భారతీయ జనతా పార్టీ మాజీ కౌన్సిలర్ నిమ్మ కి కృష్ణారెడ్డి , మచ్చ బొల్లారం అధ్యక్షుడు అజయ్ రెడ్డి, అల్వాల్ డివిజన్ అధ్యక్షుడు కార్తీక్ గౌడ్, వెంకటాపురం డివిజన్ నాయకులు ఆంటోనీ రవి కిరణ్, శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు మాచర్ల శ్రీనివాస్, సంజయ్ కుమార్, తూప్రాన్ లక్ష్మణ్, రాజిరెడ్డి, మహేంద్ర పాల్ సింగ్, అనిల్, సునీల్, కార్తీక్ రెడ్డి, భరత్, రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

### లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూలై 28 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అర్హులైన నిరుపేదలకు ముఖ్యమంత సహాయనిధి నుండి మంజూరైన సీఎంఆర్ చెక్కులను అందజేశారు. జి.నర్సయ్య, జరిపేటి బ్రమేశ్వర్, వీర్ల సువర్ణ,జాలిం పవన్,యండి బషీరుద్దీన్,నక్క సురేష్ బాబు,కరల కాంత, నగల నాగమణి, జయలక్ష్మి, సంపంగి బాలమణి, టేకులపల్లి అశోక్ గౌడ్ లు అనారోగ్యాలతో ఆసుపత్రుల్లో చేరి వైద్యం పొందారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స కోసం చెల్లించిన బిల్లులను చెల్లించుటకు కావడంతో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి పథకము ద్వారా ఆర్థిక సహాయం పొందుటకు దరఖాస్తు చేసుకున్నారు. కూన శ్రీశైలం గౌడ్ నిరుపేదల దరఖాస్తులను ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా కావాల్సిన ఆర్థిక సహాయము అందరికీ కలిసి 5 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించి సోమవారం వారి కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు వరంగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ



**అల్వాల్, జులై 28 (నినాదం) :** అల్వాల్ యూత్ అసోసియేషన్ పేరిట ఉన్న భూమిని కాంపౌండ్ వాల్ నిర్మించటకు అనుమతివ్వాలని ప్రజావాణిలో యూత్ అసోసియేషన్ వారు అనుమతి ఇవ్వాలని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని అభ్యర్థించారు. అప్పటి మినిస్టర్ పి.జనార్ధన్ రెడ్డి, రెవెన్యూ అధికారులు పరిశీలించిన తర్వాతనే 1982లో యూత్ అసోసియేషన్‌కు భూమి కేటాయించారు. అట్టి భూమిని ప్రజా వినియోగానికి ఉపయోగపడే విధంగా కాంపౌండ్ వాల్ నిర్మించుటకు అనుమతి ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.అశోక్ కుమార్, సిబి సూర్య ప్రకాష్, మాధవ్ ,సిబి రవి ,లక్ష్మణ్, సురేష్, రవి, శివకుమార్, పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులను నిరంతరం తనిఖీ చేయాలి

### సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లో జరిగిన మోసాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి
### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్, జులై 28 (నినాదం):** ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలను మోసం చేస్తు కోట్లు గడిస్తున్నారని విషయం సంబంధిత ప్రభుత్వ అధికారులకు తెలిసినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ప్రభుత్వ వైద్య ఉన్నతాధికారుల తీరును తప్పు పట్టారు. ప్రైవేట్ ఆస్పత్రుల అరాచకాలను అరికట్టడంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు లాలూచి పడటం వల్ల నేడు హైదరాబాద్ సృష్టి ఫర్టిలైటీ సెంటర్లో జరిగిన మోసమును గుర్తు చేశారు. ఇప్పటికైన ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు నిరంతరం నిఘా పెడుతూ నిత్యం తనిఖీ చేయాలని సిపిఐ కార్యదర్శి పేర్కొన్నారు. ఈ సందర్భంగా షాపూర్ నగర్ సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకులు ఐవిఎఫ్, టెస్ట్ ట్యూబ్ పేరుతో పిల్లలు కలగని తల్లిదండ్రులకు పిల్లలు కలిగేలా చేస్తామని అమాయక దంపతులను మోసం చేసి వారి వద్ద నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి వేరే వారి డీఎన్ఏ తో సరోగసి ద్వారా పిల్లలను పుట్టించడం జరిగిందని ప్రైవేట్ ఆస్పత్రుల తీరును తప్పుపట్టారు. దంపతుల అవసరాలను ఆసరా చేసుకుని ఒక్కో దంపతుల నుండి సుమారు 30 లక్షల రూపాయలు వసూలు చేసి బాబు పుట్టాక ఆ బాబు యొక్క డిఎన్ఏ ఆ దంపతుల డిఎన్ఏ కాదని తెలిసి ఆ దంపతులు మోసపోయామని గ్రహించారు. అప్పటివరకు ఆసుపత్రి నిర్వాహకులు విషయాన్ని చెప్పక పోవడం,గతంలో కూడా ఇలాగే చేసినా తుతూ మంత్రం చర్యలు వల్ల ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసాలకు పాల్పడుతున్న ఆసుపత్రులను సీజ్ చెయ్యడమే కాకుండా మోసపూరిత వైద్యం చేస్తున్న వైద్యుల డాక్టర్ చదివిన పట్టాలను రద్దు చేసి మరోసారి ప్రాక్టిస్ చెయ్యకుండా కఠిన చర్యలు తీసుకుంటేనే ఇటువంటి మోసాలకు తావు లేకుండా పోతుందని సూచించారు. మోసము బయటపడిన సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రిలోనే కాకుండా అనేక ఆసుపత్రిలో ఇలాంటి మోసాలు జరుగుతున్నాయో నిఘా ఏర్పాటు చేసి అటువంటి ఆసుపత్రులు వైద్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ నేతలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, మండల కార్యదర్శులు కే స్వామి, పి శ్రీనివాస్, ఏఐటీయూసీ కార్యదర్శి వి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నరసింహారెడ్డి,ఆశీ యాదయ్య లు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ ఐకాన్ అవార్డు గ్రహీతకు సన్మానం




**కాప్రా, జూలై 28 (నినాదం) :** అసరా సర్కిల్ కమిటీ కాప్రా సర్కిల్ వన్ జిహెచ్ఎంసి హైదరాబాద్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఈసీ నగర్ చర్లపల్లి సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో 23 వ తేదీన సర్వ సభ్య సమావేశం నిర్వహించగా అందుకు ప్రెసిడెంట్ వరప్రసాద్ స్వాగతం పలుకగా వైస్ ప్రెసిడెంట్ సీనియర్ సిటిజన్స్ సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, జిహెచ్ఎంసి సెంట్రల్ కమిటీ సభ్యులు హాజరై తెలంగాణ స్పోర్ట్స్ ఐకాన్ అవార్డు గ్రహీత అయినటువంటి ఎస్ఎస్ వి ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా వాలీబాల్ ఆటలు ఎన్నో టోర్నమెంట్స్ నిర్వహించి కోచ్గా, రిఫరల్ గా, మేనేజర్ గా వ్యవహరించిన ఎస్ ఎస్ వి ప్రసాద్ ను పేరు ప్రఖ్యాతలు పొందాలని ప్రశంసించారు. వారు మాట్లాడుతూ మీ అందరి సమక్షంలో ఈ సత్కారం నాకెంతో గొప్పగా జరగడం సంతోషం కల్పించిందని అన్నారు. అందరికీ పేరుపేరునా సీనియర్ సిటిజన్ సభ్యులకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## టాటా బిల్డింగ్ ఇండియా ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



**జమ్మికుంట, జూలై 29 (నినాదం):** భారతీయ ప్రతిష్టాత్మక దిగ్గజ సంస్థ టాటా వారి టాటా బిల్డింగ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింగపూర్ మం. హుజురాబాద్ నందు సోమవారం విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలో జూనియర్స్, సీనియర్స్ విభాగంలో 6 గురు విద్యార్థులను ఎంపిక చేశారు. సీనియర్స్ విభాగంలోమొదటి స్థానం గుండవేని తిరుమల,రెండవ,సర్వర తేజస్విని, మూడవ,మిడిదొడ్డి శ్రీవల్లి,జూనియర్స్ విభాగంలోమొదటి స్థానం జోగోని పూజిత,రెండవ,తిప్పారపు శ్రద్ధ తాయి,మూడవ,ఒల్లాల సాయి తేజ గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ చేతుల మీదుగా మెడల్స్, మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, టిబి ఐ ఆర్గనైజర్ అంజలి , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎరువులు, యూరియా కొరత లేదు..

**ఫిర్యాదులపై టోల్ ఫ్రీ నెం.1077లకు కాల్ చేయాలి**

**ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్..**



**ఖమ్మం, జూన్28(నినాదం):** జిల్లాలో కావాల్సినంత ఎరువులు అందుబాటులో ఉన్నట్లు, ఎక్కడా ఎరువుల కొరత లేదని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు.సింగరేణి మండలం, కారేపల్లి లోని విశాల సహకార పరపతి సంఘం ఫెర్టిలైజర్ సేల్ పాయింట్ కేంద్రంను జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు యూరియా ఇస్తున్నారో పరిశీలించి వారి భూమి వివరములను లెక్క చూశారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం, అధికారులు రైతుల పక్షంగా పనిచేస్తాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం పంట వేసిన రైతులకి పంట కు అవసరమైన యూరియా మాత్రమే సరఫరా చేయవలెనని అధికారులను ఆదేశించారు. ఎవరికైనా ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు పంపిణీ చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఆగస్టు నెలకు సరిపడా ఎరువులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, యూరియాకు ఎటువంటి కొరత లేదని, రైతులు అనవసర ఆందోళన చెందవద్దని తెలిపారు. ఆగస్టులో కూడా మనకి యూరియా సరఫరా ఉంటుందని, కాబట్టి రైతులు కావాలసిన దానికంటే ఎక్కువగా యూరియాని ప్రస్తుతం కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాకి కావల్సిన యూరియాను డిప్యూటీ సీఎం, మంత్రులు, అధికార యంత్రాంగం, ఎప్పటికప్పుడు రాష్ట్ర స్థాయిలో మాట్లాడి సరఫరా చేయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఎరువుల లభ్యత ప్రతిరోజు ట్రాక్ చేస్తున్నామని, ప్రస్తుతం 3 వేల మెట్రిక్ టన్నుల పైగా యూరియా అందుబాటులో ఉందని, మరో 2500 మెట్రిక్ టన్నుల యూరియా రెండు రోజుల్లో జిల్లాకు చేరుకుంటుందని, ఆగస్టు వరకు అవసరాలకు యూరియా సరిపోతుందని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు నెల అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అదనపు యూరియా అలాట్మెంట్ చేయాలని ప్రభుత్వం ను కోరామని తెలిపారు. ప్రతి సేల్ ఆన్ లైన్ ద్వారా జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద పటిష్టమైన బందోబస్తు, ఎరువులు ప్రక్కదోవ కాకుండా గట్టిగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని వివరించారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత ఉన్నట్లు గమనిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. కలెక్టరేట్ లో రైతుల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నెం. 1077 కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి తహసీల్దార్ రమేష్, యంపిడివో రాజేందర్, వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ పరిధిలో పనులను వెంటనే చెల్లించాలి

**మున్సిపల్ కమిషనర్ జై శ్రీనివాస్**



**మిర్యాలగూడ జూలై 28 ( నినాదం):** మిర్యా లగూడ మున్సి పల్ పరిధిలో పెం డింగ్ ఉన్న పనులు పూర్తి చేస్తున్నానని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక మునిసిపల్ కార్యాలయ ఆయన ఛాంబర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టానని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలో ఇప్పటివరకు 11 కోట్ల రూపాయలు నీటిపన్ను బకాయిలు ఉన్నాయని తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు నెల రోజులలో రోజు 70,000 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నామని, ఇప్పటివరకు 7లక్షల రూపాయలు వసూలు చేశామని ఆయన తెలిపారు. ఆస్తిపన్ను వసూలుకు బృందాలు ఏర్పాటు చేసి వసూలు ముమ్మరం చేశానని, రూ5లక్షలు వసూలు చేశామని తెలిపారు. ఆస్తి పన్ను సంవత్సరానికి 9 కోట్ల రూపాయలు ఉండగా పన్ను సవరణ చేపట్టామని, నూతన భవనాలకు అంచనా పన్ను విధిస్తున్నామని దీంతో ఆస్తి పన్ను ద్వారా 16 కోట్ల రూపాయలు వసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని ఆయన తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలో 48 చోట్ల చేసిన లే అవుట్ల ద్వారా మున్సిపాలిటీకి వచ్చిన 10 శాతం భూమి ఆక్రమణకు గురికా కుండా భూమి చుట్టూ ఫెన్సింగ్ చేస్తున్నామని ఆయన తెలిపారు. రక్షిత మంచి నీటి సరఫరా పారిశుధ్యం మెరుగు పరచే చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు.

# ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం.. మొక్కలు నాటిన విద్యార్థులు



**నేరేడుచర్ల జూలై 28(నినాదం):** ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల మండలం లోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ...ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,ప్రపంచవ్యాప్తంగా పట్టణీకరణలో భాగంగా అడవుల నరికివేతతో ప్రకృతి సమతుల్యత దెబ్బతిని పర్యావరణానికి చేటుఏర్పడి చివరికి మానవాళిమనుగడ ప్రశ్నార్థకంలో పడనుందని ఇట్టిపరిస్థితిని అధిగమించుటకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను పరిరక్షించాలని విద్యార్థుల్లో ప్రకృతి,పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచేందుకు మరియు ఆహ్లాదకర వాతావరణం విద్యార్థుల్లో మెరుగైన ఆలోచనలకు దోహదపడుతుందని పాఠశాలలోమొక్కలు విరివిగానాటుతూ సంరక్షిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**నేరేడుచర్ల జూలై 28(నినాదం)** :పట్టణ ప్రజలు తమ తమ ఇంటి పరిసరాలను వర్షాకాలం కావున పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు.మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 57వ రోజు సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు వెంకట్రామ సినిమా థియేటర్ ఏరియా నందు డెంగ్యూ,మలేరియా పై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే నీ డ్రై డేగా పాటించవలసిందిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు.మురుగు కాలువలు పూడికలు తీసి దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రే చేయించారు.12వ వార్డు నందు నల్లా కలెక్షన్ ఆన్ లైన్ కానీ ఇండ్లను గుర్తించుటకు ట్రేడ్ లైసెన్స్ ఆన్ లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు.5,14వ వార్డుల నందు వనమోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటించారు.మరియు నిరుపేద మహిళను గుర్తించి సంభావన సంఘాలు వీది వ్యాపారులు సిఐజి గ్రూపులో ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్పిలు సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో కార్యాలయ అధికారులు,వార్డు ధికారులు,కార్యాలయ సిబ్బంది,మెప్మా అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన శ్రీ చైతన్య టెక్నో విద్యార్థులు



**నేరేడుచర్ల జూలై 28(నినాదం):** నేరేడుచర్లలో పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వీధిలో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులచే మొక్కలు నాటించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ...విద్యార్థుల్లో సమాజం పట్ల తమ బాధ్యతను తెలియజేశారు.విద్యార్థుల్లో సమాజం పట్ల తమ కర్తవ్యాన్ని తెలియజేస్తూ ఇంకా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూనే ఉంటామని తెలిపారు.కార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీధర్ శ్రీవిద్య,ఏజీఎం సుజిత,విజయకృష్ణ, ఇన్చార్జ్ రమ్య, ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్ర పటానికి నాయకుల పాలాభిషేకం



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి29,(నినాదం):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని నియోజక వర్గాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. హబ్సిగూడ డివిజన్‌కు మరో సారి భారీగా నిధులు మంజూరు కావడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. నాడు మల్కాజిగి ఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంత సమస్యలు తెలిసిన వ్యక్తిగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఉప్పల్ లో ని హబ్సిగూడ ప్రాంత అభివృద్ధికి రూ.12.61 కోట్ల నిధులను మరోసారి కేటాయించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి రామంతపూర్ చెరువు వరకు నిర్మించే ఎస్ ఎన్ డి పి వర్క్ పనులు ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్ హబ్సిగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు. హబ్సిగూడ డివిజన్ లో ప్రజలకి స్వీట్లు పంచి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కందిఆగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్, వెలిగుట్ట టెంపుల్ డైరెక్టర్ ప్యాట మురళి ముదిరాజ్, రామాలయం టెంపుల్ చైర్మన్ బాబు, సొలొమాన్ బాబు, అభయాంజనేయ స్వామి టెంపుల్ డైరెక్టర్ రఘు పటేల్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఆకుల సురేష్, రాజు గారు, జావీద్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డివిజన్ అఖిల్, సాయి, సుమిత్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



**వనపర్తి ప్రతినిధి, జులై 28 (నినాదం):** వనపర్తి పట్టణంలోని పాత గంజి లో ఫర్టిలైజర్ దుకాణాల్లో సోమవారం తహసిల్దార్ రమేష్ రెడ్డి, వ్యవసాయ అధికారి కురుమయ్య, పట్టణ రెండవ ఎస్ఐ శశి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్, కిసాన్ మిత్రా సెంటర్,రైతు సేవ ట్రేడర్స్, మన గ్రోమోర్ సెంటర్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ లో ఫర్టిలైజర్ స్టాక్ రిపోర్టు, కొనుగోలు పత్రాలు, స్టాక్ బ్యాలెన్స్ తనిఖీలు చేశారు. స్టాక్ వివరాలు స్టాక్ బోర్డుపై డిస్ప్లే చేయాలని, ఎమ్మార్పీ రేటుకే విక్రయించాలని, రైతులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని డీలర్లకు సూచించారు. ఎరువుల సరఫరాలో అవకతవకలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు

# బేటీ బచావో బేటీ పడావో అవగాహనా కార్యక్రమం





**హుజూర్ నగర్ జూలై 28 ( నినాదం ):** గరిడేపల్లి మం డల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠ శాల నందు ఎస్ఓ శైలజ అధ్యక్షతన మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వ ర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై అవగా హనా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడావో పథకం ఇది బాలికల సంక్షేమం కోసం, వారి చదువుల కోసం భారత ప్రభుత్వం 2015 లో ఏర్పాటు చేసిన పథకం అని అన్నారు అదేవిదంగా సోషల్ మీడియా పట్ల అవగాహన కల్పించారు. బాలికల కు చదువు యొక్క విశిష్టత, జీవితంలో ఎన్ని సమస్యలు వచ్చిన ధైర్యంగా ఎదుర్కొని నిలబడాలని అన్నారు, గురువులను తల్లితండ్రులను గౌరవించా లని, రుతుక్రమ పరిశుభ్రత నిర్వహణ గురించి వివరంగా తెలియచే యడం జరిగింది.కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కుక్కడపు వినోద్ ఏంటిఎస్ భవ్యశ్రీ , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం జనరల్ సెక్రెటరీగా అజయ్



**మహేశ్వరం, జులై 28 ( నినాదం న్యూస్) :** మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ రెడ్డిగల్ల అజయ్, తుక్కుగూడ మున్సిపాలిటీ ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ గా కోదాసు అభిషేక్, మహేశ్వరం అధ్యక్షులు నడికూడ శివ, హెరాల్డ్ రాజ్ లకు మహేశ్వరం ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వివిధ పదవులకు ఉత్తర్వులు జారీ చేస్తూ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ కృషి బలోపేతం చేసి పార్టీని పటిష్టంగా చేయాలని ప్రజల సేవలో ముందుండాలని ఆయన అన్నారు. అనంతరం పెద్దలు కార్యకర్తలు సీనియర్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేశ్వరం మార్కెట్ కమిటీ సభ్యులు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**కొడంగల్, జులై, 28 (నినాదం):** వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సోమవారం బొంరాస్ పేట్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ పద్మావతి తో మాట్లాడుతూ కార్యాలయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. భూభారతి రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లో ఉంచరాదని, ప్రజలకు అందుబాటులో ఉండాలని,సిబ్బంది సమయ పాలన పాటించాలని,ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తుకు వెంటనే పరిష్కారించేలా కృషి చేయాలని సూచనలు చేశారు.

### మహిళలు స్వయం ఉపాధితో

# ఆర్థికంగా ఎదగాలి

## పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చడం ఇదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా కార్యక్రమంలో భాగంగా మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 9 మంది క్రిస్టియన్ మైనారిటీ మహిళ సోదరీమణులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి 9 మంది లబ్దిదారులకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళ ల జీవితా లలో వెలుగులు నింపిన రోజు అని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. మహిళలు తమ స్వంత కాళ్ళపై నిలబడి కుటుంబ పోషణకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని, గొప్ప మనసున్న నేత అని, మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది ఒక తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ప్రతి ఇంట్లో ఆడబిడ్డ పెండ్లికి భరోసా కల్పిస్తున్నారని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ కుట్టు మిషన్లు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నజియా బేగం, నాయకులు సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా, శివ ముదిరాజు, నరేష్, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఎన్నికల్లో గెలుపొందిన కమిటీ సభ్యులకు సన్మానం



**జమ్మికుంట, జూలై 29 (నినాదం):** ఇటీవల జరిగిన ఎల్ఐసి ఏజెంట్ల లిపియా హుజురాబాద్ డివిజన్ ఎన్నికలు జరిగాయి. హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులుగా ముఖిరాల సంపత్ రావు ప్రధాన కార్యదర్శిగా మునిగాల సమ్మారావ్ కోశాధికారిగా గంట సంపత్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు ఆలయ అర్చకులు శేషం రామాచార్యులు వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు అనంతరం ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, ఎక్కటి సంజీవ రెడ్డిలు డివిజన్ అధ్యక్షులు సంపత్ రావు, సమారావ్, సంపత్, లను శ్రీ సీతారామచంద్రస్వామి చిత్రపటాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ లీఆపి ఎల్ఐసి హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులుగా మూడోసారి ఎన్నికైన ముగిరాల సంపత్ రావు, తోపాటు ప్రధాన కార్యదర్శి ,కోశాధికారిగా, ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ లియాపీ ఎల్ఐసి ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా పనిచేయాలని ప్రతి ఏజెంట్ పాలసీలను పెంచాలని ఏజెంట్ ఎకనా మికల్స్ సోర్స్ పెంచుకోవాల న్నారు బ్రాంచ్ లో 630 ఏజెంట్లు మూడోసారిగా ఎన్నుకున్నం దుకు కృతజ్ఞతలు అని ఎల్ఐసి లిపియా ఏజెంట్ల సమస్యలను సమరస్యంగా మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అందరి సలహా సూచనల తీసుకొని ముందుకెళ్లి ఎల్ఐసి నిలబెడతామన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ 50 పాలసీలు చేసి బ్రాంచ్‌ను ముందుకు తీసుకెళ్లాలని అధ్యక్షుడు ముఖిరాల సంపత్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్స్ ఎక్కటి సంజీవరెడ్డి, ఆలయ ధర్మకర్త సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి ,రాకేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి ఉన్న మంత్రి విద్యాశాఖకు ఎందుకు లేదు?

**ఫీజు బకాయిల విడుదల పై ఎందుకు అంత నిర్లక్ష్యం..**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు**



**జమ్మికుంట, జులై 29 (నినాదం):** తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 18 నెలల పాలనలో హానికర మద్యానికి మం త్రిని కేటాయించి భవిష్యత్తు విద్యార్థుల చదువులకు ప్రత్యేక మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని,విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదని, ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ, గురుకులాలను ఎత్తివేసే కుట్ర చేస్తున్నారని వెంటనే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణుడిమాండ్ చేశారు. సోమవారం జమ్మికుంట లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయడంలో హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకుండా వారి చదువులకు నిధులు లేవు కానీ హెలికాప్టర్ లల్లో మంత్రులు దుబారాగా తిరగడానికి నిధులు వస్తున్నాయని, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ లు జరిగి విద్యార్థులు అనారోగ్య బారిన పడుతున్న వారిని పట్టించుకోవడం లేదని,ఫుడ్ పాయిజన్ సమస్యకు పరిష్కారం చూపడం లేదని, రాష్ట్రంలో విద్యా రంగానికి ప్రత్యేక మంత్రి లేకపోవడం ద్వారానే సమస్యలు పేర్కొన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకొని ఎవరిని కలవకుండా సమస్యలు పరిష్కరించడం లేదని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలల్లో ఫీజుల దోపిడీ అరికట్టడంలో, విద్యా హక్కు చట్టం అమలు చేయడంలో, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఆర్టీసీ బస్సు పాస్ చార్జీలు పెంచి విద్యార్థులపై భారం మోపారని విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలనిఎన్నికల హామీల్లో విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్ టాప్ లు ఇస్తామని చెప్పారని మరి నేటి ఎందుకు ఇవ్వడం లేదని, ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వం వారం రోజుల్లో ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే ప్రభుత్వం పై మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని విష్ణు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అభిలాష్, నవీన్, కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి

**సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు పూర్తి అవగాహన కల్పించాలి.**

**వర్షాకాలం దృష్ట్యా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి..**

**సింగరేణి మండలం కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**



**ఖమ్మం,జూలై 28(నినాదం):** ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం వైద్యులపై ఉందని, ప్రభు త్వ వైద్య కేంద్రాలలో సిబ్బంది బాధ్యతగా వ్యవహ రించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నా రు. సోమవారం సింగరేణి మండలం కారేపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మి కంగా తనిఖీ చేసి, ఓ.పి. సేవలు, ఐ.పి. సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, ఐపీ రికార్డ్స్, మెడి కల్ ఫార్మసి, ఫీవర్ రిజిస్టర్లను పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశిం చారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లను అడిగి తెలుసుకు న్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు ప్రతిరోజు ప్రజలకు అందు బాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలు సుకున్నారు. రోగులకు వైద్యం పై సమ గ్రంగా వివరాలు తెలిపి మందులు వాడే పద్ధతిని వివరిం చాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసర మైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని, ఆరోగ్య కేంద్రం ఆవరణలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని చుట్టుపక్కల ఆవరణంలో పిచ్చి మొక్కలు, ముండ్ల చెట్లు తొలగించాలని కలెక్టర్ అధికా రులను అదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, తదితర వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధిలక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మలేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లలో ఫీవర్ సర్వే నిర్వహిం చాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసం మైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందు బాటులో పెట్టుకోవాలని అన్నారు. రోగు లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందు బాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరిం చడంఎంతో అవసరమని కలెక్టర్అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన పరిక రాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేది కల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి తహసీల్దారు రమేశ్, యంపిడివో రాజేందర్, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ జై శ్రీనివాస్**



**నల్గొండ ప్రతినిధి జూలై 28 (నినాదం) :** ప్రజావాణి ఫిర్యాదులను సకా లంలో పరిష్కరించాలని రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మంది రంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించ అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో ఆయన మాట్లాడుతూ విపత్తు నిర్వహణకు సంబంధించి ఆయా శాఖలు వారి కార్యాచరణ ప్రణాళికను వారం రోజుల్లోగా సమర్పించాలని ఆదేశిం చారు.ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని, ఒకవేళ సమస్య పరిష్కారం కానట్లయితే సంబంధిత ఫిర్యాదు దారుకి తెలియజేయాలని, డివిజన్ ,మండల గ్రామస్థాయిలో సైతం ఇదేవిధంగా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. కాగా ఈ సోమవారం 130 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 61, రెవెన్యూ శాఖకు 69 ఫిర్యాదులు వచ్చాయి.స్పెషల్ కలెక్టర్ సీతారామా రావు, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# జిల్లాలో ఎరువుల కొరత లేదు

**ఎరువుల దుకాణాల తనిఖీల్లో జిల్లా యంత్రాంగం**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో ఎరువుల కొరత లేదని జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది. ఈమేరకు రైతుల అవసరాలకు ఎరువుల అందుబాటు దృష్ట్యా జిల్లా కలెక్టర్ సూచనలతో సోమవారం అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి బాబూరావు, సహకార అధికారి వాల్యా నాయక్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. గోదాముల్లో ఉన్న ఎరువులు, విత్తన నిల్వలు, స్టాక్ బోర్డుల ఏర్పాటు, ధరల పట్టికలను పరిశీలించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని, అన్ని రకాల ఎరువులు అవసరమైన స్థాయిలో రైతులకు అందుబాటులో ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన అవసరం లేకుండా నేరుగా ఎరువులు పొందేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ గణపురం సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేయగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి రేగొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక సహకార సంఘం ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ఎరువులు సమస్య వస్తే రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ నంబర్ 8977741771 కు కానీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 7893098307 కంట్రోల్ నంబర్ కు కాల్ చేయాలని రైతులకు సూచించారు. ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన సూచనలు చేశారు. ప్రజారోగ్యం, వ్యవసాయానికి అవసరమైన ఎరువులు సరఫరాకు ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా వ్యవహరిస్తోందని ఏదేని అక్రమాలకు పాల్పడినా, ఎరువుల కొరత సృష్టించినా, నకిలీ విత్తనాలు విక్రయాలు జరిగినా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. .ఆధార్ నమోదు చేయాలని, రద్దీ ఉంటే స్లిప్పులు జారీ చేయాలని రైతులు ఎక్కువ సమయం వేచియుండకుండా రద్దీ నియంత్రణ చర్యలు పాటించాలని సూచించారు.

# డ్రగ్స్ సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 28 (నినాదం) :** డ్రగ్స్ సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఏఎస్ఐ నరేందర్ రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ ,డి ఎస్ పి ప్రసన్నకుమార్, పట్టణ సిఐ వెంకటయ్య, ఎస్సై శివతేజ ఆదేశాల ప్రకారం సోమవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు వివరాలను అడిగితే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ యాదయ్య పోలీస్ సిబ్బంది అప్పర్, సైదులు ,తరుణ్, కిరణ్, శ్రీను, కళ్యాణం, మల్లయ్య, గోపయ్య , నాగార్జున ,గురులింగం, చారి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బాసటగా నిలుస్తున్న కిసాన్ పరివార్

**డోర్నకల్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న భూపాల్ నాయక్**

**నచ్చిన సిద్ధాంతాన్ని బలంగా నమ్మే ప్రజా నాయకుడు భూపాల్ నాయక్**

**ఇండిపెండెంట్ జర్నలిస్ట్ డివై గిరి**





**డోర్నకల్/మరిపెడ జులై 28(నినాదం న్యూస్) :** వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టించి అతి చిన్న వయస్సులోనే పారిశ్రామి కవేత్తగా ఎదిగి ఎందరో నిరుద్యోగులకు ఉపాధిని కల్పిస్తూ, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, ప్రజలకు సేవ చేయాలనే గుణాన్ని కలిగి డోర్న కల్ నియోజకవర్గంలో రాజకీయంగా రంగ ప్రవేశం చేసిన కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు నానవత్ భూపాల్ నాయక్ అతికొద్ది కాలం లోనే ప్రజల గుండెలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడిగా ఎదిగిపోయారు.. మారుమూల గ్రామంలో కూడా భూపాల్ నాయక్ అంటే తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదు, రాజకీయానికే కొత్త నిర్వచనాన్ని ఇచ్చిన యువదళపతి,ప్రజా నాయకుడు భూపాల్ నాయక్ దేశం అభివృద్ధి చెందాలంటే యువత రాజకీయ రంగంలోకి రావాలని అప్పుడే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని బలంగా నమ్మిన నాయకుడు భూపాల్ నాయక్,ప్రజల నుండే కొత్త నాయకులను తయారు చేయాలనే ఉద్దేశంతో మండల కో- ఆర్డినేటర్లను నియమించుకొని ప్రజలకి చేరువైన నాయకుడు,తన వెంట నడిచిన మండల కో- ఆర్డినేటర్లను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి వారికి బాసటగా నిలుస్తూ రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనాలను అందజేశారు.. సోమవారం రోజున అన్ని మండలాల కోఆర్డినేటర్లు కిసాన్ పరివార్ ఫామ్ హౌస్ నుండి నూతన బైకులతో ర్యాలీగా కురవి వీరభద్ర స్వామి దేవాలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు.అనంతరం కురివి వీరభద్రుని సన్నిధిలో ఉన్న భక్తులకు స్వీట్,పులిహోర అందజేశారు.ఇండిపెండెంట్ జర్నలిస్ట్ డివైగిరి మాట్లాడుతూ.. కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు భూపాల్ నాయక్ వెంట నడిచిన మండల కోఆర్డినేటర్లకు కుటుంబ సభ్యులుగా భావించి వారిని వ్యాపారవేతలుగా తీర్చిదిద్దడానికి వారి కుటుంబానికి రక్షణ,ధైర్యం కల్పించి ప్రతి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మండల కోఆర్డినేటర్లకు అప్పజెప్పడం జరిగిందన్నారు..రైతును రాజుగా నిలబెట్టాలనే లక్ష్యంతో ప్రతి రైతుకు చేరు అవ్వడానికి మండల కోఆర్డినేటర్లకు రాయల్ ఎన్ఫీల్డ్ వాహనాలను అందజేశారన్నారు. రైతులు పండించిన పంటను దళారుల చేతికి పోనివ్వకుండా, నేరుగా రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలని ఉద్దేశంతో కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు భూపాల్ నాయక్ అనుక్షణం పరితపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ హరిబాబు,మండల కోఆర్డినేటర్లు విష్ణు నాయక్,ఏడెల్లి వేంకన్న, కారంపురి వెంకటేశ్వర్లు,గణేష్, రామ్మూర్తి,వెంకటరమణ,శంకర్ నాయక్,రవి నాయక్,గ్రామ కోఆర్డినేటర్లు ఇంకా తదితరులు పాల్గొన్నారు...

# ఆర్యవైశ్య రణభేరి సభను విజయవంతం చేయాలి

**ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు**



**హుజూర్ నగర్,జూలై 28 (నినాదం) :** ఆగస్టు 3న హైదరాబాదులో జరగనున్న వైశ్య రణభేరి సభకు ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్ సోమవారం కోరారు. మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం జరిగిన మండల ఆర్య వైశ్య సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉంటూ ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు. ఆర్యవైశ్యుల హక్కుల సాధన కోసం ఆర్యవైశ్య రాజకీయ రణభేరి సభకు ప్రతి గ్రామం నుండి ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆర్య వైశ్యుల సత్తా చాటి చెప్పాలన్నారు. అనంతరం వారు రణభేరి బహిరంగ సభ పోస్టర్ను ఆవిష్కరించారు. జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు సీట్లు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గరినే శ్రీధర్, అదనపు ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి పురుషోత్తం, తాటికొండ లక్ష్మణ్, పైడిమర్రి నరసింహారావు, గెల్లి సతీష్ వీరమల్ల రమేష్ శ్రీరంగం ప్రసాద్ రత్నాకర్ బూరుగు శంకర్ పబ్బతి సురేష్ ఓరుగంటి వీరస్వామి ఈగ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం శిలాఫలకం ధ్వంసం



**నూతనకల్ జూలై 28నినాదం :** మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో సచివాలయ భవనం శిలా ఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.ఆదివారం రాత్రి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి శిలా ఫలకాన్ని ధ్వంసం చేసినట్లు స్థానికులు మీడియాకు సమాచారం అందించారు. ఈ సచివాలయం నూతన భవనాన్ని జూన్ 26న ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు.

# మహిళలు గృహహింస, లైంగిక వేధింపులపై టోల్ ఫ్రీ నెంబర్ 181 ఫోన్ చేయాలి

**సీడీపీవో మమత**



**మిర్యాలగూడ జూలై 28 ( నినాదం) :** మహిళల సహా యం, రక్షణ కోసం నిర్దేశించిన టోల్ ఫ్రీ నంబర్ 181ను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ మహిళలపై గృహింస, పని చేసే కోట వేధింపులు, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులకు పాల్పడితే వెంటనే 181కు ఫోన్ చేయాలని కోరారు. అదేవిధంగా ఆడపిల్లల అమ్మకం, అక్రమ రవాణా నివారణ కోసం సమాచారం టోల్ ఫ్రీ నెంబర్ 181కు చేయాలని ఆమె కోరారు. మహిళా సమస్యలపై సలహాలు, కౌన్సెలింగ్, రక్షణకైహెల్ప్ లైన్ నంబర్ 181కు ఫోన్ చేయాలని ఆమె కోరారు. అదేవిధంగా చైల్డ్ లైన్ హెల్ప్ కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేయాలని ఆమె కోరారు.అదేవిధంగా బాల్యవివాహాలు నివారణ, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు తమ శాఖ ప్రయత్నిస్తున్నదని ఆమె తెలిపారు. మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి బాట నిర్వహించడం వల్ల 211 అంగన్వాడిల్లో సుమారు 2,862 పిల్లలు నమోదు చేసినట్టు ఆమె తెలిపారు. అయితే కొంత మంది పిల్లలు హాజరు కావడం లేదని, కొంత మంది పిల్లలు హాజరైన పిల్లలు కొంత సమయం ఉండి వెళ్లి పోతున్నారని ఆమె తెలిపారు. వారిని చైతన్య పరచేందుకు తను సూపర్ వైజర్లు ఇంటింటికీ తిరిగి అంగన్వాడీకి నిరంతరాయం వచ్చేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని ఆమె తెలిపారు. అంగన్వాడిల్లో ప్రభుత్వ పరంగా లభించే లబ్ది గురించి తెలియజేస్తామని ఆమె తెలిపారు. ఆమె వెంట బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత ఉన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేసిన మిత్రబృంధం



**మల్హార్ జూలై 29 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్రం మల్లారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కీర్తి శేషులు కల్వల నాగరాజు జ్ఞాపకార్థంగా నాగరాజు మిత్ర బృంధం పాఠశాల లోని విద్యార్థులంధరికి నోట్ పుస్తకాలు, జామెంట్రీ బాక్సు ,పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు వారి ఆత్మ శాంతించాలని మిత్రబృందం కోరుకుంటున్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం ఐకమత్యానికి దోహదపడతాయి

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి**



**మిర్యాలగూడ జులై 28(నినాదం) :** క్రీడలతో మానసిక ఉల్లాసం, ఐక్యమత్యానికి దూదపడతాయి మిర్యాలగూడ పట్టణ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ రాజీవ్ గాంధీ స్టేడియంలో అంతరా పాఠశాల స్థాయి క్రికెట్ పోటీ లు ప్రారంభం ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరుజట్లకు క్రీడా స్ఫూర్తితో మరియు క్రమశిక్షణతో మసులుకోవాలని క్రీడాకారులకు సూచించారు. టోర్నమెంట్ ఎస్ పి ఆర్ స్కూల్ మరియు కాకతీయ స్కూల్స్ మధ్యలో మ్యాచిని కాస్ వేసి టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. క్రీడలు దేహదారుధ్యాన్ని ఆత్మస్థైర్యాన్ని కమ్యూనికేషన్ స్కిల్స్ ని పెంచుతాయని దీనివల్ల పిల్లలు సమాజంలో అన్ని రకాలుగా గుర్తించబడతారు లౌకిక భావాన్ని పెంచుతాయి. ఈ కార్యక్రమంలో యంగ్ క్రికెటర్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్ఎస్పి శ్రీనివాస్ మరియు ఆడబత్ అశోక్ జిమ్ రవి అతీఫ్ గారు పాల్గొన్నారు అని నిర్వాహకులు మాయిద్ తెలిపారు

# ఏఎంసి డైరెక్టర్‌ని సన్మానించిన ఎస్సీ సెల్ అధ్యక్షుడు



**మహాదేవపూర్ జులై 28,( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన ఎండి ఇర్షాద్ ను కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు సన్మానించారు. సోమవారం మహాదేవపూర్ లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుందర్, కాళేశ్వరం యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నిట్టూరి నగేష్ పాల్గొన్నారు.

# ఒకే వేదికపై తండ్రి, తనయుడికి ఘన సత్కారం






**చింతపల్లి, జూలై 28 (నినాదం) :** ఒకే వేదికపై తండ్రి తనయులకు ఘన సత్కారం జరిగిన సంఘటన పట్ల మండలంలోని కుర్మపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని కుర్మపల్లి గ్రామానికి చెందిన లోహ శిల్పి ముంజంపల్లి సోమ బ్రహ్మచారి సాహిత్య రంగంలో పలువురి ప్రశంసలు అందుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఆయన రచించిన సోమ శతకం, విశ్వకర్మ వ్రతకల్పం వంటి గ్రంథ రచనలు, 8 మత్తకోకిల పద్యాలతో విశ్వకర్మ అష్టోత్తరం, తదితర రచనలు ఎంతో ప్రాచుర్యం పొందాయి. కేవలం ఆరో తరగతి మాత్రమే చదివిన ముంజంపల్లి సోమ బ్రహ్మచారి ఈ తరహా రచనలు చేయడం పట్ల సాహిత్యంలో కాకలు తీరిన రచయితలు ఆశ్చర్యపోయిన సంఘటనలు కోకల్లలు. అతని కుమారుడు ముంజంపల్లి శివ రామాచారి సూక్ష్మ కళాఖండాలను సృష్టించడంలో మహా దిట్ట అని చెప్పవచ్చు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ముంజంపల్లి శివ రామాచారి సృష్టించిన సూక్ష్మ కళాఖండాలు పలువురిని ఆశ్చర్య చెకితులను చేశాయి. శివ రామాచారి సృష్టించిన అతి ప్రపంచంలో కెల్లా అతి చిన్న 0.5 ఎం ఎం. సైజులో శివలింగాన్ని , అదే కొలతలతో తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని రూపొందించడం, పెన్సిల్ మొన పై శ్రీ గణపతి విగ్రహాన్ని చెక్కడం, వివిధ రకాల అప్లైడ్ పెయింటింగ్స్ వేయడంలో అతనికతనే సాటి అని కూడా చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో తండ్రి కొడుకుల మేదస్సు, సమర్థత, నైపుణ్యాన్ని గుర్తించిన బెంగళూరులోని తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్టు వారు అంతర్జా తీయ అవార్డులతో సోమవారం తండ్రి, కొడుకులను ఒకే వేదికపై అత్యంత ఘనంగా సత్కరించారు. ఒకే వేదికపై భిన్న రంగాలలో ప్రావీణ్యత పొందిన తండ్రి కొడుకులను సన్మానించే అవకాశం తమకు దొరికినందుకు ట్రస్ట్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు సంస్కృతి సాహితీ ఫస్ట్ అధ్యక్షులు డాక్టర్ మాచవరం గౌరీ శంకర్, అయోధ్యలోని శ్రీ రాములవారి స్వర్ణపాదుకుల రూపశిల్పి డాక్టర్ పిట్టంపల్లి రామలింగా చారి, ముఖ్య అతిథిగా మోహన్ రావు, స్థపతి శర్మ,, పలు రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

# నేరాల నివారణకు సరికొత్త టెక్నాలజీ పాపిలాన్ ఫింగర్ ప్రింట్ డివైస్



**హుజూర్ నగర్,జూలై 28(నినాదం):** నేరాల నివారణకు సరికొత్త టెక్నాలజీ పాపిలాన్ ఫింగర్ ప్రింట్ డివైస్ అని ఎస్ఐ రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో వివిధ రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాలకు సంబంధించిన కార్మికుల ఫింగర్ ప్రింట్స్ చేయటం జరిగింది.దీని ద్వారా వారి యొక్క నేర చరిత్ర తెలుసుకొని నేరాలను కట్టడి చేయవచ్చు అన్నారు. మండల కేంద్రంలో ఎవరైనా అనుమానస్పదంగా తిరిగిన కనిపించిన వెంటనే ప్రజలు లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు.గంజాయి వాడకం రవాణా మీద ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు.తల్లిదండ్రులు వారి పిల్లల పై శ్రద్ధ ఉంచాలని,50 గ్రాముల గంజాయి దొరికిన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# గ్రామాల్లో మొదలైన స్థానిక ఎన్నికల హడావుడి

**సోషల్ మీడియాని వాడుకుంటున్న ఆశావాహులు**

**మొదలైన సిట్టింగులు, దావత్ లు**

**ప్రతి చిన్న విషయాన్ని ఉపయోగించుకుంటున్న ఆశావాహులు**



**కమలాపూర్ జులై 28 (నినాదం న్యూస్) :** స్థానిక ఎన్నికలు సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు తీర్పు,అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సైతం హైకోర్టు తీర్పును అమలు చేయాలని స్థానిక ఎన్నికలు నిర్వహించాలి అని తమ క్యాడరును సిద్ధంగా ఉండాలని పిలుపు నివ్వడంతో గ్రామాల్లో ఎన్నికల హడావుడి మొదలైంది. స్థానిక ఎన్నికల్లో పోటీచేయడానికి ఆసక్తి చూపుతున్న ఆశావాహులు సోషల్ మీడియాను వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారు. పేస్ బుక్, వాట్సాఫ్ గ్రూపుల్లో ఎక్కువగా యాక్టివ్ గా ఉంటున్నారు.ఎప్పుడు లేనివిదంగా ఇప్పుడు గ్రామంలో ఎవరి పుట్టినరోజు లు, వివాహ వార్షికోత్సవాలకు సంబంధించిన పోస్టులు గ్రూపులలో, స్టేటస్ లో పెడుతూ శుభాకాంక్షలు తెలుపుతూ వారిని మచ్చిక చేసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు గ్రామాల్లో దావత్ లకు తెర లేపారు.ముఖ్యంగా రాత్రి సమయంలో మందు దావత్ లు ఇస్తూ యువతను పెద్దలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. గ్రామంలో ఎవరి ఇంట్లో అయినా పండగ లు వంటి కార్యక్రమాలు ఉంటే వారే ముందుండి కార్యక్రమాన్ని నడుపుతూ అవసరం అనుకుంటే ఖర్చులు కూడా పెట్టడానికి సిద్ధపడుతున్నారు. గ్రామాల్లో ఏ చిన్న అవకాశాన్ని ఆశావాహులు వదులు కోవడం లేదు. గ్రామాల్లో జరిగే శుభ,అశుభ కార్యాలతో పాటుగా, గ్రామంలో ఏదైనా గొడవలు పంచాయతీ లు, జరిగి పోలీస్ స్టేషన్లో కేసులు అయితే వీరే ముందుంటున్నారు. గ్రామాల్లో ఎక్కువ సమయం గడుపుతూ ఇంటింటికి తిరుగడం ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, గతంలో ఎప్పుడు లేని విదంగా అందరితో ఆప్యాయంగా మాట్లాడుతున్నారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే ఆర్థిక సహాయలు చేయడం పేదలకు బియ్యం, అయితే గతంలో జరిగిన స్థానిక ఎన్నికలలో మండలంలో ఎక్కువ స్థానాలు బి ఆర్ ఎస్ పార్టీ గెలుసు కుంది, అప్పుడు రాష్ట్రంలో బీఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉంది.కాని గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చింది. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండలంలోని మాజి ఎంపీటీసీ లు సర్పంచ్ లతో పాటుగా పలువురు ఆశావాహులు పార్టీలు మారారు అయితే కొత్త పాత నాయకుల మధ్య పొసగడం లేదు దింతో ఆయా పార్టీలు వారిని గుర్తించి టికెట్లు ఇస్తారో లేదో అనే టెన్షన్ పలువురు నాయకుల్లో మొదలైంది. ఏది ఏమైనప్పటికి ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా మందు దావత్ లు ఇచ్చినా,ఆ పని చేస్తాం ఈ పని చేస్తాం అని నమ్మ పలికినా ప్రజలు నమ్మే పరిస్థితిలలో లేరని, చదువుకున్న వ్యక్తులు, అందరిని కలుపుకొని పోయి గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకులనే ఎన్నుకుంటామని అక్కడక్కడ బహిరంగంగానే పలువురు చర్చించుకుంటున్నారు.ఇది ఇలా ఉంటే ఆయా పార్టీలు గెలుపొందే నాయకుల కోసం వెతుకులాట మొదలు పెట్టారు. ఎవరు అయితే గెలుస్తారు ప్రజలతో మంచి సంబంధాలు ఎవరికున్నాయి అని నాయకులు అక్కడక్కడ ప్రజలను కార్యకర్తలను అడిగి తెలుసుకుంటున్నారు. అయితే ఈసారి స్థానిక ఎన్నికలు చాలా రసవత్తరంగా మారనున్నాయి.

# మైనర్ బాలికను వేధించిన వ్యక్తికి జైలు శిక్ష

**చింతపల్లి, జూలై 28( నినాదం) :** ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధింపులకు గురిచేసిన మండల కేంద్ర పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన గిరిక అనిల్ కు ఫాస్ట్ ట్రాక్ కోర్టు మూడు సంవత్సరాల ఆరు నెలల జైలు శిక్షతోపాటు ఐదు వేల రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధితురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ ను సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన అప్పటి విచారణ అధికారులు యస్.ఐ. నాగభూషణ్ రావు,ప్రస్తుతం నాంపల్లి సీఐ రాజు,యస్. ఐ.ముత్యాల రామ్మూర్తి, చింతపల్లి పీఎస్,పి పి. వేముల రంజిత్ కుమార్,సి డి ఓ. వెంకట కృష్ణ, భరోసా లీగల్ ఆఫీసర్ కల్పన, లైజన్ అధికారులు, పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్ లను ఆయన అభినందించారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : అదనపుకలెక్టర్



పెద్దపల్లి,జూలై 28(నినాదం): అర్జీల పరిష్కారం సత్వరమే పరిష్కరించాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్య తనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశిం చారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని సంబధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారు లు, పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



ధర్మారం జులై 28 (నినాదం): మండల పరిధిలోని పాఠశాలల్లో సోమవారం రోజున తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగుల బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు తమ వ్యక్తిగత అవసరాలకోసం ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం వెంటనే అన్ని రకాల బిల్లులను క్లియర్ చేయాలన్నారు. అలాగే 317 బాధితులకు న్యాయం చేయాలని, పి ఆర్ సి. వెంటనే ప్రకటించాలని, ప్రభుత్వాన్ని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వనపర్తి అంజయ్య, మండల బాధ్యులు నూతి మల్లయ్య, దశరథ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ సంక్షేమ పథకాలను

# సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ వెంకటేష్ దోత్రే,**



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 28(నినాదం): ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం సిర్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డులను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ ,అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వారికి సంక్షేమ పథకాలను మంజూరు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పర్యటనలో భాగంగా పట్టణంలోని ఫర్టిలైజర్ షాపులను సందర్శించి ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అందజేస్తున్న మందులకు సంబంధించి రసీదులను తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. స్టాకు వివరాలను బోర్డుపై రాయాలన్నారు. ఎరువులను పక్కదారి పట్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రిలో సరైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. నాణ్యమైన బోధనతో పాటు రుచికరమైన భోజనం అందించాలని విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. పదివ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళిక ప్రకారం విద్యా బోధన చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మోహినుద్దీన్, ఏ డి ఏ మనోహర్, మండల వ్యవసాయ అధికారి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమలరావు...**

**లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం....**

**230 మందికి కంటి పరీక్షలు**



సుల్తానాబాద్, జూలై 28(నినాదం): లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సోమవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామపం చాయతీవద్దలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కం టి ఆసుపత్రి సహకారంతో ఆస్పత్రి టెక్నీషియన్ ప్రభాకర్ 230 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, అందులో 39 మం ది రోగులను కంటి ఆపరేషన్ కొరకు ఎంపిక చేసి ఉచిత రవాణా, భోజన సదు పాయం కల్పించి కరీంనగర్ లోని రేకుర్తి కంటి ఆ సుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతి నిధులు, స్థానిక ఎంపీడీవో, మాజీ ప్రజా ప్రతినిధు లు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉ చిత మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీ యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజల కు కావలసిన మరిన్ని వైద్య సేవలు లయన్స్ క్లబ్ ద్వారా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, స్థానిక ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, 32 0జి జి.ఈ.టి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినే టర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డి నేట ర్లు మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, పూర్వ అ ధ్యక్షులు గజబిం కార్ జగన్, దీకొండ భూమేష్ స భ్యులు పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీ ష్, పిట్టల వెంకటేశం,ఆడెపు సదానందం,నాగమ ల్ల ప్రశాంత్, చకిలం వెంకటేశ్వర్లు, ఏనుగు నరేంద ర్ రెడ్డి, కన్న రమేష్ గౌడ్, ఆసంపల్లి శ్రీను స్థానిక నాయకులు పడాల అజయ్ గౌడ్, కల్లపల్లి జానీ, పులి వెంకటేశం గౌడ్ పాల్గొన్నారు.

# కష్టాలతో కలెక్టరేట్‌కు.. ఆదుకోవాలంటూ అర్జీలు

**ప్రజావాణి కి వినతుల వెల్లువ**





మంచిర్యాల ప్రతినిధి, జూలై 28(నినాదం): ప్రజావాణి వెనతులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి ఫిర్యాదారులు తరలివచ్చి అర్జీలు పెట్టుకున్నారు. జన్నారం, దండేపల్లి మండల వాసులు లక్షెట్టిపేట నుండి దండేపల్లి, జన్నారం మీదుగా నిర్మల్, ఆదిలాబాద్ రాష్ట్ర రహదారులపై పగటివేల భారీ వాహనాల రాకపోకలపై రాష్ట్ర అటవీ శాఖ విధించిన నిషేధాన్ని ఎత్తివేసేలా చర్యలు తీసుకొని మండలాల అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం కన్నెపల్లి గ్రామస్తులు కన్నెపల్లి, ముత్తాపూర్, అంకన్నపేట శివారులలో గల సీలింగ్, అసైన్డ్, ఇనాం, లావని, ప్రభుత్వ భూములను పొందిన వాటికంటే ఎక్కువగా భూమి అనుభవిస్తున్న వారి భూముల కొలతలు చేయించి నిరుపేదలైన తమకు వ్యవసాయం చేసుకునేందుకు జీవనాధారం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం టేకుల బస్తీకి చెందిన తోట పోచన్న తనకు గల భూమిలో వేరొక వ్యక్తి ఇల్లు ఉన్నట్లుగా తప్పుడు సమాచారంతో ఇంటి నెంబరు పొంది పట్టా తీసుకున్నాడని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బొమ్మ శ్రీనివాస్ తన తండ్రి పేరిట కాంబోజి పేట శివారులో భూమి ఉందని, ఇట్టి భూమిని తమకు తెలియకుండా వేరొకరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తన పేరిట విరాసత్ పట్టా మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ధర్మరావుపేట గ్రామానికి చెందిన ముక్కిడి మల్లయ్య, ఏనుగు జనార్దన్ రెడ్డి రాళ్లవాగు ప్రాజెక్టు క్రింద కాలువ నిర్మాణం లో తమ భూమి పోయిందని, నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 72 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామన్నారు.

**తనువు ప్రజావాణిలో.. మనసు సెల్ ఫోన్‌లో**

మంచిర్యాల ప్రతినిధి, జూలై 28(నినాదం): తమ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలంటూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్ కు తరలివచ్చి ప్రజావాణిలో ఉన్నతాధికారులకు అర్జీలు అందజేస్తారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం హాజరవుతుంది. సోమవారం నస్పూర్ లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బాధితుల నుంచి వినతులు అదనపు కలెక్టర్ చంద్రయ్య స్వీకరిస్తుండగా కొందరు అధికారులు మాత్రం అవేవీ పట్టనట్లుగా సెల్ ఫోన్లలో నిమగ్నమయ్యారు. వినతలు స్వీకరించే ఉన్నతాధికారులు పిలిస్తేనే అధికారులు అలర్ట్ అవుతున్నారు. ప్రజావాణికి వచ్చామా హాజరయ్యామా పోయామా అన్నట్లుగా అధికారుల తీరు ఉంది.

## రైతులు అధైర్య పడద్దు ..కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జూపల్లి తిరుమలరావు**



సుల్తానాబాద్, జూలై 28(నినాదం): రైతులు అధైర్య పడద్దని, అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జూపల్లి తిరుమలరావు స్పష్టం చేశారు. రైతు సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సోమవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని పి ఎ సి ఎస్ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ, గర్రెపల్లి గ్రామ రైతులకు సరిపడే యూరియా అందుబాటులో ఉందని ఆందోళన చెందవలసిన అవసరంలేదని పేర్కొన్నారు. యూరియా కొరత ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి, తొమ్మిది లారీల యూరియా ను గర్రె పల్లి, బొంతగుంటపల్లె, గొల్లపల్లి, సాంబయ్య పల్లి, దుబ్బపల్లె గర్రెపల్లి పిఏసిఎస్ పరిధిలోని అన్ని గ్రామాలకు కేటాయించారని, రైతులు ఎవరు అ ధైర్యపడద్దని, అండగా ఉంటామని హామీ ఇచ్చా రని అన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు గర్రెపల్లి పిఏసిఎస్ పరిధిలోని రైతుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.

## లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్సీ దండే విఠల్



కాగజ్ నగర్ నినాదం : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్కరికి కూడా ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండేవిఠల్ అన్నారు సిర్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ జిల్లా కలెక్టర్ సంతోష్ దోత్రె జెయింట్ కలెక్టర్ డేవిడ్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలసి నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు పంపిణీ చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. నేడు ప్రజ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు వస్తాయన్నారు పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం ప్రజా ప్రభుత్వం నిత్యం పాటు పడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్ ఎదుట ఉద్రుతం





ఆసిఫాబాద్, జూలై 28(నినాదం న్యూస్): జీవో 49ను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘాలు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన మహాధర్నా ఉద్రుతంగా మారింది. ధర్నాకు వందలాది మంది ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులుతరలివచ్చారు. కలెక్టరేట్ ఎదుట బైఠాయించి 49 జీవోకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. అనంతరం ఆదివాసీ నాయకులు కలెక్టరేట్ లోనికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాసేపు కలెక్టరేట్ ఎదుట ఉధృత వాతావరణం నెలకొంది. అంతకుముందు తుండు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కోట్నాక విజయ్ కుమార్ మాట్లాడారు వందలా ఏళ్లుగా అటవీ సంపద పై ఆధారపడి జీవనం సాగిస్తున్న తమ ఆదివాసీ బిడ్డను. పిలుల సంరక్షణ పేరుతో అటవీ ప్రాంతం నుంచి వెళ్లి గొట్టి. అక్కడి సంపదను కొల్లగొట్టిడానికి కుట్ర జరుగుతోందని.. అందులో భాగమే 49 జీవోను ప్రభుత్వం అమలు చేశారని ఆరోపించారు. సర్కార్ పులుల మీద అంతా ప్రేమ ఉంటే. 49 జీవోను రద్దు చేసి.. పిలుల తెచ్చి ఈ ప్రాంతంలోవదలాలని. .వాటితో తమ ఆదివాసీ బిడ్డలు జీవనం సాగిస్తారని చెప్పారు. 49 జీవోను రద్దు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాకు జిల్లా బీజేపీతో పాటు జిల్లాలోని ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

**ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్ డ్రామాలు.**

**ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు.**

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్ నాయకులు 49 జీవో పై డ్రామాలు చేస్తున్నారని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. 49 జీవో తాత్కాలిక నిలుపుదల పేరుతో ఆదివాసీ బిడ్డను మోసం చేసి.. ఓట్లు దండుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. 49 జీవో రద్దు కోసం ప్రత్యేక కార్యాచరణతో దశలవారీగా ఆందోళన చేద్దామని పిలుపునిచ్చారు.

# గోదాములు ఫుల్... బియ్యం దిగుమతి నిల్




సుల్తానాబాద్, జూలై 28(నినాదం): రైస్ మిల్లుల నిర్వహణ కష్టం గా మారిందని మిల్లర్ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుల్తానాబాద్ మండలంలోని పలు గోదాములు నిండుకోవడంతో మిల్లుల నిర్వహణ గతంలో ఎన్నడు లేని విధంగా తయారయిందనిఅంటున్నా రు. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ ప్రకారం గోదాముల్లో సిఎంఆర్ బియ్యం దిగుమతి కావడం లేదని, దీంతో మిల్లర్లకు అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని కారణంగా లక్షలాది రూపాయల భారం పడుతుందని, మిల్లుల నిర్వహణ కష్టంగా మారిందని అంటున్నారు. ప్రతి రైస్ మిల్లు ముందు ధాన్యం రాశులు గుట్టలు గుట్టలుగా పేరుకు పోయాయని అవి వర్షానికి తడుస్తూ మొలకెత్తుతున్నాయని,మిల్లు లోపల బియ్యం కుప్పలు కుప్ప లుగా పడి ఉన్నాయని చెబుతున్నారు. దీంతో నెలకు పది రోజులు మాత్రమే మిల్లులు నడుస్తున్నాయని, మిగతా 20 రోజులు వృధాగా ఉండడంతో హమాలి, కరెంట్ బిల్లులతో అదనపు భారం పడుతుందని, మా ఆవేదన ప్రభుత్వం పట్టించు కోవడం లేదని అంటున్నారు. గత వారం రైస్ మిల్లుల నుండి సీఎంఆర్ బియ్యం లోడ్ తో వెళ్లిన లారీలు ఐదు రోజుల వరకు ఖాళీ కాలేదని, దీంతో అదనపు భారం పడిందని చెప్పారు. ప్రభుత్వానికి బియ్యం పెట్ట నోళ్లు పెట్టకనే పాయె, బియ్యం పెడదామంటే ఇన్ని కష్టాల అని వాపోతున్నారు. అలాగే రైస్ మిల్లులకు రావలసిన మిల్లింగ్ చార్జీలు గత ఆరు ఏడు సంవత్సరాల నుండి రావడంలేదని, అవి వెంటనే మంజూరు చేయడానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిఎంఆర్ బియ్యం వెంటనే తీసుకు నే లా చర్యలు చేపట్టాలని మండల రైస్ మిల్లర్లు కోరుతున్నారు.

### బీఆర్ఎస్ అధికారంలోకి

# వస్తామని దివాకర్ రావు పగటి కలలు

**అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు**



మంచిర్యాల ప్రతినిధి, జూలై 28(నినాదం): తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చొరవతో మంచిర్యాల నియోజకవర్గం అగ్రగామిగా నిలిచిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ ,మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూదరి తిరుపతి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అసత్య ఆరోపణలు కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మంచిర్యాల ప్రజలు గత 20 ఏళ్లుగా చూడలేని అభివృద్ధిని మంచిర్యాల ఎమ్మెల్యే రెండు సంవత్సరాల లోపు చేసి చూపెట్టారని దీన్ని ఓర్వలేని దివాకర్ రావు అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని పేర్కొన్నారు. 20 ఏళ్ల దివాకర్ రావు పాలనలో మంచిర్యాల 50 సంవత్సరాలు వెనక్కి పోవడాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. మంచిర్యాల అభివృద్ధి ఓరవలేని దివాకర్ రావు ఇప్పుడు ఒక కొత్త నాటకానికి తెర లేపి అధికారుల మీద నిందలు వేస్తూ వారికి ఫోన్లు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ అభివృద్ధి అడ్డుకోవాలని చూస్తున్నాడన్నారు. అధికారులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఉంటారని పేర్కొన్నారు. గత పాలనలో ఇక్కడ పనిచేసిన మహిళ కమిషనర్ ఒకరు నువ్వు చేసే అవినీతి భరించలేక కన్నీళ్లు పెట్టుకుంటూ వెళ్లిన సందర్భం ప్రజలందరికీ తెలుసు అన్నారు. కానీ ఇప్పుడు వచ్చే అధికారులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేస్తున్నటువంటి అభివృద్ధిలో పాలుపంచుకుంటూ మంచిర్యాల దినదిన అభివృద్ధి చెందడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మంచిర్యాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఇండస్ట్రియల్ పార్క్, రాళ్ల వాగు కరకట్ట, మార్కెట్ రోడ్ లో సుందరీకరణ, మహా ప్రస్థానం, స్మశాన వాటిక, మహిళా శక్తి భవన్, ఐటిఐ స్కిల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, రోడ్ల వెడల్పు కార్యక్రమం దండేపల్లి లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, లక్షెట్టిపేటలో ప్రభుత్వ పాఠశాల, మరియు కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి ఈ అభివృద్ధి నీ కళ్ళకు కనపడట్లేవ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని పగటి కలలు కంటూ ఉండడమే తప్ప ఏమీ చేసేది ఉండదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, మాజీ చైర్పర్సన్ వసుంధర, కౌన్సిలర్లు ప్రభాకర్ మజీద్, సదానందం, నగేష్, సత్తమ్మ మరియు మహిళా నాయకులు పెంట రజిత, గజ్జల హేమలత మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా రైతులకు రైన్ కవర్స్ అందజేసిన పడాల



సుల్తానాబాద్, జూలై 28(నినాదం): రైతులు, మహిళ ఉపాధి హామీ కూలీలు వర్షంలో ఇబ్బందులు పడకుండా మండల మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్ రైన్ కవర్స్ అందజేసి మానవత్వాన్ని నిరూపించుకున్నాడు. సోమవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రా మంలో గర్రెపల్లి మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్ మహిళ రై తులు వర్షంలో పనిచేసేటప్పుడు ఇబ్బందులు ప డకుండా ఉండేందుకురేన్ కవర్స్అందజేశారు. అ లాగే సుల్తానాబాద్ మండలంలోని రైతులకు, మ హిళ కూలీలకు అందజేస్తామని చెప్పారు. ఈ సం దర్భంగా సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ చైర్మన్ కల్లేపల్లి జానీ, సింగిల్ విండో డైరెక్టర్లు వెంకన్న పటేల్, సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు జూపల్లి తిరుమలరావు, మాజీ ఎం పిటిసి లు పులి వెంకటేశం గౌడ్, భూమేష్, గ్రామీణ ఉపాధి హామీ కూలీలు, రైతులు గ్రామ ప్రజలు పడాల అజయ్ గౌడ్ అభినందనలు తెలిపారు.

### ఐఎన్టీయూసీ నాయకులు

## ప్రభుత్వం నుంచి బకాయిలు రాబట్టండి



మంచిర్యాల ప్రతినిధి, జులై 28 (నినాదం): చిత్తశుద్ధి ఉంటే ఐ ఎన్టియుసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన రూ.40 వేల కోట్ల బకాయిలను రాబట్టాలని గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు సీతారామయ్య పేర్కొన్నారు. సోమవారం సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్కె 5 గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించి లాభాల్లో 35 శాతం లాభాల వాటాను కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో గుర్తింపు కార్మిక సంఘం టీబీజీకేఎస్ ఉన్న కాలంలో ఒక్క స్ట్రక్చర్ సమావేశం కూడా జరగలేదని ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘం గా గెలిచిన వెంటనే యాజమాన్యంతో మాట్లాడి స్ట్రక్చర్ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు మూడు స్ట్రక్చర్ సమావేశాలు జరిగాయని పేర్కొన్నారు. స్ట్రక్చర్ సమావేశాల్లో కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అందులో యాజమాన్యం కొన్ని అంగీకరించడం జరిగిందని పేర్కొన్నారు. అంగీకరించిన సమస్యలను సర్క్యులర్ ద్వారా జారీ చేయడం జరిగిందన్నారు. కార్మికుల సొంత ఇంటి కల పై యాజమాన్యంతో చర్చించడం జరిగిందని దానికి యాజమాన్యం కమిటీ వేసిందని త్వరలోనే కమిటీ రిపోర్టు రాగానే కార్మికుల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. తాము గుర్తింపు సంఘం గా గెలిచిన తర్వాత ఉద్యోగస్తుల పిల్లలకు వయోపరిమితి 35 నుండి 40సంవత్సరాల వరకు పెంచడం జరిగిందన్నారు. వివిధ కారణాల చేత డిస్మిస్ అయిన జెయంఈటి లను వెంటనే తీసుకోవడానికి యాజమాన్యాన్ని ఒప్పించి అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా డిస్మిస్ అయిన కార్మికులందరికీ ఒక అవకాశం ఇవ్వాలని యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందన్నారు. త్వరలో వారిని కూడా విధుల్లోకి తీసుకునే విధంగా ప్రయత్నిస్తామన్నారు. మారు పేరులతో పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించి వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడం కోసం యాజమాన్యంతో మాట్లాడి ఒప్పించడం జరిగిందన్నారు త్వరలో ఆ సమస్య కూడా పరిష్కారం అవుతుందన్నారు. కోల్ ఇండియాలో కార్మికులకు చెల్లిస్తున్న పేర్క్ పై ఇన్కమ్ టాక్స్ ను మనకు కూడా సింగరేణి యాజమాన్యమే చెల్లించాలన్నారు. ఏఐటీయూసీ చేసిన ప్రతి పనిని మా ప్రభుత్వం చేస్తుందని ఐఎన్టీయూసీ నాయకులు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ గుర్తింపు కార్మిక సంఘంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల నెరవేర్చే దిశగా ఏఐటీయూసీ పోరాడుతుందని వారు ఈ సందర్భంగా అన్నారు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ ఎస్ కె బాజీ సైదా, జీఎం కమిటీ చర్చల ప్రతినిధులు సంపత్, బద్రి బుచ్చయ్య, ఏరియా కార్యదర్శి పాల్గొన్నారు.

## పట్టణంలో బిఆర్ఎస్వి నాయకుల ధర్నా



చెన్నూర్ జూలై 28 (నినాదం న్యూస్) చెన్నూరు పట్టణంలోని ఇన్ పి వడ ప్రభుత్వ పాఠశాల లో ఉపాధ్యాయులను అన్యాయంగా సస్పెండ్ చేశారని వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని చెన్నూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ వి నాయకులు ధర్నా చేశారు అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే డా బాల్క సుమన్ ఆదేశాల మేరకు చెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ రాజ రమేష్ అధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా ఇన్ పి వడ ప్రభుత్వ పాఠశాలలో 10 వతరగతి విద్యార్థులకు కుర్చీలు ఇచ్చినందుకు ప్రధానోపాధ్యాయున్ని సస్పెండ్ చేయడంతో పాటు మరి కొంత మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం చాలా దురదృష్టకరమని ఇలాంటి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం చెన్నూర్ నియోజకవర్గ నాయకులు తెలిపారు వారిపై మోపిన సస్పెన్షను వెంటనే ఎత్తివేసి వారినీ తిరిగి వీధిలోకి తీసుకోవాలని చెన్నూర్ పట్టణంలో నీ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ధర్నా చేయడం జరిగింది సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోలీస్ స్టేషన్ కి తరలించారు ఈసందర్భంగా బిఆర్ఎస్ వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ సస్పెండ్ చేసిన చెన్నూర్ పట్టణ ఇన్ పి వడ ప్రభుత్వ ఉపాధ్యాయులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అన్నారు ఉన్నతమైన చదువులు చదువుకొని మంచి బాధ్యతగల ఉద్యోగంలో ఉన్న కలెక్టర్, డీఈఓ గారు మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు కాంగ్రెస్ నాయకులు చెప్పినట్టు నడుచుకోవడం చాలా విడ్డురంగా ఉందని ఇదేనా వాళ్ళ కొలువుకు న్యాయం చేయడం అంటే... అని ప్రశ్నించారు గతం లో ఇదే మంత్రి వారి విశాఖ ట్రస్ట్ నుండి పాఠశాలలకు బెంచ్ లు పంచినప్పుడు ఈ సోయి ఎటు పోయిందని అన్నారు వెంటనే సస్పెండ్ చేసిన ఉపాధ్యయులను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని లేదంటే బిఆర్ఎస్ పార్టీ, బి ఆర్ఎస్ వి విద్యార్థి విభాగం తరపున డి ఈ వో కలెక్టర్ ఆఫీస్ ల ముట్టడిచేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో బి ఆర్ఎస్ వి నాయకులు చెన్నూర్ పట్టణం అధ్యక్షులు ఎండి నయబ్, సీనియర్ నాయకులు ఆసంపెల్లి సంపత్ కుమార్,మందమర్రి పట్టణం అధ్యక్షులు బెల్లం అరుణ్, కొప్పుల రవీందర్, రేణుకుంట్ల శ్రీనివాస్, చంద్రకిరణ్, దేవుసాయి కృష్ణ, కుర్మ దినేష్, చిన్నల ప్రశాంత్ రెడ్డి, రమేష్ దొర, బొబ్బిలి రాజేష్,రామిడి లక్ష్మి కాంత్, శివ,గోపాల్, కంటం మనోహర్, చకినారపు అజయ్, మల్లేష్పాల్గొన్నారు.

# వర్షాలు, వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి**
**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి**
**ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె.శశంకా**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద నేపథ్యంలో జిల్లా అంతటా అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా సూచించారు. సోమవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ఐటిడిఏ, ఏటూరు నాగారం సమావేశ మందిరంలో ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, ఎస్పీ శబరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి అధికారులతో భారీ వర్షాలు, వరదలపై ఆయన సంసిద్ధత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద వల్ల ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకో వాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా జిల్లాలో గోదావరి, జంపన్న వాగు ప్రవాహ ప్రాంతాలు ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. గోదావరి, జంపన్న వాగు, రామప్ప, లక్నవరం పరీవాహక ప్రాంతాలతో పాటు కాలువలు, చెరువులు, ఇతర జలాశయాలలో చేపలు పట్టడానికి ఎవ రూ వెళ్లకుండా చూడాలన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ఎక్కడ కూడా చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా పరిస్థితులను పర్యవేక్షించాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొనిఅధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్, ఐ టి డి ఏ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భారీ వర్షాల పరిస్థితి గురించి వాతావరణ శాఖ అందిస్తున్న సూచనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్థానికులను తరలించేలా పునరావాస కేంద్రాలనుకూడా గుర్తించి తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందన్నారు. అంతకు ముందు దొడ్ల, కొండాయి బ్రిడ్జిని, రామన్న గూడెంలో గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఏపీఓ వసంత రావు, మున్సిపల్ కమిషనర్ సంపత్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం

**రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది**
**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**



**నిజామాబాద్ ప్రతినిధి, జూలై 28 (నినాదం) :** ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తూ.చ తప్పకుండా అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని లబ్దిదారులకు మంజూరైన కొత్త రేషన్ కార్డులను సోమవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అదనపు కలెక్టర్ అంకిత్ లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ గడిచిన 13 సంవత్సరాల తరువాత ప్రజల కొత్త రేషన్ కార్డుల కలను రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేసిందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుం బానికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని భరోసా కల్పించారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే 11,852 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, మరో 84,232 మంది సభ్యుల పేర్లను కొత్తగా రేషన్ కార్డుల జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని నార్త్, సౌత్ మండలాల పరిధిలోని 3174 కుటుంబాలకు కొత్త కార్డులు, 16,687 మంది సభ్యుల పేర్లను కొత్తగా నమోదు చేయడం జరిగిందని వివరిం చారు.గత ప్రభుత్వ అసంబద్ధ పాలనా విధానాల వల్ల రూ.7.80 లక్షల కోట్ల అప్పుల భారం ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు 22వేల కోట్ల రూపాయల రుణ మాఫీ, 9వేల కోట్ల రైతుబంధు నిధులు ఖాతాలలో జమ, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల అమలు తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని స్పష్టం చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరు చేశామని, ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షలు అందిస్తున్నామని తెలిపారు. ఈ నిధులను తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని సూచించారు. ఎవరైనా లబ్దిదారుల నుండి డబ్బులు డిమాండ్ చేస్తే నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని షబ్బీర్ అలీ హెచ్చరించారు. అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పూర్తి పారదర్శకంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. అర్హులైన వారికి మాత్రమే కార్డులు మంజూరు అయ్యేలా పకడ్బందీ పరిశీలన జరుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా ఛైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మారిన వాతావరణ పరిస్థితులు ప్రజారోగ్యం

**ప్రజలు అప్రమతంగా ఉండాలి**
**యూపీహెచ్ఎస్ సెంటర్ ఆకస్మిక తనిఖీ**
**సందర్బంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై29 (నినాదం):** ప్రజలు స్వచ్ఛతపై దృష్టి సారించాలని, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. సోమవారం కూకట్ పల్లి మండలం మూసా పేట్ లోని యూపీహెచ్ఎస్ సెంటర్ ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఉమా గౌరీతో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. రోజుకు ఎంతమంది ఓపి పేషెంట్లు వస్తారని వారి నమోదు ఏవిధంగా రిజిస్టర్ చేస్తున్నారని ఆన్లైన్ లో పరిశీలించారు. ఏ ఎన్ సి, బిపి, షుగర్ పరీక్షలు పేషెంట్లు రెగ్యులర్ గా వస్తున్నారా అని సీజనల్ వ్యాధులపై ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తున్నారా అని, డెంగ్యూ పరీక్షలు ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. పేషంట్ల ఓపి నమోదు రిజిష్టర్లను కలెక్టర్ పరిశీలించి రోజుకు ఎంత మంది ఓపి పేషంట్లు వస్తున్నారని అడిగారు. సరిపడా మెడిసిన్ అందుబాటులో ఉంటున్నాయా అని, మందులను పరిశీలించి ఎక్స్పైరీ డేట్ జాగ్రత్తగా చెక్ చేసుకోవాలని కలెక్టరు సూచించారు. టిబి, ల్యాప్రోసి పేషంట్లు ఎంత మంది ఉన్నారని, ఎన్ సిడి కేసులు ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్ ను పరిశీలించిరోజుకు ఎన్ని టెస్టులు చేస్తున్నారని కలెక్టరు అడిగారు. యూపీహెచ్ఎస్ బోర్డు పేరు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా పెట్టాలని కలెక్టరు మెడికల్ ఆఫీసర్ కు సూచించారు.

## మీ కష్టార్జితం ఎక్కడికి పోదు
## మీ శ్రమకు తగిన ఫలితం ఉంటుంది

**రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏసీటీలను**
**ప్రభుత్వ ఉద్యోగులుగా నియమిస్తాం**
**నేడు వెలవెల బోతున్న గురుకుల విద్యాలయాలు**
**సగానికి సగం పడిపోయిన విద్యార్థుల సంఖ్య**
**కమీషన్ల కోసమే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ**
**డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



**ఖమ్మం, జూలై 28 : (నినాదం):** గురుకుల విద్యాలయాల్లో ఏసీటీ (అసిస్టెంట్ కేర్ టేకర్) గా నియమించబడి, తక్కువ వేతనంతో ఎక్కువ కష్టపడి పేద విద్యార్థుల ఆరోగ్యం, ఉత్తమ ఫలితాలకు కారకులైన మీ మీ కష్టార్జితం ఎక్కడికి పోదు రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ గురుకుల సెక్రటరీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. గత 15 సంవత్సరాలుగా గురుకుల విద్యాలయాల్లో ఏసిటీలుగా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 280 మందిని ఎటువంటి నోటీసు లేకుండా నిర్ధాక్షిణ్యంగా తొలగించి మా కుటుంబాలను రోడ్డు మీద పడేశారని, నాడు పూర్వ విద్యార్థులుగా, విద్యావంతులుగా మమ్ములను గుర్తించి ఉపాధి చూపి, పేద విద్యార్థుల ఉన్నతికి పాటుపడే విధంగా అవకాశం కల్పించిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను సోమవారం హైదరాబాద్ లో ఏసిటీ ల రాష్ట్ర కమిటీ బృందం కలిసి తమ గోడును వెల్లబోసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తానని, కనీసం విద్యాశాఖ మంత్రిని కూడా నియమించకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటుందని దుయ్యబట్టారు. ప్రభుత్వ విద్యా లయాలు, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ను విస్మరించారని, ఉత్తమ ఫలి తాలతో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గురుకుల విద్యాల యాలను భ్రష్టు పట్టించేందుకు విద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, కొంతమంది ఔట్సోర్సింగ్ సిబ్బంది, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 ఏండ్లుగా పనిచేస్తున్న 280 మంది ఎసిటీలను నిర్ధాక్షి ణ్యంగా తొలగించి వారి కుటుంబాలను రోడ్డున పడేశారని విమర్శిం చారు. పేద విద్యార్థుల చదువుకు, విద్యాలయాల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కి జీతాలు ఇవ్వలేమంటూ తొలగిస్తున్నారని, అభివృద్ధి పేరుతో రోడ్లు, శంకుస్థాపనలకు వందల కోట్లు ఎలా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారినే మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఏసిటీల కష్టార్జితానికి తగ్గట్టుగా రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేం దుకు 100శాతం సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఏసిటీల కష్టాన్ని కనీసం గుర్తించగలిగితే వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎసిటీలను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో 'అసిస్టెంట్ కేర్ టేకర్' రాష్ట్ర అధ్యక్షులు పరణాందుల జయేం దర్, ఉపాధ్యక్షులు బి కర్ణాకర్, కోశాధికారి బోటుక రాజు, నాయకులు రజిని, గిరిజ, సూర్య తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## విఎఫెక్స్ పనుల్లో విశ్వంభర

**సెప్టెంబర్‌కు విడుదల అనుమానమే?**

మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్ సోషియో ఫాంటాషి సినిమా 'విశ్వంభర'. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. వంశి ప్రమోద్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. అనుకోని కారణాల వలన షూటింగ్ డిలే అవుతూ వస్తున్న ఈ సినిమా స్పెషల్ సాంగ్ షూటింగ్ ను ఇటీవల ఫినిష్ చేసారు. మౌని రేయ్ చిరు సరసన స్టెప్పులేస్తోంది. దాంతో షూటింగ్ మొత్తం పూర్తిఅయింది. ఎప్పుడో విడుదల కావాల్సిన విశ్వంభర విఎఫెక్స్ వర్క్ కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. విశ్వంభర రిలీజ్ కు వచ్చిన నెగిటివ్ కామెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని రీ వర్క్ చేస్తున్నారు. దాదాపు రూ. 75 కోట్లు- విఎఫెక్స్ కోసం ఖర్చు పెడుతోంది. ఇదిలా ఉండగా విఎఫెక్స్ వర్క్ ఆగస్టు చివరి నాటికి ఫినిష్ అవుతుందని సెప్టెంబర్ 25 న విశ్వంభర రిలీజ్ అని టాలీవుడ్ లో వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఇప్పటికే అదే డేట్ కు బాలయ్య -బోయపాటిల అఖండ 2, పవర్ స్టార్ క్షవ రెడీ గా ఉన్నాయి. దాంతో ఆ రెండు సినిమాలతో పోటీ- ఎందుకు అందుకున్నారో ఏమో విశ్వంభరను మరోసారి వాయిదా వేసేందుకు రెడీ అయ్యారు. విశ్వంభర సెప్టెంబర్ రేస్ నుండి తప్పుకుని డిసెంబరుకు వెళ్తోంది. రాజాసాబ్ సంక్రాంతికి వెళ్లే అవకాశం ఉంది.




## అప్పడే ఓటీటీలోకి వీరమల్లు

**21 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో ప్రసారం**



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ఫర్వాలేదని అనిపించుకుంటోంది. మూడేండ్ల తర్వాత పవన్ నటించిన చిత్రం అవడం, హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ కావడం ఈ సినిమాకు మంచి హైప్ తీసుకు వచ్చాయి. అదీగాక ఎన్నడు లేనిది పవన్ కల్యాణ్ స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఓ రేంజ్‌లో ప్రమోషన్స్ చేయడం ఈ సినిమాకు బాగా కలిసి వచ్చి అదిరిపోయే ఓపెనింగ్స్ రాబట్టింది. అయితే.. ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధం అవుతోంది. ఇప్పుడీ చిత్రం ఆగష్టు 21 గురువారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో లో స్ట్రీమింగ్‌కు రానుంది. 17వ శతాబ్దంలో నడిచే కథగా రూపొందిన ఈ చిత్రంలో కృష్ణా తీరంలో లభించిన కోహినూర్ వజ్రం అనేక రాజుల చేతులు మారి మొగలుల చెంతకు చేరుతుంది. అదే సమయంలో దొంగతనాలు చేస్తూ నాటి బ్రిటీష్ వాళ్లకు, పాలెగాళ్లకు సింహస్వప్నంలా మారతాడు వీరమల్లు. ఓ చోరీ విషయంలో నాటి కుతుబ్ షాహీ సైనికులకు చిక్కుతాడు. అయితే.. దక్కన్ ఆత్మ గౌరవానికి చిహ్నామైన కోహినూర్ వజ్రాన్ని మొగలుల వద్ద నుంచి తీసుకు వస్తే అడిగింది ఇస్తా, చేస్తా అని ఆ రాజు మాట ఇవ్వడంతో ఢిల్లీ ప్రయాణం స్టార్ట్ చేస్తాడు. ఈక్రమంలో వీరమల్లుకు ఎదురైన ఘటనలు, అదే సమయంలో హిందువులపై జరుగుతున్న దాడుల విషయంలో ఏం చేశాడు, అసలు వీరమల్లు ఎవరు, అతని వెనక దాగి ఉన్న రహస్యం ఏంటి, చివరకు ఔరంగజేబుకు ఎదురు పడ్డాడా లేదా అనే పాయింట్ సినిమా సాగుతుంది. ముఖ్యంగా కీరవాణి సంగీతం ఈ సినిమాకు సెకండ్ హీరో అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సినిమా చూస్తున్నంత సేపు ఎక్కడా బోర్ కొట్టనప్పటికీ అసలు మ్యాటర్‌కు వెళ్ళక పోవడమే కాస్త నిరూత్సాహ పరుస్తుంది.

## అమెజాన్‌లో 8నుంచి అరేబియా కడలి స్ట్రీమింగ్



సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సిరీస్ 'అరేబియా కడలి' ఓటిటి వేదికగా విడుదలవుతోంది. సూర్యకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీకి స్టార్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దీనికి రైటర్‌గా పని చేయడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరించారు. దీంతో ఈ సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. అమెజాన్‌లో ఆగస్టు 8 నుంచి అందుబాటులోకి రానున్నట్లు- తెలిపింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానున్నట్లు- అమెజాన్ ప్రైమ్ తెలిపింది. 'కాలానికి అందరూ సమానమే. అందరూ ఒడుదొడుకులను ఎదుర్కోవాల్సిందే' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. రెండు గ్రామాలకు చెందిన కొందరు మత్స్యకారులు అనుకోకుండా బార్డర్ క్రాస్ చేస్తారు. దీంతో వాళ్లను విదేశీ జైల్లో బంధిస్తారు. అక్కడినుంచి వాళ్లు ఎలా బయటకు వచ్చారనే కథాంశంతో ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. 2024లోనే దీని చిత్రీకరణ ప్రారంభించారు. అయితే ఇటీవల ఇదే కథాంశంతో కొన్ని చిత్రాలు రూపొందినప్పటికీ ఈ కథ ఒరిజినల్ అని సంస్థ పేర్కొంది. ఇందులో సత్యదేవ్ సరసన ఆనంది నటించారు.

## మాస్ ఎమోషనల్ డ్రామాగా పెద్ది



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్నతాజా చిత్రం 'పెద్ది' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆర్ఆర్ఆర్ తర్వాత 'గేమ్ ఛేంజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చరణ్ ఈ చిత్రంతో నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఫెయిల్యూర్‌ను మరిచిపోయేలా, ఓ మాస్ ఎమోషనల్ డ్రామాతో వస్తున్నాడు చరణ్. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కోసం మరో డెప్త్ ఉన్న క్యారెక్టర్ డిజైన్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు పెద్ది సినిమాను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా సాగనుందని సమాచారం. చరణ్ ఇందులో 'ఆట కూలీ' పాత్రలో కనిపించనున్నట్టు టాక్. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ గెటప్ కూడా మరీ డిఫరెంట్‌గా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల రామ్ చరణ్ న్యూ బల్కీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను ఆగస్టు 25, 2025, వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. రూపొందుతున్న సాంగ్స్ అభిమానులకి పూనకాలు తెప్పించడం గ్యారెంటీ అంటున్నారు. పెద్ది' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి నిర్మిస్తున్నాయి.

## ఇళయారాజాకు సుప్రీంలో చుక్కెదురు



దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. తనకు చెందిన 500కు పైగా పాటల కాపీరైట్ వివాదాన్ని బాంబే హైకోర్టు నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ కేసును విచారించిన ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌తో పాటు జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్.వి. అంజరియా ఉన్నారు. విచారణ అనంతరం వారు పిటిషన్‌లో ప్రస్తావించిన కారణాలు సరిపోవని తేల్చారు. ఇళయరాజా పేరుతో బాణీలు వెలువడిన అనేక సినిమాల మ్యూజిక్ హక్కులపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆయన ఈ వివాదాన్ని తన సొంత రాష్ట్రమైన తమిళనాడులో పరిష్కరించుకోవాలని భావించి మద్రాస్ హైకోర్టుకు కేసును బదిలీ చేయాలంటూ కోరారు. అయితే, సుప్రీంకోర్టు మాత్రం ఈ అభ్యర్థనను అంగీకరించలేదు. దీంతో ఇళయరాజా అభిమానుల్లో ఈ నిర్ణయం నిరాశను కలిగించినప్పటికీ, ఆయన తుది న్యాయపోరాటం ఎలా మలుపుతీసుకుంటుందో చూడాల్సి ఉంది.

## హరిహరవీరమల్లులో కొన్ని సీన్ల తొలగింపు



దాదాపు అయిదేళ్ల చిత్రీకరణ తర్వాత.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన.. 'హరిహర వీరమల్లు' భారీ అంచనాల మధ్య ఈనెల 24న థియేటర్లలో విడుదలైంది. ఈ పాన్‌ఇండియా మూవీ ఇప్పటివరకు దేశవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద సుమారు రూ.75 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాలో కొన్ని సన్నివేశాల్లో వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌లు సరిగా లేవని సోషల్ మీడియా వేదికగా చర్చ జరుగుతోంది. వీటిని పరిగణనలోకి తీసుకున్న ఆ చిత్ర బృందం అలాంటి కొన్ని సీన్లను సినిమాలోంచి తొలగించింది. హీరో, అతడి అనుచరులు కొండ అంచున గుర్రాలపై స్వారీ చేసే సీన్‌ను కుదించారు. అలాగే జెండా సన్నివేశాన్ని పూర్తిగా తొలగించారు. పవన్ బాణాలు సంధించే యాక్షన్ సీన్‌లో చిన్నచిన్న మార్పులు చేశారు. క్లైమాక్స్ నిడివి కూడా బాగా తగ్గింది. ఇలా మొత్తంగా 10 నుంచి 15 నిముషాల ఫుటేజీని సినిమా నుంచి తొలగించారు. ప్రస్తుతం థియేటర్లలో ఈ సవరించిన వెర్షనే ప్రదర్శితమవుతోంది. అయితే ఈ సన్నివేశాల తొలగింపు గురించి చిత్రబృందం ఎలాంటి ప్రకటనా చేయలేదు.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel - Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741